అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

ఆదివారం 16-4-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 46 Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam 10 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల : 8.00

"ప్రజాస్వామ్యం, స్వేచ్ఛాయుత భారతం ఎలా ఉండాలో అంబేద్కర్ చెప్పి 73 సంవత్సరాలు అవుతోంది. ఆయన చెప్పిన మాటలు చెల్లవని ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం నిరూపిస్తోంది. ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాలలో ప్రజాస్వామ్యం అవహేళనకు గురైంది. ప్రశ్నలు అడగకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ పద్దులపై ఎలాంటి చర్చ జరగకుండానే ఆమోదం తెలిపారు. సాక్షాత్తూ కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు సుప్రీంకోర్టు తీర్పులను తప్పుపడుతున్నారు. నిస్పాక్షికంగా వ్యవహరించి, రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ సైతం ఇదే వైఖరిని వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ ఇలాంటి దృశ్యాలను చూసి ఉంటే దిగ్భ్రాంతి చెందే వారు."



నిజమవుతున్న అంబేద్కర్ భయాలు

ప్రతిపక్షాల నోరు నొక్కే ప్రయత్నం

బీజేపీ పాలనలో రాజ్యాంగానికి తూట్లు

గవర్నర్లు, మంత్రులు, సభాపతులదీ అదే దారి

న్యూఢిల్లీ : బీజేపీ ప్రభుత్వ తీరు చూస్తుంటే మళ్లీ వలస పాలనలోకి వెళుతున్నామా అన్న సందేహం కలుగుతోంది. నిజం...ఇటీవలి బడ్జెట్ సమావేశాలు చూసిన వారందరూ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించింది ఇదేనా అని ప్రశ్నించుకోక మానరు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగకుండా అధికార పక్ష సభ్యులు అడుగడుగునా అడ్డు తగలడాన్ని చూస్తుంటే అంబేద్కర్ భయాందోళనలు నిజమవు తున్నాయా అనిపిస్తోంది. రాజ్యాంగసభ ఏర్పడిన తర్వాత అంబేద్కర్ ఒకసారి సభలో మాట్లాడుతూ 'బ్రిటీష్ వారి కాలంలో కేవలం రెవెన్యూ వసూలు కోసమే సభను సమావేశపరిచే వారు. రోజువారీ పరిపాలనకు సంబంధించి కానీ లేదా ప్రజలను ఇబ్బందులకు గురి చేసే చట్టాలను తొలగించే విషయంలో కానీ ప్రతిపక్షాల మాటలను వారు ఖాతరు చేసే వారు కాదు'... అని అన్నారు. ఇప్పుడు జరుగుతోంది మాత్రం అందుకు భిన్నంగా ఏముంది ?. ఎక్కడైనా ప్రతిపక్షాలు సభా కార్యక్రమాలకు అడ్డుతగలడం సహజం. కానీ అధికార పార్టీ వారే ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం ఇప్పుడే చూశాం. పార్లమెంట్ అనేది ప్రతిపక్షాల వాణిని వినిపించే వేదిక అని అంబేద్కర్ చెప్పేవారు. అయితే ప్రధాని నరేంద్ర మోడీ, వ్యాపారవేత్త అనిల్ అంబానీ మధ్య ఉన్న సంబంధాలపై ప్రతిపక్ష ఎంపీలు గళం విప్పకుండా పాలక పక్ష సభ్యులు అడుగడుగునా అడ్డుపడ్డారు. హిండెన్‌బర్గ్ నివేదిక విషయంలోనూ ఇదే తంతు.ప్రజాస్వామ్యం, స్వేచ్ఛాయుత భారతం ఎలా ఉండాలో అంబేద్కర్ చెప్పి 73 సంవత్సరాలు అవుతోంది. ఆయన చెప్పిన మాటలు చెల్లవని ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం నిరూపిస్తోంది. ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాలలో ప్రజాస్వామ్యం అవహేళనకు గురైంది. ప్రశ్నలు అడగకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ పద్దులపై ఎలాంటి చర్చ జరగకుండానే ఆమోదం తెలిపారు. సాక్షాత్తూ కేంద్ర న్యాయ శాఖ మంత్రి ...5లో

గవర్నర్లు సైతం రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘన...

కొన్ని రాష్ట్రాల గవర్నర్లు సైతం ఇప్పుడు రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఉదాహరణకు పంజాబ్‌లో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ తొక్కిపెట్టారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన తర్వాతే అసెంబ్లీ సమావేశాలకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. క్యాబినెట్ నిర్ణయాలపై గవర్నర్లు ఎలాంటి షరతులూ విధించ రాదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.


రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

దేశంలో ముస్లింలను లక్ష్యంగా చేసుకొనే ప్రమాదం ఉందని అంబేద్కర్ ఆనాడే ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని వారిపై దాడులు చేస్తోంది. ఇలాంటి చర్యలు రాజ్యాంగాన్ని బలహీనపరుస్తాయి. భారత చరిత్రలో మొట్టమొదటి సారిగా అధికార పార్టీ ఎంపీలు అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను గాలికి వదిలేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

మాలిక్ వ్యాఖ్యలపై రాజకీయ ప్రకంపనలు

పుల్వామా ఘటన ప్రభుత్వ అసమర్థతే

- అప్పుడు మా నోరు మూయించారు
- ఎన్నికల లబ్ది కోసం జవాన్ల ప్రాణాలు ఫణంగా పెట్టారు
- ప్రతిపక్షాల మండిపాటు





న్యూఢిల్లీ : 2019 ఫిబ్రవరిలో పుల్వామాలో జరిగిన ఉగ్రవాద దాడికి నరేంద్ర మోడీ ప్రభుత్వ అసమర్థత, ఇంటెలిజెన్స్ వైఫల్యమే కారణమంటూ ఓ ఇంటర్వ్యూలో జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ చేసిన విమర్శలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మాలిక్ వ్యాఖ్యలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయని, ప్రభుత్వ అసమర్థతను బయటపెడుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. మాలిక్ మాటలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ట్విటర్‌లో స్పందిస్తూ 'ప్రధాని అవినీతిని పెద్దగా అసహ్యించుకోరు' అని ఎద్దేవా చేశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా తన అధికారిక ట్విటర్ పేజీలో మాలిక్ విమర్శలను పునరుద్ఘాటించింది. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు తన వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకునేందుకు ప్రధాని మోడీ ఈ ఘటన తీవ్రతను తక్కువ చేసి చూపారని పేర్కొంది. సైనికులకు విమానం పంపి ఉంటే ...5లో

మే 16న ఏవో రాతపరీక్ష

వాయిదా పడిన పరీక్షలకు

కొత్త తేదీ ఖరారు : టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వాయిదా పడ్డ పలు పరీక్షలకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కొత్త తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మే 16న అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏవో) పోస్టులకు రాతపరీక్షలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. మే 19న డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, జూన్ 28న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఏఎంవీఐ), జులై 18, 19 తేదీల్లో భూగర్భ జలశాఖలో గెజిటెడ్ పోస్టులకు, జులై 20న భూగర్భ జలశాఖలో నాన్ గెజిటెడ్ పోస్టులకు రాతపరీక్షలు నిర్వహించనున్నట్టు వివరించారు. పూర్తి వివరాలకు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ నేపథ్యంలో ఆయా పోస్టులకు ప్రకటించిన రాతపరీక్షలను టీఎస్‌పీఎస్సీ వాయిదా వేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1 ప్రిలిమినరీతోపాటు డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏవో), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ), అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పరీక్షలను రద్దు చేసింది. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జూన్ ఐదు నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ ఇప్పటికే ప్రకటించింది.



యురేనియం తవ్వకాలతో పర్యావరణానికి ప్రమాదం

పారిశ్రామికవేత్తలకు దోచిపెట్టడానికే కేంద్రం నిర్ణయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జి.నర్సింహారావు

వివరాలు 3లో

కోరుట్లలో సీపీఐ(ఎం) నేతపై దాడి

భూపోరాటం ఆపాలని

చుట్టుముట్టిన కౌన్సిలర్ భర్త, అనుచరులు



- ఆరో రోజు భూపోరాటం చేసి తిరిగొస్తుండగా కాపుకాచి..
- మూకుమ్మడిగా దాడిచేసిన గూండాలు
- వికలాంగుడినీ చూడకుండా పిడిగుద్దులతో చావబాది.. చంపుతామని బెదిరింపులు
- దాడిని తీవ్రంగా ఖండించిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు
- అదే సమయంలో పేదల గుడిసెలు పీకేసి, జేసీబీతో చెట్లు తొలగించిన అధికారులు


వివరాలు 5లో..

మోడీకి వెయ్యి కోట్లు ఇచ్చానని చెబితే

ఆయన్నీ అరెస్టు చేస్తారా?

రాజకీయ ప్రత్యర్థుల గొంతునొక్కేందుకే దర్యాప్తు సంస్థల వినియోగం

- సీబీఐ సమన్లు పంపుతుందని ముందే తెలుసు
- ఇదే మద్యం పాలసీని పంజాబ్‌లోనూ అమలు చేస్తున్నాం
- మీడియా సమావేశంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ : అవినీతికి వ్యతిరేకంగా అసెంబ్లీలో మాట్లాడినప్పుడే సీబీఐ సమన్లు పంపుతుందనే విషయం తనకు తెలుసునని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీపై సీబీఐ సమన్లు పంపిన నేపథ్యంలో శనివారం నాడిక్కడ కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. అవకతవకలకు పాల్పడినట్టు ఎలాంటి ఆధారాలు లేకపోయినా కేంద్ర దర్యాప్తు సంస్థలు కోర్టులో తమపై అబద్ధాలు చెబుతున్నాయని విమర్శించారు. అరెస్టు చేసిన వ్యక్తులను చిత్రహింసలు పెడుతూ, వారిపై ఒత్తిడి పెంచడంతో తమను ఇరుకునపెట్టేందుకు చూస్తున్నాయని అన్నారు. తమ రాజకీయ ప్రత్యర్థుల గొంతు నొక్కేందుకు దర్యాప్తు సంస్థలను అసాధారణ స్థాయిలో వినియోగిస్తున్నారని విమర్శించారు. "కోర్టుకు సమర్పించిన ప్రతాల్లో దర్యాప్తు సంస్థలు అబద్ధాలు వినిపిస్తున్నాయి. 14 ఫోన్లను ధ్వంసం చేశామని చెప్పాయి. చేయని నేరాన్ని అంగీకరించేలా అనుమానితులపై తీవ్ర బెదిరింపులకు దిగుతున్నాయి. రేపు నీ కుమార్తె కళాశాలకు ఎలా వస్తుందో చూస్తాం అంటూ బెదిరిస్తున్నాయి" అన్నారు.

ప్రధానిని అరెస్టు చేస్తారా..?

మద్యం విధానంలో మనీశ్ సిసోడియాపై సీబీఐ తప్పుడు ఆరోపణలు చేసిందని అన్నారు. "వారు చెప్తున్న మద్యం పాలసీ నుంచి మనీశ్ సిసోడియా లబ్దిపొందారంటున్నారు. నెలల తరబడి విచారణ జరుపుతున్నా ఇంతవరకూ ఎలాంటి అవకతవకలను గుర్తించలేదు. వారు సోదాల్లో ఎలాంటి సొమ్మును గుర్తించనప్పుడు.. గోవా ఎన్నికల ప్రచారంలో దానిని వినియోగించారని ఎలా చెప్పారు? దానికి ఆధారం ఏంటి..? మేం ప్రతి ...5లో



జవహర్‌నగర్ చెత్త దుర్గంధానికి చెక్..

రూ.250కోట్లతో లీచెట్ శుద్ధి నిర్వహణ ప్లాంట్ ప్రారంభం

- మాట ఇచ్చా.. పట్టాలు అందజేస్తున్నా
- 3619 పట్టాలు పంపిణీ
- ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్
- కార్పొరేషన్ అభివృద్ధికి మరో 30కోట్లు మంజూరు

వివరాలు 2లో



అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ

సమాయత్తం

ఢిల్లీ నుంచి అధికారుల రాక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఏడాది చివరన జరిగే అసెంబ్లీ సాధారణ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ (ఈసీఐ) సిద్ధమవుతున్నది. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు వీలుగా ఇప్పటి నుంచే యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నది. ఈ మేరకు శనివారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ నేతృత్వంలోని భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) చెందిన ముగ్గురు సభ్యుల సీనియర్ అధికారుల బృందం హైదరాబాద్‌కు వచ్చింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల అధికారులతో సమావేశాన్ని నిర్వహించింది. ఓటర్ల జాబితాను నిరంతరం పర్యవేక్షించాలనీ, జాబితా పక్కాగా ఉండేలా చూడాలని అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం అధికారి నితీష్ వ్యాస్ ...5లో

బీజేపీని ఓడించడమే దేశభక్తి

రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ రాజకీయ అంగాలుగా మార్చేసింది

- ప్రజాస్వామ్యం రద్దు అయ్యేలా పాలన చేస్తున్నది : సీతారాం ఏచూరి
- కర్నాటక బాగేపల్లిలో ఉత్సాహపూరితంగా సీపీఐ(ఎం) అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ నామినేషన్



బాగేపల్లి : బీజేపీ హయాంలో దేశంలో ప్రజాస్వామ్యం రద్దు చేయబడుతోందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో బీజేపీని ఓడించి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కర్నాటకలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. బాగేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా డాక్టర్ అనిల్ కుమార్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బాగేపల్లి పట్టణంలో నేషనల్ కాలేజీ నుంచి కేబీహెచ్ (గ్రౌండ్స్) వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని అనేక గ్రామాల నుంచి పిల్లలు, 80 ఏండ్ల ముసలి వాళ్ల సైతం ఎర్ర జెండాలు చేతపట్టుకుని కదం తొక్కారు. సీపీఐ(ఎం)కు జై... అనిల్ కుమార్‌ను గెలిపించుకుందాం... అంటూ నినాదాలు చేస్తూ సాగిన ప్రదర్శనతో బాగేపల్లి పట్టణం ఎరుపెక్కింది. అనంతరం సీపీఐ(ఎం) చిక్‌బళ్లాపూర్ జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా రద్దు చేసే విధంగా ముందుకుసాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన లౌకికవాదానికి, సౌభ్రాతృత్వానికి, సామాజిక న్యాయానికి, ఫెడరలిజానికి ముప్పు తెచ్చిందన్నారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన గవర్నర్ వ్యవస్థ, సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వంటి వ్యవస్థలను రాజకీయ అంగాలుగా మార్చివేసిందని విమర్శించారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఎవరు లేకపోయినా వారికి వ్యతిరేకంగా అవి పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఈ వ్యవస్థల ద్వారా బీజేపీ కూల్చివేస్తున్నదని, ఆ స్థానంలో బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తోందని అన్నారు. కర్నాటక, గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మైనార్టీ ప్రభుత్వంగా ఉన్నప్పటికీ ఇతర పార్టీల నేతలను తీసుకుని అధికార పగ్గాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఆర్థిక విధానాల్లోనూ కేంద్రం పేదలను కొట్టి ...5లో

టీఎస్‌పీఎస్సీ కేసులో ఈడీ కస్టడీకి ఇద్దరు నిందితులు

- రెండ్రోజుల పాటు ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డిల విచారణకు అనుమతి

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో ఇద్దరు ప్రధాన నిందితులను రెండ్రోజుల పాటు విచారించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారుల కస్టడీకిస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈనెల 17, 18 తేదీలలో రెండ్రోజుల పాటు ఈ కేసులో ప్రధాన నిందితులైన ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డిలను ఈడీ అధికారులు చంచల్‌గూడ జైలులోనే విచారించనున్నారు. ముఖ్యంగా, పేపర్ లీక్‌కు పాల్పడ్డ ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డిలు విదేశాల్లో ఎంత మంది అభ్యర్థులకు వీటిని విక్రయించారు? అందుకు వారికి భారీ మొత్తంలో డబ్బులు ఏ విధంగా విదేశీ అభ్యర్థుల నుంచి అందాయి? అనే కోణంలో ఈడీ అధికారులు విచారించనున్నట్టు తెలిసింది.

కాగా, ఈ కేసును ఇప్పటికీ విచారిస్తున్న రాష్ట్ర సిట్ అధికారులు 18 మంది నిందితులను అరెస్టు చేసి వారిని విచారించడం కూడా జరిగింది. మొత్తం రూ.40 లక్షల మేరకు పేపర్ లీక్ ద్వారా చేతులు మారినట్టు సిట్ అధికారులు ఇప్పటికే తేల్చారు. అయితే, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని విదేశీ అభ్యర్థుల ద్వారా వీరికి ఎంతమేరకు మనీలాండరింగ్ జరిగిందనేది ఈడీ తేల్చే ప్రయత్నంలో ఉన్నది. రెండ్రోజుల క్రితం టీఎస్‌పీఎస్సీ కాన్ఫిడెన్షియల్ సెక్షన్ విభాగం ఇంచార్జీ శంకరలక్ష్మి, ఇదే విభాగం అడ్మిన్ సూపరింటెండెంట్ సత్యనారాయణలను విచారించిన అనంతరం టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ పీఏగా ఉన్న ప్రవీణ్ కుమార్, టీఎస్‌పీఎస్సీలో కంప్యూటర్ల నిర్వహణ బాధ్యతలను చూస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డిలను విచారించాలని ఈడీ నిర్ణయించింది. ఈ మేరకు కోర్టు అనుమతిని కూడా పొందింది. మరోవైపు, సిట్ అధికారులు ఇప్పటి వరకు ఈ కేసులో నిర్వహించిన దర్యాప్తు అంశాలకు సంబంధించిన పత్రాలను తమకు అందేలా చేయాలని కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై ఇంకా కోర్టు నిర్ణయం రావాల్సి ఉన్నది.

పేలుళ్లతో దద్దరిల్లిన సూడాన్ రాజధాని

- ఆర్మీ, పారా మిలటరీ బలగాల మధ్య ఘర్షణలు, కాల్పులు
- భారతీయులు ఇండ్లల్లోనే ఉండండి: భారతీయ ఎంబసీ

ఖార్టూమ్: పేలుళ్లతో సూడాన్ రాజధాని ఖార్టూమ్ శనివారం దద్దరిల్లింది. సాధారణ ఆర్మీ పారా మిలటరీ బలగాలు ఒకరి స్థావరాలపై మరొకరు దాడులు చేసుకుంటున్నాయి. దేశం చాలా ప్రమాదకరమైన మలుపులో వుందంటూ సైన్యం హెచ్చరించిన కొద్ది రోజులకే ఈ దాడులు చోటు చేసుకున్నాయి. అధ్యక్ష భవనం, ఖార్టూమ్ విమానాశ్రయం తమ అధీనంలో వున్నా ంయని పారామిలటరీ బలగాలు చెప్పాయి. సైన్యం ఆ వార్తలను ఖండిం చింది. దేశం పూర్తిగా కుప్పకూలకుండా వుండాలంటే ముందుగా కాల్పుల విరమణ జరగాలని పౌరనేతలు పిలుపునిచ్చారు. మిలటరీ నేత అబ్దుల్ ఫత్తా అల్ బుర్హాన్‌కు, నెంబర్ టూ స్థానంలో వున్న పారా మిలటరీ బలగాల కమాండర్ హమ్‌దాన్ డాగ్లోకు మధ్య వివాదాలు ముదరడంతో ఈ హింస చోటు చేసుకుంది. పారా మిలటరీ అయిన రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్‌ఎస్‌ఎఫ్)ను రెగ్యులర్ ఆర్మీలోకి విలీనం చేయాలన్న ప్రతిపాదనపై ఈ ఉద్రిక్తతలు చెలరేగాయి. దక్షిణ ఖార్టూమ్‌లోని ఆర్‌ఎస్‌ఎఫ్ స్థావరానికి సమీపంలో ఘర్షణలు, పెద్ద పెద్ద పేలుళ్లు, తుపాకుల కాల్పులు జరిగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

ఇళ్లలోనే ఉండండి : భారతీయ ఎంబసీ

దేశంలో ఘర్షణలు చెలరేగిన నేపథ్యంలో భారతీయులందరూ బయటకు వెళ్లకుండా ఇళ్లలోనే వుండాల్సిందిగా సూడాన్‌లోని భారతీయ ఎంబసీ ఒక ప్రకటనలో కోరింది. అత్యంత జాగ్రత్తలు తీసుకుని, అందరూ సురక్షితంగా వుండాలని కోరుతున్నామంటూ ఎంబసీ పేర్కొంది. ఖార్టూమ్ విమానాశ్రయంలో భారతీయులు చిక్కుకుపోయారని వార్తలు వస్తున్నా ఇంతవరకు ఎవరూ ధ్రువీకరించలేదు.

జపాన్ ప్రధానిపై బాంబు దాడి

- సురక్షితంగా తప్పించుకున్న కిషిదా

టోక్యో : జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదా పాల్గొన్న కార్యక్రమంపై శనివారం బాంబుదాడి జరిగింది. ఈ దాడిలో ఆయన సురక్షితంగా బయటపడ్డారు. పశ్చిమ జపాన్ ఓడరేవు నగరంలో ఒక ప్రచార కార్యక్రమంలో కిషిదా ప్రసంగించడానికి కొద్దిసేపు ముందు ఆ బాంబు పేలింది. 30-40 సెంటీమీటర్ల పొడవైన పైపు బాంబును సభా వేదికవైపు ఓ వ్యక్తి విసిరాడు. ఆ ప్రాంతంలో పేలుడు శబ్దం వినిపించినట్లు ప్రత్యక్ష సాక్షులను ఉటంకిస్తూ జపాన్ మీడియా తెలిపింది. అనుమానితుడుగా భావిస్తున్న ఒక యువకుణ్ణి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని హైగో ప్రిఫెక్చర్‌కి చెందిన 24ఏళ్ల రియూజీ కిమురా గా గుర్తించారు. దాడి జరిగిన వెంటనే భద్రతా సిబ్బంది ప్రధానిని అక్కడి నుంచి తరలించారు.

తొమ్మిది మాసాల క్రితం మాజీ ప్రధాని షింజో అబెను ఎన్నికల ప్రచార సందర్భంగా కాల్చి చంపిన సంగతి తెలిసిందే. స్థానిక ఎన్నికల్లో పాలక పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేసేందుకు కిషిదా వచ్చారు.. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారని చీఫ్ కేబినెట్ కార్యదర్శి మత్సునో చెప్పారు. ఈ సంఘటన వల్ల ఎన్నికల క్రమానికి ఆటంకం కలగబోదని మనందరం కలిసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించుకోవాలని కిషిదా చెప్పారు. సంవత్సరం వ్యవధిలో రెండవసారి చోటుచేసుకున్న ఈ దాడి అక్కడి పాలకవర్గాలపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తికి ప్రతీకగా భావించాలా? శాంతి భద్రతల సమస్యగా చూడాలా అన్నదానిపై రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

ధాన్యం కొనుగోలులో లక్ష్యాలు ఘనం..

ఆచరణలో శూన్యం..

- ప్రభుత్వ వైఫల్యాలే మిల్లర్లకు పంట

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలు ఘనంగా ఉన్నా క్షేత్రస్థాయిలో అమలు సరిగ్గా ఉండటం లేదు. వరంగల్, హన్మకొండ జిల్లాల్లో యాసంగి ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తే ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. వరంగల్ జిల్లాలో గతేడాది యాసంగిలో 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నా కేవలం 98 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. హనుమకొండ జిల్లాలోనూ కేవలం 1.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల సైతం హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో విడివిడిగా 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణను లక్ష్యంగా నిర్ణయించారు. హన్మకొండ జిల్లాలో 164 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకున్నా 155 మాత్రమే ఏర్పాటుచేశారు. అదనంగా మరికొన్ని కేంద్రాలను పెంచాలనుకున్నా ఆచరణలో అమలుకాలేదు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం హామీ అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.



లక్ష్యానికి ఆమడదూరంలో..

యాసంగి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం లక్ష్యాలకు, క్షేత్రస్థాయిలో కొనుగోళ్లలో భారీ వ్యత్యాసం కనిపిస్తుండడం గమనార్హం. వరంగల్ జిల్లాలో గత యాసంగిలో 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకుగాను కేవలం 98 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. 168 కొనుగోలు కేంద్రాల ద్వారా 24 వేల మంది రైతుల నుంచి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేశారు. వీరికి రూ.193.54 కోట్ల మేరకు రైతుల ఖాతాల్లో జమ చేశారు. హన్మకొండ జిల్లాలో గత యాసంగిలో 3 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికిగాను 1.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 15,953 మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు.

గ్రేడ్ ఏ వెరైటీ ధాన్యాన్ని 1,07,737 మెట్రిక్ టన్నులు, కామన్ వెరైటీ ధాన్యాన్ని 2,260 మెట్రిక్ టన్నులు, మొత్తంగా 1,09,998 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు.

ప్రభుత్వ వైఫల్యాలే మిల్లర్లకు పంట

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ టార్పలిన్లు, కాంటాలు, రవాణా వసతులు కల్పిస్తున్నట్టు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా, ఆచరణలో కొనుగోలు కేంద్రాల్లో రైతులకు 10 నుంచి 20 రోజుల వరకు వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు తరలించడం కంటే నేరుగా మిల్లర్లకు విక్రయించుకోవడమే శ్రేయస్కరమని భావించిన రైతులు నేరుగా మిల్లర్లకు విక్రయిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో రవాణా సౌకర్యం సకాలంలో ఏర్పాటు చేయడంలో అధికారయంత్రాంగం విఫలమవుతోంది. అదేవిధంగా అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యాన్ని కాపాడుకోవడం రైతులకు ఇబ్బందికరంగా మారింది. తద్వారా ధాన్యం నాణ్యత దెబ్బతిని తీవ్రంగా నష్టపోయే ప్రమాదముండటంతో రైతులు నేరుగా మిల్లర్లకు విక్రయించుకుంటున్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,060, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,040 ప్రకటించినా, రైతులు నేరుగా మిల్లర్ల వద్దకు తీసుకువెళ్లి ఇంత కంటే రూ.100-రూ.200 ధర తక్కువకే విక్రయిస్తున్న పరిస్థితి ఉంది. కొనుగోలు కేంద్రాలకు వెళితే రైతుకు మద్దతు ధర వస్తున్నా, సొంత రవాణా పెట్టుకోవాల్సిన దుస్థితి రావడం, ఎక్కువ రోజులు వేచి చూడాల్సి రావడం, ఒకవేళ వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోయి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుండటంతో రైతులు నేరుగా మిల్లర్లకు విక్రయించుకోవడానికే మొగ్గుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో రవాణా, జాప్యాన్ని నివారించగలిగితేనే రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని విక్రయించే అవకాశముంది.

మండుతున్న ఎండలు

మారుతున్న వాతావరణ పరిస్థితులే కారణం

న్యూఢిల్లీ : దేశంలో ఎండలు మండుతున్నాయి. ఫిబ్రవరిలోనే వేసవి తాపం దారెత్తించింది. 1901 తర్వాత ఫిబ్రవరిలో ఇంత అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే మొదటిసారి. పశ్చిమ మహారాష్ట్ర, కొంకణ్, రాజస్థాన్ రాష్ట్రాలలో సాధారణం కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పశ్చిమ, ఉత్తర ప్రాంతాలలో వర్షపు జల్లులు కురుస్తున్నప్పటికీ మే నెలాఖరు వరకూ తీవ్రమైన వడగాలులు వీస్తాయని భారత వాతావరణ విభాగం హెచ్చరిస్తోంది. ప్రభుత్వ అధికారులు మాత్రం ప్రభావం అంతగా ఉండదని, వర్షాలు సాధారణ స్థాయిలోనే ఉంటాయని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

గత సంవత్సరం కూడా వంద సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా మార్చిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏప్రిల్-మే వరకూ వడగాలులు వీస్తూనే ఉన్నాయి. ఫలితంగా గోధుమ ఉత్పత్తి తగ్గింది. గత ఏడాది వర్షపాతం కూడా చాలా ప్రాంతాలలో సాధారణం కంటే తక్కువగానే నమోదైంది. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలుగా వేసవిలో వడగాలుల ఉధృతి ఎక్కువగా ఉంటోంది.



వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగానే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటున్నాయని అధికారులు అంటున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రభావితమైన రాష్ట్రాల సంఖ్య 2015తో పోలిస్తే 2020 నాటికి రెట్టింపైంది. వాతావరణ మార్పుల కారణంగా సగటు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. లానినో పరిస్థితులు కూడా ఉష్ణోగ్రతల పెరుగుదలకు కారణమవుతున్నాయి. 2020 సెప్టెంబర్‌లో ప్రారంభమైన లానినో పరిస్థితి ఈ సంవత్సరం వేసవి వరకూ కొనసాగుతుందని వాతావరణ విభాగం తెలిపింది. లానినో కారణంగా వర్షపాతం తగ్గి కరువు పరిస్థితులు నెలకొంటున్నాయి.

జవహర్‌నగర్ చెత్త దుర్గంధానికి చెక్..

నవతెలంగాణ-జవహర్ నగర్

"దేశంలోనే హైదరాబాద్ నగరం ఆదర్శం కానుంది.. ఆరు నెలల కిందట జవహర్‌నగర్‌కు వచ్చా.. పట్టాలు అందజేస్తానని మాటా ఇచ్చా.. ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకుంటున్నందుకు సంతోషంగా ఉంది.. ఇకపై జవహర్‌నగర్ చెత్త దుర్గంధం నుంచి విముక్తి కలగనుంది" అని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ కార్పొరేషన్ లోని డంపింగ్ యార్డ్‌లో రూ.250కోట్లతో ఏర్పాటు చేసిన 2000 కేఎల్‌డీ సామర్థ్యం గల కాలుష్యకారక వ్యర్థాల (లీచెట్) శుద్ధీకరణ ప్లాంట్‌ను మంత్రి మల్లా రెడ్డితో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం కాప్రా తహసీల్దార్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీవో 58 కింద పేదలకు కేటీఆర్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జవహర్‌నగర్ డంప్ యార్డ్ నుంచి ఉత్పత్తి అయ్యే లీచెట్ కారణంగా మల్కారం చెరువు కలుషితం అవుతోందన్నారు. ఆ చెరువుతో పాటు డంప్ యార్డు చుట్టుపక్కల చెరువుల్లో ఉన్న లీచెట్ శుద్ధీకరణ ప్రక్రియను ఏడాదిలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మల్కారం చెరువు శుద్ధిని సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని మంత్రికి రాంకీ సంస్థ ప్రతినిధులు హామీ ఇచ్చారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ మొదలు పెట్టి నప్పుడు హైదరాబాద్ నుంచి 3వేల మెట్రిక్ టన్నుల చెత్త వస్తుందని లెక్క వేసింద్రని, అందుకను గుణం గానే ఈ ప్లాంట్‌ను డిజైన్ చేశారని చెప్పారు. కానీ ఇప్పుడు 8వేల మెట్రిక్ టన్నుల చెత్త వస్తుందని, ఇంకో వెయ్యి టన్నులు అయితే మూడు రెట్ల చెత్త అవుతుందని అన్నారు. అందుకే ఈ ఆలోచన చేసినమని చెప్పారు. ఇక్కడ తడి చెత్త నుంచి ఎరువు ఉత్పత్తి చేసి.. రైతులకు అమ్ముతున్నామని చెప్పారు. పొడి చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. రూ.550 కోట్లతో దక్షిణ భారతదేశంలోనే పెద్దదైన చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి యూనిట్‌ను గతంలోనే ప్రారంభించామన్నారు. 20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందని, ఇప్పుడు దానికి రెండో దశ కొన సాగుతోందని అన్నారు. మరో రూ.550 కోట్లతో 28 మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణం జరుగుతుందని చెప్పారు. హైదరాబాద్ నుంచి వచ్చే మొత్తం చెత్తతో 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడమే తమ లక్ష్యం అన్నారు. చెత్త నుంచి కన్‌స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్ వేస్ట్ తయారు చేసే రెండు ప్లాంట్లు పెట్టామన్నారు. బ్రిక్స్, సిమెంట్, ఫుట్‌పాత్ మీద వేసే టైల్స్ తయారు చేస్తున్నామన్నారు. జవహర్‌నగర్‌లో 8 వేల టన్నుల చెత్త వేయడం సాధ్యం కానందున దుండిగల్ దగ్గర 1500 టన్నుల చెత్తను అక్కడికి తరలించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మరో 1500 టన్నుల చెత్తను ఇంకో ప్లేస్‌కు తరలి స్తామన్నారు. దీంతో జవహర్ నగర్‌లో లోడ్ తగ్గుతుం దని, దీంతో ఈ ప్రాంలో జనాలకు ఇబ్బందులు తప్పుతాయని అన్నారు.

కార్పొరేషన్‌లో 3619 పట్టాలు వంపిణీ

మంత్రి మల్లారెడ్డి అసెంబ్లీలో జీవో 58, 59లను 2020 వరకు పెంచాలని కోరడంతో సీఎం కేసీఆర్ వెంటనే జీవో జారీ చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణలో ఇప్పటికే లక్ష పట్టాలు అందజేశామన్నారు. కార్పొరేషన్‌లోని పేద ప్రజలు జీవో 58, 59కింద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మేయర్ మేకల కావ్య కొన్ని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి కేటీఆర్ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు, ఇండ్లు నిర్మించుకున్న పేదలు జీవో 58 కింద దరఖాస్తు చేసుకోగా.. 3619 పట్టాలు మంజురయ్యాయి.

జవహర్‌నగర్ నా గుండె : మంత్రి మల్లారెడ్డి

పేద ప్రజలు నివసించే జవహర్‌నగర్ తన గుండె, శ్వాస అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లో రూ.120కోట్లతో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా ఉచితంగా నల్లా కనెక్షన్ ఇచ్చామని చెప్పారు. రోడ్లు, డ్రయినేజీ, విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జవహర్‌నగర్‌ను మోడల్ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మంత్రి కేటీఆర్ జవహర్‌నగర్‌పై ప్రత్యేక నజర్ పెట్టి అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అమోయ్ కుమార్, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయ లక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, అదనపు కలెక్టర్ నర్సింహా రెడ్డి, ఆర్డీవో రవి, జెడ్పీ చైర్మెన్ శరత్‌చంద్రారెడ్డి, జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ ఆర్‌ఎస్.శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్ భ్యులు, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'మహా' ఘోరం

- రాయ్‌గఢ్‌లో లోయలో పడిన బస్సు
- 13 మంది మృతి.. 29 మందికి గాయాలు

ముంబయి : మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. బస్సు లోయలో పడిన ఘటనలో 13 మంది మృతి చెందారు. 29 మందికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణిస్తున్నారు. రాయ్‌గడ్ జిల్లా ఖోపోలీ ప్రాంతంలో గల పాత ముంబయి -పూణే రహదారిపై ఉదయం ఐదు గంటలకు ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ముంబయిలోని గొరెగావ్ నుంచి శుక్రవారం అర్ధరాత్రి 1 గంట ప్రాంతంలో ప్రయివేటు ట్రావెల్స్ బస్సు బయలు దేరింది. పుణేలోని పింప్రి చిచ్వాడ్ ప్రాంతంలో ఒక ఈవెంట్ కోసం బాజి ప్రభు వాదక్ గ్రూపునకు చెందిన సాంప్రదాయ సంగీత బృందాన్ని బస్సు తీసుకెళ్తున్నది. అయితే, రహదారిపై బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. బస్సులో చిక్కుకున్నవారిని రక్షించి వారిని ఆస్పత్రికి తరలించారు. క్రేన్ సహాయంతో బస్సును బయటకు తీస్తున్నామని రాయ్‌గడ్ ఎస్పీ సోమనాథ్ ఘార్గ్ తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందినవారు, గాయపడినవారు సియాన్, ముంబయిలోని గొరెగావ్, పాల్ఘర్ జిల్లా విరార్‌కు చెందినవారని చెప్పారు. వీరిలో చాలా మంది 18 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్సు ఉన్నవారని అదనపు ఎస్పీ అతుల్ జెందే తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా దెబ్బతిన్నది. మృతుల సంఖ్య పెరిగే అంశం ఉన్నదా? ప్రమాదానికి గల కారణాలు ఏమిటీ? అన్నవి ఇంకా తెలియాల్సి ఉన్నది. ఈ ఘటనపై దర్యాప్తును ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు.

ఈ ప్రమాదం పట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారాన్ని ఆయన ప్రకటించారు. గాయపడిన వారి వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. బస్సు ప్రమాదంపై బాధను వ్యక్తం చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. దీనిపై మహారాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లతో మాట్లాడినట్టు చెప్పారు.

రైతులపై మోడీ ప్రభుత్వం దాడి

- గోధుమల సేకరణ ధరను తగ్గించడం దారుణం
- దీనికి వ్యతిరేకంగా 18న దేశవ్యాప్త ఆందోళన : సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

న్యూఢిల్లీ: గోధుమల సేకరణ ధరను తగ్గించి రైతులపై మోడీ ప్రభుత్వం దాడికి దిగిందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) విమర్శించింది. కేంద్ర ప్రభుత్వ ఈ దారుణమైన రైతు వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 18న దేశవ్యాప్త నిరసనకు ఎస్‌కేఎం పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎస్‌కేఎం ప్రకటన విడుదల చేసింది. గోధుమ నాణ్యతను సాకుగా చూపి రైతులపై మోడీ ప్రభుత్వం చేసిన తాజా దాడిని అన్ని స్థాయిల్లో ఎస్‌కేఎం ప్రతిఘటిస్తుందని పేర్కొంది. వాతావరణ మార్పులు, అకాల వర్షాలు కారణంగా ఈ సీజన్‌లో పంటల నాణ్యత దెబ్బతిన్న సంగతి తెలిసిందే. అయితే, ప్రభుత్వం ఇప్పుడు ఈ ప్రకృతి వైపరీత్యానికి రైతులపై జరిమానా విధించడానికి ప్రయత్నిస్తున్నదని విమర్శించింది. కొనుగోలు ధరను క్వింటాల్‌కు రూ.31.87 వరకు తగ్గించిందనీ, నాణ్యతను సాకుగా చూపి రైతుల నుంచి గోధుమల సేకరణ ధరను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించడం రైతులను మోసం చేసి వారికి రావాల్సిన బకాయిలు లేకుండా చేయడమే తప్ప మరొకటి కాదని విమర్శించింది. ఇంతకుముందు, సేకరణను తగ్గించడానికి ప్రభుత్వం పరిమాణంపై సీలింగ్‌లను ఉపయోగించిందనీ, ఇప్పుడు ప్రభుత్వం నాణ్యత సాకుతో కొనుగోళ్లను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నదని, ఇది పూర్తిగా అన్యాయమని తెలిపింది. ఈ విధానాలు చారిత్రాత్మకమైన రైతుల ఉద్యమానికి అన్నదాతలపై ప్రభుత్వ ప్రతీకారాన్ని స్పష్టం చేస్తున్నాయని, నాడు ప్రజల అభీష్టం ముందు ప్రధానమంత్రి తలవంచవలసి వచ్చిందని పేర్కొంది. ప్రతి పంట గింజను తప్పనిసరిగా కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి కొనుగోలు చేయాలని ఎస్‌కేఎం డిమాండ్ చేస్తున్నదని, నాణ్యత ఆధారంగా కొనుగోళ్లలో ఎలాంటి తగ్గింపును సహించదని స్పష్టం చేసింది. ఎందుకంటే వాతావరణ మార్పుల కారణంగా నాణ్యత వైవిధ్యాలు రైతుల తప్పు కాదని, ధరల తగ్గింపుపై సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. గతేడాది వలే ఎంఎస్‌పి వద్ద పూర్తి సేకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వ ఈ దారుణమైన రైతు వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 18న దేశవ్యాప్త నిరసనకు ఎస్‌కేఎం పిలుపు ఇచ్చింది. ప్రభుత్వం ఈ సర్క్యులర్‌ను ఉపసంహరించుకోకుంటే పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తుతాయని హెచ్చరించింది.

రాహుల్‌కు ఊరట

- ప్రత్యక్ష హాజరునుంచి కోర్టు మినహాయింపు

ముంబయి: మహారాష్ట్రలో నమోదైన ఓ పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ప్రత్యక్ష హాజరు నుంచి కోర్టు శాశ్వత మినహాయింపు ఇచ్చింది. తన న్యాయవాది ద్వారా రాహుల్ ఈ మేరకు దాఖలు చేసిన దరఖాస్తును పరిశీలించిన భివండీ ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ లక్ష్మీకాంత్ సి వాడికర్.. శాశ్వత మినహాయింపునకు రాహుల్ అర్హుడని పేర్కొన్నారు. జూన్ 3న ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను నమోదు చేస్తామని తెలిపారు. 'తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు నిందితుడి(రాహుల్)కి కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఉంటుంది' అని ఉత్తర్వుల్లో పేర్కొంది. విచారణ తేదీల్లో రాహుల్ న్యాయవాది క్రమం తప్పకుండా, సరైన సమయానికి కోర్టు ముందు హాజరు కావాలని, న్యాయస్థానం ఆదేశించినప్పుడు నిందితుడూ రావాలని షరతులు విధించింది. మహాత్మాగాంధీ హత్యకు ఆర్‌ఎస్‌ఎస్ కారణమంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఆ సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయంటూ 2014లో ఓ సంఘ్ కార్యకర్త భివండీ మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు.

మోడీ విధానాలు పెన్షనర్లకు వ్యతిరేకం

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- ఐక్యతా, సామాజిక స్పృహతో ఉద్యమాలు నిర్వహించాలి
- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఐదో మహాసభలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని మోడీ సర్కారు విధానాలు..పెన్షనర్లకు వ్యతిరేకంగా ఉన్నాయని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విమర్శించారు. ఐక్యతా, పోరాటం, సామాజిక స్పృహతో పోరాటాలు నిర్వహిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఐదో మహాసభలు అసోసియేషన్ అధ్యక్షులు పి కృష్ణమూర్తి అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు నర్సిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఆర్థిక విధానాల్లో తీవ్ర మార్పులొచ్చాయని గుర్తుచేశారు. నూతన ఆర్థిక విధానాల అమలుకు ముందు ఎంతో కొంత కనీస రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా పాలనా విధానాలు ఉండేవని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేటు పరం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యతతో కాకుండా పెన్షనర్ల విషయాన్ని ఆదాయ వనరుగా చూడటం బాధాకరమన్నారు.పేదలపై పరోక్ష పన్నులేసి, కుబేరులకు మాత్రం పన్నుల్లో రాయితీలు కల్పిస్తున్నదని విమర్శించారు. మన సమస్యలు రాజకీయాలకు ముడిపడి ఉన్నాయన్నారు. దేశాన్ని పాలిస్తున్న పాలకుల గురించి మాట్లాడాల్సి వస్తే..ఎవరెక్కువ ప్రమాదం? ఎవరు తక్కువ ప్రమాదమనే కోణంలో ఆలోచించాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. దేశంలో మెజార్టీ ప్రజలకు పొట్ట నిండా తిండి లేకున్నా.. మతాలు, వాటి ఉన్మాదాన్ని ప్రేరేపిస్తున్న పాలనలో మనమున్నామని చెప్పారు. ఈహెచ్‌ఎస్ కార్డు అనేది పేరుకే ఉందని తెలిపారు. రియింబర్స్‌మెంట్ కోసం పెద్ద పోరాటమే చేయాల్సి వస్తున్నదన్నారు మంచి సమాజం కోసం పోరాడితేనే పెన్షనర్ల బతుకు భద్రంగా ఉంటుందని తెలిపారు. ఆలిండియా కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఈపీఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అతుల్ డిగ్గే మాట్లాడుతూ పెన్షన్లు పెంచని ప్రభుత్వాన్ని ఓడించేందుకు నిరంతర పోరాటాలు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రజలకు, పెన్షనర్లకు, రైతులకు, కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే విధానాలకు మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్నదని చెప్పారు. అదానీ, అంబానీలకు మేలు చేసే నిర్ణయాలను చేస్తున్నదని విమర్శించారు. రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకొస్తే..దానికి వ్యతిరేకంగా ఎలాంటి పోరాటాలైతే జరిగాయో..వాటి స్ఫూర్తితో ఉద్యమాలు చేయాల్సిన అవసరముందని సూచించారు. ఈపీఎఫ్ నిధులను షేర్ మార్కెట్‌లో పెట్టటమేంటని ప్రశ్నిం చారు. అధికారంలోకి వచ్చేముందు పెన్షనర్లకు మంచి రోజులున్నాయని మోడీ నమ్మబలికారని గుర్తుచేశారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ పెన్షనర్లు తమకు శక్తి ఉన్నన్నాళ్లు ఏదో ఒక రూపంలో సమాజానికి సేవచేశారని చెప్పారు. ఉద్యోగ విరమణ తర్వాత వారిని ఎవరు చూసుకోవాలని ప్రశ్నించారు. ప్రభుత్వానికి సామాజిక బాధ్యత ఉండాలన్నారు. అనేక దేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల బాధ్యతను ప్రభుత్వాలే చూసుకుంటున్నాయని తెలిపారు. పెన్షనర్ల సాధారణ కోర్కెలను కూడా నెరవేర్చకుండా సర్కార్ నిర్లక్ష్యం చేయటం తగదన్నారు. అసలు సమస్యలు సృష్టిస్తున్నదే ప్రభుత్వమని వివరించారు. వాజ్‌పాయ్ కాలంలోనే పెన్షన్ రద్దు బిల్లును తయారు చేశారని తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుమ్మక్కై బిల్లును ప్రవేశ పెట్టారని తెలిపారు. సీపీఐ(ఎం) ఎంపీలు దీన్ని అడ్డుకున్నారని వివరించారు. పీఎఫ్ కాజేసే బిల్లు 1995లోనే వచ్చిందన్నారు. దీనికి వ్యతిరేకంగా సీఐటీయూ మాత్రమే సమ్మె చేసిందని గుర్తు చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షనర్లకు రైళ్లల్లో ఉన్న కనీస సౌకర్యాలు కూడా కత్తిరించారని చెప్పారు. పెన్షనర్లు హిందువులు కాకుండా పోయారా?అని ప్రశ్నించారు. ధరలు పెరుగుతున్నాయి, నిరుద్యోగం పెరుగుతోంది, విద్య, వైద్యం ఖరీదైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా బతకాలని ప్రశ్నించారు. ఏఐసీసీఈపీఎస్‌పీఏ చైర్మెన్ ఎంఎన్ రెడ్డి, టీపీఆర్‌పీఏ ప్రధాన కార్యదర్శి మచ్చా రంగయ్య, స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మెన్ కె లక్ష్మయ్య, ఎస్టీఎఫ్ఐ ఉపాధ్యక్షులు చావ రవి, తదితరులు ప్రసంగించారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- సీఎం కేసీఆర్‌కు కూనంనేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శనివారం ఆయన లేఖ రాశారు. 2013 వేతన సవరణ సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వోద్యోగుల కంటే ఎక్కువగా 43 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించారని గుర్తు చేశారు.

ఆ తర్వాత 2017, 2021 రెండు వేతన సవరణలు ఇప్పటికీ ఆర్టీసీ కార్మికులకు అమలు కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి ఈ రెండు వేతన సవరణలను వెంటనే అమలు జరిపి వారిని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలని కోరారు. 2019, డిసెంబర్ ఒకటిన ఆర్టీసీలో గుర్తింపు సంఘ ఎన్నికలను రెండేండ్లు వాయిదా వేస్తున్నామని సీఎం మౌఖిక ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఆ కాలపరిమితి కూడా అయిపోయినందున ఆర్టీసీలో వెంటనే గుర్తింపు సంఘ ఎన్నికలు జరపాలని సూచించారు. ఆర్టీసీ క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీకి కూడా ఎన్నికల కాలపరిమితి ముగిసిపోయినందున ఆ సంస్థలో కూడా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ఉనికి లేకపోవడం వల్ల యాజమాన్యం యూనియన్లను సంప్రదించకుండా, కోడ్ ఆఫ్ డిసిప్లిన్ పాటించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ కార్మికవర్గాన్ని భయభ్రాంతులకు గురిచేస్తూ వేధింపులకు పాల్పడుతున్నదని విమర్శించారు.

కొంతమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం కూడా సంభవించిందని గుర్తు చేశారు. కార్పొరేషన్‌లో ట్రేడ్ యూనియన్ల పాత్ర అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. మునుగోడు ఎన్నికల తర్వాత ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామంటూ మంత్రులు కెటి రామారావు, హరీశ్‌రావు హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీలు అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. సీసీఎస్ నిధులను వెంటనే జమ చేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

యురేనియం తవ్వకాలతో పర్యావరణానికి ప్రమాదం

పారిశ్రామికవేత్తలకు దోచి పెట్టడానికే కేంద్రం నిర్ణయం

- రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ప్రకటనను వెనక్కి తీసుకోవాలి
- నల్లమలలో బీజేపీని ఓడించాలి
- యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా పార్టీలు, సంస్థలు కలిసి రావాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నల్లమల అటవీ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు చేపడితే పర్యావరణానికి తీవ్ర ప్రమాదమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు అన్నారు. యురేనియం విషయంలో బీజేపీ నేత, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని డీకే తిరుమలాపూర్, డీకేఉప్పునుంతల గ్రామాల్లో సీపీఐ(ఎం) నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా డిజి నర్సింహారావు మాట్లాడుతూ.. యురేనియం తవ్వకాల విషయంలో కేంద్రం మొండిగా వ్యవహరిస్తే ప్రతిఘటిస్తామన్నారు. యురేనియం వ్యతిరేక ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. బీజేపీకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పంపిన బృందం నల్లమలలో బోరు బావులు తవ్వి.. యురేనియం, బాక్సైటు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. గతంలోనూ యురేనియం తవ్వకాలపై తీవ్ర వ్యతిరేకత రావడంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. యురేనియం వెలికి తీయడం వల్ల పదిమంది పారిశ్రామికవేత్తలకు తప్ప సాధారణ ప్రజలకు ఎటువంటి ఉపయోగాలూ లేవన్నారు.

నల్లమల్ల అటవీ ప్రాంతంలో తవ్వకాలు చేస్తే ఎటూ 80 కిలోమీటర్లు కాలుష్యం ఏర్పడటమేగాక సాగు, తాగునీరు కలుషితం అవుతుందని చెప్పారు. హైదరాబాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలు పూర్తిగా ధ్వంసమయ్యే ప్రమాదం ఉందన్నారు. కృష్ణానదితో పాటు గోదావరి వంటి జీవనదులు సైతం కలుషితమై ప్రాణాంతకంగా మారే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, మేధావులు, శాస్త్రవేత్తలు కలిసి చేసిన ఉద్యమ ఫలితంగా కేంద్రం వెనక్కి తగ్గిందని, ఇప్పుడు మరోసారి నల్లమల అటవీ విధ్వంసానికి కుట్ర జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఉద్యమాల ద్వారానే ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. యురేనియం వెలుగు తీసిన ప్రాంతాల పరిస్థితి నేడు దయనీయంగా ఉందన్నారు. తెలంగాణలో ఎట్టి పరిస్థితుల్లోనూ యురేనియం తవ్వకాలు జరపనివ్వబోమని హెచ్చరించారు. చీటికిమాటికి యురేనియం తవ్వకాల అంశం ముందుకు తెస్తున్న బీజేపీని నల్లమలలో ఓడించి తీరాలని పిలుపునిచ్చారు. నల్లమలలో దాగి ఉన్న విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికే కేంద్రం పావులు కలుపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదో షెడ్యూల్లో పొందుపరిచినట్టుగా ఈ ప్రాంతంలో ఏ నిర్మాణం చేపట్టినా గిరిజనుల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించొద్దని నిబంధనలు ఉన్నా బీజేపీ పట్టించుకోవడం లేదన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాగర్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి మోడీ చెప్పినట్టుగానే రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ యురేనియం విషయంలో మాట్లాడాలన్నారు. దేశ సంపదను అదానీ అంబానీలకు తాకట్టు పెట్టడానికే యురేనియం తవ్వకాలు వంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్య మాదిరిగా తెలంగాణ మొత్తంగా యురేనియం సమస్య తీవ్రంగా రానున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

బ్యాంకులు, రైల్వే, విమానం, విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటున్న బీజేపీ ప్రభుత్వం.. నేడు యురేనియంపై దృష్టిసారించిందని చెప్పారు. చెంచులు చిన్న చెట్లను కొట్టినా నానా యాగి చేసి కేసులు పెడుతున్న అటవీ అధికారులు.. యురేనియం తవ్వకాలకు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. ఈ బృందంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ధర్మానాయక్, శ్రీరామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, గిరిజన సంఘం నాయకులు దేశ్యా నాయక్, బాలస్వామి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం

- వీల్‌చైర్ తెచ్చేలోగా రోగిని లాక్కెళ్లిన తల్లిదండ్రులు
- ఆ వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్
- అది ప్రభుత్వ ఆస్పత్రిపై దుష్ప్రచారం : జీజీహెచ్ సూపరింటెండెంట్



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. సమయానికి స్ట్రెచర్ లేకపోవడంతో లిఫ్ట్ ఆగిందని పేషెంట్ కాళ్లను పట్టుకొని లాక్కుంటూ వెళ్లిన వీడియో ఫుటేజీ శనివారం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. గత నెల 31వ తేదీన జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి ఓ పేషెంట్‌ను అపస్మారక స్థితిలో తీసుకొచ్చారు. స్ట్రెచర్ అందుబాటులో లేకపోవడంతో పేషెంట్‌ని కుటుంబ సభ్యులు నేలపై పడుకోబెట్టి, రెండు కాళ్ల పట్టి లాక్కెళ్లడం వీడియోలో ఉండటంతో కలకలం రేపింది.

కాగా ఈ ఘటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించారు. విచారణకు ఆదేశించారు. దాంతో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో మెరుగైన వైద్యం కల్పిస్తుండటంతో ప్రయివేటు ఆస్పత్రులు ఖాళీ అవుతున్నాయని, ఇది ఓర్వలేక జీజీహెచ్‌పై కుట్రలకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే రోగి కాళ్లు పట్టుకుని లాగుతున్న పది సెకన్ల వీడియోను పోస్టుచేసి ఆస్పత్రిపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. జీజీహెచ్‌లో సరిపడా వీల్‌చైర్లు, స్ట్రెచర్లు ఉన్నాయని స్పష్టం చేశారు. ఆస్పత్రిలో 57 స్ట్రెచర్లు, 51 వీల్‌చైర్లు, స్టోర్‌లో మరో 41 వీల్‌చైర్లు ఉన్నాయని తెలిపారు. పైగా ఆస్పత్రిలో సుమారు 200 సీసీ కెమెరాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు 24 గంటలు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో జీజీహెచ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, ఈ సమయంలో ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు.

గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సర్పంచుల ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

గ్రామ పంచాయతీల్లో చేసిన పనులకు సంబం ధించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచులు డిమాండ్ చేశారు. నిధులు మంజూరు చేయాలని కోరుతూ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. కలెక్టరేట్ ముట్టడికి బయలు దేరుతున్న సమయంలో పోలీసులు సర్పంచులను మున్సిపల్ పార్కు దగ్గర అడ్డగించారు. పోలీసులకు సర్పంచుల కు కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజింగ్ ఎత్తేయాలని డిమాండ్ చేశారు. మన ఊరు -మనబడికి సంబంధించి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద చేసిన బిల్లులు కూడా విడుదల కాలేదన్నారు. ఎస్‌టీఓలో పెండింగ్ చెక్కులు వెంటనే పేమెంట్స్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌కు సర్పంచ్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి విజయలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో అంబేద్కర్ విగ్రహం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ నగరం నడిబొడ్డున 125 అడుగుల ఎత్తులో భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిస్తూ దేశ వ్యాప్తంగా ప్రశంసల పరంపర కొనసాగుతున్నదని ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ఆ విగ్రహం పేరు నమోదైందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను సీఎం కేసీఆర్ పేరు మీద మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆ సంస్థ ప్రతినిధులు అందజేశారు. విగ్రహ నిర్మాణం దేశ, విదేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులు ప్రసార మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు చెబుతున్నారని వెల్లడించారు. రానున్న రోజుల్లో ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ విగ్రహం టూరిజం కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.

అస్వస్థతతో గురుకుల విద్యార్థిని మృతి

- ఆస్పత్రి ముందు పలు రాజకీయ పార్టీల ధర్నా
- భారీ పోలీసు బందోబస్తు



ఆసుపత్రి ముందు ధర్నా చేస్తున్న అఖిలపక్షం నాయకులు



(ఫైల్)



ఆసుపత్రి ఆవరణలో రోదిస్తూ కుప్పకూలిన తల్లి లలిత

నవతెలంగాణ-కాగజ్‌నగర్

తీవ్ర అస్వస్థతకు గురైన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని మృతి చెందింది. ఆస్పత్రికి తీసుకెళ్లినా ఫలితం లేక పోయింది. విషయం తెలిసి ఆస్పత్రికొచ్చిన తల్లి దండ్రులు కుప్పకూలారు. తల్లి అస్వస్థతకు గురైంది. ఈ ఘటన శనివారం కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో జరిగింది. కళాశాల సిబ్బంది, వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య-లలిత దంపతుల పెద్ద కూతురు సోదరి శ్రీవాణి(14) సిర్పూరు (టి) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. గురువారం పాఠశాలలోనే ఆమెకు నడుం నొప్పి, కాళ్లు గుంజుతున్నాయని ఇబ్బందిపడటంతో హెల్త్ సూపర్‌వైజర్ అంజలి చికిత్స చేశారు. శుక్రవారం ఉదయం మరోసారి నొప్పి రావడంతో ఆమెను సిర్పూరు (టి) మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. బయటనే రక్తపరీక్షలు చేయగా రక్తం తక్కువగా ఉన్నట్టు రిపోర్ట్ వచ్చింది. ఆస్పత్రిలో వైద్యులు జోగీందర్ రెండు ఇంజక్షన్‌లు చేసి తిరిగి పాఠశాలకు పంపించారు. ప్రస్తుతం తొమ్మిదో తరగతి పరీక్షలు జరుగుతుండటం, శనివారం చివరి పరీక్ష కావడంతో ఉదయమే శ్రీవాణి అల్పాహారం చేసి పరీక్ష రాసింది. పరీక్ష రాసే క్రమంలోనే తనకు కండ్లు తిరుగుతున్నాయని చెప్పడంతో వెంటనే హెల్త్ సూపర్‌వైజర్ ఆస్పత్రికి తరలించారు. ఆక్సిజన్ పల్స్ తగ్గటం.. ఆరోగ్యం క్రమక్రమంగా క్షీణిస్తుండటంతో అక్కడి నుంచి మంచిర్యాల ఆస్పత్రికి రిఫర్ చేశారు. అంబులెన్స్‌లో తరలిస్తున్న క్రమంలో బాలిక మార్గమధ్యలోనే తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే కాగజ్‌నగర్‌లోని ప్రయివేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించారు. అయితే, పరిస్థితి విషమంగా ఉండ టంతో వైద్యులు ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. కాగజ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తీసుకురాగా బాలిక మృతిచెందినట్టు నిర్ధారించారు. ఈ క్రమంలో ఆస్పత్రి వద్ద భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో టౌన్ సీఐ, రూరల్ సీఐ, కౌటాల సీఐలు బుద్దే స్వామి, నాగరాజు, సాదిక్‌పాషా, డివిజన్‌లోని పలువురు ఎస్ఐలు బందోబస్తు చేపట్టారు.

తల్లిదండ్రుల రోదన

సాయంత్రం కోటపల్లి మండలం నుంచి వచ్చిన బాలిక తల్లితండ్రులు సమ్మయ్య, లలిత ఆస్పత్రి ముందే కూలబడి బోరున రోధించారు. తమకు గురుకులం నుంచి ఎలాంటి సమాచారమూ ఇవ్వలేదని, ఈ రోజే తమ కూతురు ఆరోగ్యం బాగోలేదని చెప్పారని తండ్రి సమ్మయ్య తెలిపాడు. కూతురిని మంచిర్యాలకు తీసుకొస్తున్నామని, అక్కడికి రావాలని ముందు చెప్పారని, తర్వాత కాగజ్‌నగర్‌కు రావాలని చెప్పారన్నారు. తన మూడేండ్ల మరో కూతురిని ఎత్తుకొని తల్లి లలిత ఆస్పత్రి ఆవరణలో గుండెలవిసేలా ఏడ్చింది. అస్వస్థతకు గురైన లలితను మహిళా పోలీసులు ఆస్పత్రి లోపలికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. ఆమెకు కూతురి మృతదేహాన్ని చూపించకుండా.. తండ్రి సమ్మయ్య కు మాత్రమే కుమార్తె మృతదేహాన్ని చూపించారు.

పలు పార్టీల ధర్నా

బాలిక మృతి విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ.. స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఆస్పత్రి ముందు ధర్నాకు దిగారు. సీపీఐ(ఎం) నాయకులు ముంజం ఆనంద్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు పాల్వాయి హరీష్‌బాబు, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి అర్షద్‌హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆస్పత్రికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం ధర్నా చేశారు.

అటవీ, రెవెన్యూ మధ్య చెంచులు

పక్కా ఇండ్ల నిర్మాణానికి అడ్డుగా అటవీ చట్టాలు

- ఎండాకాలంలో కాలిపోతున్న చెంచు పెంటలు
- పౌష్టికాహార లోపంతో అనారోగ్యంపాలు
- అంతరించిపోతున్న చెంచులను కాపాడలేని చట్టాలు
- గొడ్డలిపెట్టుగా మారుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి /అచ్చంపేట రూరల్

తెలంగాణాలోనే కాక దేశంలోనే అత్యంత వెనుకబడిన తెగలలో చెంచు జాతి ఒకటి. దట్టమైన అడవిలో మానవ సమాజానికి దూరంగా ఉండే పెంట(గూడెం)ల్లో జీవిస్తున్నారు. పేరుకు తగ్గట్టుగానే చెంచు పెంటల పరిస్థితి దయనీయం. నేటికి వీరిలో 10 శాతమే అక్షరాస్యత ఉంది. అయితే, వీరు అటవీ, రెవెన్యూ శాఖల మధ్య నలిగిపోతున్నారు. గిరిజన జాతికి చెందిన మహిళ రాష్ట్రపతి పదవిలో ఉన్నా.. వీరి జీవితాల్లో మాత్రం మార్పులేమీ లేవు. అడవి గడ్డి, ఆకులతో వేసుకున్న పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. ఎండాకాలం అడవిలో మంటలు చెలరేగినప్పుడల్లా గుడిసెలు అగ్నికి ఆహుతవుతూ ప్రాణ నష్టంతో పాటు సర్వం బుగ్గిపాలై కట్టుబట్టలతో నిలువనీడలేక అల్లాడుతున్నారు.

అంతరించిపోతున్న చెంచు జాతిని కాపాడాలనే ఉద్దేశంతో 1975లో చట్టం వచ్చినా ఫారెస్టు, రెవెన్యూ శాఖల మధ్య వీరు సతమతమౌతున్నారు. పౌష్టికాహారం లేక శుభ్రమైన సమతుల్యమైన ఆహారం లోపించి, రక్తహీనత, డయేరియా, మలేరియా, క్షయ, వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతూ చికిత్స అందక చనిపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన సామాజిక వర్గాల కోసం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద పక్కా ఇండ్లను నిర్మిస్తే చెంచుల జీవన ప్రమాణాలు పెరిగి చెంచు జాతి అభివృద్ధిలోకి వస్తుంది.

నల్లమల అటవీ ప్రాంతంలో 130 చెంచు పెంటలున్నాయి. వీటి పరిధిలో 7 వేల జనాభా ఉంది. ఆగర్లపెంటలో 8 కుటుంబాలు, రాంపూర్ పెంటలో 20, అప్పాపూర్‌లో 30, పుల్లయ్యపల్లిలో 6, భౌరాపూర్‌లో 8, మేడిమల్కలలో 30, గుండాలలో 20, ఈర్లపెంటలలో 50, లింగభేరిలో 4, సార్లపల్లిలో 4 కుటుంబాలున్నవి. రాంపూర్ పెంటలో 20 చెంచు కుటుంబాలు పూరి గుడిసెల్లో జీవిస్తున్నాయి. ఈ మధ్యనే అర్ధరాత్రి మంటలు చెలరేగి 4 పూరిగుడిసెలు, ఒక అంగన్వాడీ కేంద్రం కాలిపోయి సర్వం కోల్పోయారు. రాంపూర్ పెంటకు చెందిన చిగుర్ల పెద్ద బయ్యన్నకు 6 మంది సంతానం కాగా.. సొంత సాగు భూమి లేదు. అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో అడవి అంటుకొని గుడిసె కాలి బూడిదైంది. పిల్లా పాపలతో నిద్రిస్తున్న సమయంలో మంటలు చెలరేగగా.. తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కాట్రావత్ లక్ష్మమ్మ- అంకులయ్య దంపతులకు నలుగురు పిల్లలున్నారు. 3 సంవత్సరాలుగా ఉపాధి పనులు లేక అటవీ ఫలాల మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. అడవిలో ఉంటూ ఆకులు, అలమలు తింటున్న వీరి గుడిసె అగ్నికి ఆహుతైంది. సోలార్ ప్లేట్, రేషన్ బియ్యంతో పాటు సర్వం కాలిపోయి చెట్ల కింద జీవనం సాగిస్తున్నారు. చిగుర్ల లక్ష్మయ్య- సలేశ్వరి, వారి తండ్రి చిగుర్ల పెద్ద బయ్యన్నకు చెందిన రెండు గుడిసెలు కాలిపోయి సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఇప్పుడు చెట్ల కిందనే ఆశ్రయం పొందుతున్నారు. నిమ్మల లింగస్వామి, తోకల గురువయ్య, కాట్రాజు లింగయ్య, సలేశ్వరంకు పూరి గుడిసెలే వున్నాయి. అప్పాపూర్‌లో మరో 15 మంది చెంచులకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సి ఉంది. పక్కా ఇండ్ల నిర్మాణం విషయంలో అటవీ అధికారులు, రెవెన్యూ శాఖల మధ్య సఖ్యత లేక చెంచులకు ముందుకు సాగడం లేదు.

కేంద్రం వివక్ష వల్లే..

ఆది నుంచి ఆదిమ జాతి చెంచులపై కేంద్ర ప్రభుత్వం వివక్ష కొనసాగుతూనే వుంది. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న చెంచుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. అంతరించిపోతున్న చెంచు జాతిని రక్షించడానికి 1975లో చట్టాలు తీసుకొచ్చినా అమలుకు నోచుకోవడం లేదు. చెంచుల ద్వారా సేకరించిన అటవీ సంపదను, వారి సమీపంలో వున్న కృష్ణానది నీటిని పట్టణాలకు తరలిస్తున్నారు కాని చెంచుల దాహార్తిని తీర్చడం లేదు. పక్కా ఇండ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకాన్ని తమకెందుకు వర్తింపజేయడం లేదని చెంచులు ప్రశ్నిస్తున్నారు.

చెంచుల జీవన ప్రమాణాలు పెంచాలి



నల్లమల అటవీ ప్రాంతంలో ఆదిమజాతి చెంచులు అభివృద్ధికి దూరంగా వున్నారు. వీరికి పక్కా ఇండ్లు లేక ఎండకు ఎండి, వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. పౌష్టికాహారం లేక రోగాలు చుట్టుముట్టి చనిపోతున్నారు. చెంచు జాతిని రక్షించుకోవడానికి తీసుకొచ్చిన 1975 చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి. ముఖ్యంగా ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద కేంద్రం నిర్మించతలపెట్టిన పక్కా గృహాలను చెంచులకు ఇవ్వాలి. మెరుగైన వనరులు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలు పెరుగు తాయి. ముఖ్యంగా పక్కా గృహాల నిర్మాణానికి అడ్డుగా వున్న అటవీ చట్టాలను సడలించాలి. కేంద్ర ప్రభుత్వమే చెంచులకు న్యాయం జరిగేలా చూడాలి.

- శంకర్ నాయక్-గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి

కళ నిజమౌనులే !

సంపాదకీయం

"ఉందిలే మంచీకాలం ముందూముందూనా
అందరూ సుఖపడాలీ నందానందానా..."

ఎప్పుడో ఐదు దశాబ్దాల క్రితం "రాముడు భీముడు" సినిమా కోసం మహాకవి శ్రీశ్రీ రాసిన ఈ పాట... అసంఖ్యాకమైన శ్రామిక ప్రజల ఆకాంక్షలకు ప్రతీక. నిజంగా ప్రజలందరూ శాంతీ సౌభాగ్యాలతో సుఖ

మార్కెట్ మనుషుల్ని మాయ చేస్తుంటుంది. మతం మనుషుల్ని విడదీస్తుంది. రాజ్యం జీవించే హక్కుల్నే కూలదోస్తుంది. ఇప్పుడీ మూడూ జమిలిగా ఈ దేశ మౌలిక స్వభావానికే ముప్పు తెస్తున్నాయి. మనిషిని కనిపించని సంకెళ్లలో బంధించే కుట్రలు చేస్తున్నాయి. వీటిని ఛేదించడం ద్వారా మాత్రమే మనల్ని మనం కాపాడుకోగలం. అందుకే పై పాటలో చెప్పినట్టు... "అందరికోసం ఒక్కడు నిలిచి, ఒక్కని కోసం అందరు కలిసి" అన్నట్టుగా పోరాడితే మంచిరోజులు అసాధ్యమేమీ కాదు.

సంతోషాలతో విలసిల్లే రోజులొస్తాయా...? అంటే అదే ప్రకృతిధర్మమూ సహజన్యాయమూ అయినప్పుడు ఎందుకురాదు! మానవ సమాజం తన సుదీర్ఘ జీవనగమనంలో అలాంటి ఒక దశను దాటుకొనే వచ్చింది.

ఈ భూమ్మీద ఏ రాజ్యమూ రాజులూ లేని కాలమది. సమస్త ప్రకృతి వనరుల మీద శ్రమించే మనుషులకే సర్వహక్కులు. నాడు ఆస్తులు కూడబెట్టుకోవాలన్న ఆశలేదు. రేపటి కోసం ఇవాల్టి కాలాన్ని వెచ్చించాలన్న ఆలోచనే లేదు. నీ...నా అనే భావనేలేని రోజులవి. మనుషులందరూ జీవితం మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు సమిష్టిగా పాటుపడ్డారు. నిప్పుని కనిపెట్టినవాడు దానిమీద పేటెంట్ హక్కుని అడగలేదు. దుక్కిదున్నిన వాళ్ళు నాగలి కర్రు మీద తమ పేరే ఉండాలని కోరలేదు. రాజ్యమే లేదు కాబట్టి రాజ్యం వీరభోజ్యం అనే మాటలకు అసలు తావే లేదు. ఇది చరిత్ర చెపుతున్న సత్యం. కానీ కాలం గడుస్తున్నకొద్దీ సౌకర్యాలు, సౌలభ్యాలతో పాటు సంపద కూడా పెరిగి ఆస్తులు ఏర్పడ్డాయి. ఆపైన వాటిమీద హక్కుదారులు పుట్టుకొచ్చారు. దీనినే "బలవంతులు దుర్బలజాతిని బానిసలను కావించారు" అని ఎత్తిచూపాడు శ్రీశ్రీ. అది మొదలు మానవ సమాజంలో ఆనందమే లేకుండా పోయింది.



ఇంతకీ ఆనందమంటే ఏమిటీ? ఇది తెలియకుండా మనం ఆనందాన్ని పొందలేం. ఇక్కడే మనకు ఒకటో శతాబ్దానికి చెందిన ప్రఖ్యాత తత్వవేత్త సెనెకా గుర్తుకొస్తాడు. నిజమైన ఆనందం అంటే భవిష్యత్తు గురించి బెంగ లేకుండా వర్తమానంలో హాయిగా ఉండటం అంటాడు ఆయన. కానీ మనుషులు అలా ఉండలేకపోవడమే నేటి విషాదం. ఎందుకంటే మన శతాబ్దాల పరిణామక్రమంలో ఎన్నడూ ఎరుగనంత అనిశ్చితితో కూడిన కాలమిది. ఈ ఇరవయ్యొకటో శతాబ్దంలో మానవజీవితం మరింత సంక్లిష్టమైంది. ప్రపంచ మానవాళిలో ఏ పూటకు ఆ పూట వెతుక్కోవాల్సిన అసంఖ్యాకులైన పేదలే కాదు, అన్నీ సమకూరిన అపర కుబేరులు కూడా భవిష్యత్తు గురించి యోచిస్తూ వర్తమానాన్ని ఆనందాలకు దూరం చేసుకుంటున్నారు. రేపటిని గురించిన బెంగతో తీవ్రమైన ఒత్తిడితో శాంతిలేని జీవితాలను గడుపుతున్నారు.

పాలకులు కూడా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కుటిల నిర్ణయాలు, కుట్రపూరిత వ్యవహారాలతో గడపడం తెలిసిందే. ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టినవారు తాము చేయాలనుకున్న పనులు చేయాలి. కానీ అందుకు భిన్నంగా మరో అయిదేండ్ల తర్వాత కూడా అధికారంలోకి రావడమెలా అనే ఆలోచనలు చేసే కృతకమైన రాజకీయ వ్యవస్థను సాగిస్తున్నారు. పదవుల్లోకి వచ్చి ఆ పదవులు నిలుపుకోడం, తిరిగి ఆ పదవుల్లో కొనసాగడం కోసం సంపాయించుకోవడమే పనిగా బతికేవారు ప్రజలకు ఏం మేలు చేస్తారు. అదలా వుంచితే ఇప్పుడు సామాన్యులు, సంపన్నులు, పాలకులు అందరూ నిరంతర అభద్రతలో సతమతమవుతున్నారు. కొందరిది న్యాయమైన ఆశ, ఇంకొందరిది స్వార్థపూరితమైన దురాశ, మరికొందరిది అవాంఛనీయమైన అధికారవాంఛ. ఇలాంటి సమాజంలో సంతోషమెలా ఉంటుందీ ఎందుకుంటుందీ? కనుకనే ఇక్కడ బాల్యం, కౌమారం, యవ్వనం సైతం సంక్షుభితమైపోయింది.

ఈ దురవస్థ గురించే సెనెకా చెప్పాడు. ఎప్పుడయితే రానున్న రోజులు ఎలా ఉంటాయోనని భీతిల్లుతారో అప్పుడు వర్తమానంలో హాయిగా ఉండలేరు. హాయిగా ఉండటం తెలియకపోతే ఆనందంగా జీవించడమూ తెలియదు. మన చుట్టూరా సమస్యలు, సవాళ్ళు, సంక్లిష్టతలు ఎన్నో. ఇప్పుడు వీటిని ఛేదించడమెలాగో తెలుసుకోవాలి. ఆనందమయమైన మరోప్రపంచ నిర్మాణానికి మార్గాలు అన్వేషించాలి. ఆ మార్గంలో ప్రయాణిస్తూనే మన చుట్టూ జరిగే అనేక చిన్నచిన్న విషయాలు కూడా గొప్ప ఆనందాన్ని ఇస్తాయని గమనించాలి. వాటిని అనుభవంలోకి తీసుకుని అనుభూతి చెందాలి. ఉదాహరణకు సూర్యోదయం, సూర్యాస్తమయం, వెన్నెల రాత్రులు, నదీ ప్రవాహాల వంటి ప్రకృతి సోయగాలు మనల్ని పరవశానికి లోనుచేస్తాయి. వాటిని ఆస్వాదించగలగాలి. అన్నిటికీ మించి మనిషి సంఘజీవి. కనుక సాటి మనుషుల్ని ప్రేమించడంలో గొప్ప ఆనందముంటుందన్న సామాజిక జీవన సూత్రం సదా ఎరుకలో ఉండాలి. మనుషులంతా ఒక్కటేననే మానవీయత హృదయంలో నిండి ఉండాలి.

కానీ ఈ వ్యవస్థ అలా ఉండనీయదు. మార్కెట్ మనుషుల్ని మాయ చేస్తుంటుంది. మతం మనుషుల్ని విడదీస్తుంది. రాజ్యం జీవించే హక్కుల్నే కూలదోస్తుంది. ఇప్పుడీ మూడూ జమిలిగా ఈ దేశ మౌలిక స్వభావానికే ముప్పు తెస్తున్నాయి. మనిషిని కనిపించని సంకెళ్లలో బంధించే కుట్రలు చేస్తున్నాయి. వీటిని ఛేదించడం ద్వారా మాత్రమే మనల్ని మనం కాపాడుకోగలం. అందుకే పై పాటలో చెప్పినట్టు... "అందరికోసం ఒక్కడు నిలిచి, ఒక్కని కోసం అందరు కలిసి" అన్నట్టుగా పోరాడితే మంచిరోజులు అసాధ్యమేమీ కాదు.

విశాఖ ఉక్కుతో కేంద్రం పరిహాసం

ఈ వారం మొత్తం తెలుగు రాష్ట్రాలను రెండు వివాదాలు కుదిపేశాయి. అందులోఒకటి పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణను అడ్డుకోవడం. రెండవది ఇరు రాష్ట్రాల ప్రభుత్వాధినేతలు లేదా పాలకపార్టీలూ మొదలెట్టిన వృథా వివాదాన్ని ఆపడం. ఇందులో మొదటిది ఇరు రాష్ట్రాల సుహృద్భావానికి ఉమ్మడి వారసత్వానికి ప్రతీకగా నిలిస్తే, రెండవది రాజకీయ పార్టీల సంకుచితత్వానికి అవాంచనీయ వ్యూహాలకు అద్దం పట్టింది. వాస్తవానికి మొదటి సమస్యపై కూడా రెండో సమస్య తరహాలోనే స్పందనలు రాకపోలేదు. కాని ఇరు రాష్ట్రాలకు శూన్యహస్తమే చూపిస్తున్న మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు విషయంలోనూ క్రూర పరిహాసమే చేసింది. ఈ స్వల్ప వ్యవధిలోనే ఇరు రాష్ట్రాలనూ పాలిస్తున్న గతంలో పాలించిన పెద్ద పార్టీలకు మర్చిపోలేని పాఠాలు నేర్పించి తన ఆధిక్యతనూ ఏకపక్షబాధ్యతా రాహిత్యాన్ని తనే వెల్లడించుకుంది.



తెలకపల్లి రవి

ఆగిన గత ప్రయత్నాలు

2021అక్టోబరు ప్రాంతంలో కేంద్రం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ లేదా రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్‌ను వందశాతం ప్రయివేటీకరించాలని నిర్ణయించింది. దీన్ని ఎవరికి ఎంతకు కట్టబెడతారనేదానిపైనా చాలా కథనాలు వచ్చాయి. ఇప్పుడు పూర్తిగా భ్రష్టుపట్టిన అదానీ సామ్రాజ్యంలో ఉక్కు ఫ్యాక్టరీని కలిపేస్తారనే వార్తలు వచ్చాయి. ఇంకా దక్షిణ కొరియా కంపెనీ ఫోస్కో, టాటా వంటి పేర్లన్నీ కూడా వినిపించాయి. 1966లో తెలుగు ప్రజల పోరాటాలు కమ్యూనిస్టు ఎంఎల్ఏల రాజీనామాలు, యువత ప్రాణార్పణలతో ఆవిర్భవించింది. 'విశాఖ ఉక్కు ఆంధ్రులహక్కు' అనేది నాడు మార్మోగిన నినాదం. ఇందుకోసం తాము కూడా పోరాడామని తెలంగాణ ప్రభుత్వం అంటున్న మాట కూడా నిజమే. దానికి భూమిని సమకూర్చడం కోసం వేలమంది నిర్వాసితులయ్యారు. ఇప్పటికీ వారిలో అనేకులకు సరైన పరిహారం దొరికింది లేదు. ఆ ఫ్యాక్టరీని ప్రారంభించడానికి చాలాకాలం పట్టినా ప్రజలు ఓపికగా నిరీక్షించారు. దాన్ని జయప్రదంగా నడిపించడంలో కార్మిక వర్గం ముఖ్యపాత్ర వహించింది. అనేక త్యాగాలు చేసింది. అనతి కాలంలోనే విశాఖ ఉక్కు ప్రపంచ చిత్రపటంలో చోటు సంపాదించగలిగింది. పెట్టిన పెట్టుబడికి మించిలాభాలు అందించింది. అయితే దాని పురోగమనానికి చేయి కలపకపోగా కేంద్రం సైంధవ పాత్ర పోషించింది. సుదీర్ఘ సముద్ర తీరం, నిపుణులైన కార్మిక ఉద్యోగ అధికార బృందంతో మంచి విజయాలు సాధించే ఈ ఫ్యాక్టరీకి ఇనుప గనులు కేటాయించకుండా తొండి చేసింది. దశాబ్దాల పాటు ఇదే పరిస్థితి కొనసాగుతున్నా రాష్ట్రంలో పాలకపార్టీలేవీ కేంద్రంలో తాము ఉన్నప్పుడు కూడా మార్పుతెచ్చింది లేదు, పైగా ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణ సంకేతాలివ్వడం, కార్మిక సంఘాల నిరసనతో వెనక్కు తగ్గడం జరుగుతూ వచ్చింది.

మోడీ సర్కారు ఏకపక్ష దాడి

నరేంద్రమోడీ అధికరంలోకి వచ్చాక పెట్టుబడుల ఉపసంహరణ అనే ప్రక్రియను పెద్ద ఆర్భాటంగా సాగించడం, అదానీ వంటి ఆశ్రిత పెట్టుబడిదారులకు కట్టపెట్టడం నిత్యకృత్యమైంది. అయినా మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడే విశాఖకు ఎసరుపెట్టే చర్యలు తీసుకున్న కేంద్రం మలి దఫా గద్దె నెక్కాక నేరుగా దాడితీవ్రం చేసింది. వందశాతం ప్రయివేటీకరణ చేయనున్నట్టు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. వాజ్‌పేయి హయాంలోనే ఇలాంటి ప్రతిపాదన వస్తే తాము అడ్డుకున్నామని చంద్రబాబునాయుడు తరచూ చెబుతుంటారు. కానీ మోడీ ప్రభుత్వంలో దీర్ఘకాలం పాటు భాగస్వామిగా ఉన్న ఆ పార్టీ నేతలు ఈ విషయమై సంకేతాలు వస్తున్నా నిరోధించే తీవ్ర ప్రయత్నమేదీ చేయలేదు. ఇప్పుడున్న వైసీపీ జగన్ ప్రభుత్వం కూడా ముందస్తుగా అడ్డుకోకపోగా ప్రకటన వచ్చాక కూడా నీళ్ళు నములుతూ కూచుంది. ప్రయివేటీకరణ తరహాలో వాటాలు విడుదల చేయాలని, భూములు అమ్మి అప్పులు కట్టాలనీ ముఖ్యమంత్రి మొదట్లోనే విడ్డూరమైన ప్రతిపాదనలతో లేఖ రాశారు. మరోవైపున కార్మిక సంఘాలు, వామపక్షాలు నిశితంగా వ్యతిరేకించడమే గాక సమరశీల పోరాటం మొదలెట్టాయి. ఆ దశలో విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి తాము గట్టిగా మాట్లాడతామంటూ వారితో నమ్మబలికారు గాని ఆ దిశలో జరిగింది శూన్యం. టీడీపీ, వైసీపీ ఒకరినొకరు విమర్శించుకోవడమే తప్ప కేంద్రంపై ఏకోన్ముఖ పోరాటానికి సిద్ధం కాలేదు. బీజేపీ ఏపీ నాయకులు రకరకాల మాటలతో గందరగోళం పెంచడమేగాక ప్రయివేటీకరణ వల్ల ఉద్యోగాలకేమీ ముప్పు రాదని సమర్థన ఎత్తుకున్నారు. రామతీర్థం వంటి మతపరమైన అంశాలతో దృష్టిమళ్లించే ప్రయత్నం చేశారు. బీజేపీ మిత్రపక్షమైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కేంద్రంతో మాట్లాడుతున్నానంటూనే రాష్ట్రానిదే తప్పని వింతవాదన తెచ్చారు. అఖిలపక్షాన్ని తీసుకువెళ్లడానికి జగన్ సిద్ధం కాకపోవడం వల్లనే ఇదంతా జరిగిందన్నారు. ఈ విధంగా మూడు పార్టీలు అవకాశవాద రాజకీయాలు అనుసరించడం బీజేపీకి కొమ్ములు తెచ్చింది. కార్మిక సంఘాలు మాత్రం ఎవరి విధానం ఎలావున్నా అందరినీ కలుపుకొని లక్ష్యం సాధించడమే తమ మార్గమంటూ అందరికీ సహకారం అందించారు. మరోవంకన ఫ్యాక్టరీ స్థాపనకు దారితీసిన పరిస్థితులు మొదటి నుంచి కేంద్రం సాగించిన నయవంచన, లెక్కల టక్కుటమారం బహిర్గతం చేయడం ద్వారా గొప్ప సైద్ధాంతిక పోరాటం కూడా చేశాయి. స్వంత ప్రత్యేక గనులు (క్యాప్టివ్ మైన్స్) కేటాయించకపోవడం వెనక గల దుస్తంత్రం ఏమిటో, నష్టాలు ఎందుకువచ్చాయో తెలియజెప్పాయి. ఈ చర్చ మొదలైన తర్వాత కూడా జరిగిన గనుల కేటాయింపు సమయంలో ఒరిస్సాలోని గనుల కోసం ఒత్తిడి తెచ్చాయి. విశాఖ యాజమాన్యం కూడా వేలంపాటలో పాల్గొంది. కాని కేంద్రం కావాలని ప్రయివేటు కంపెనీలకే ప్రాధాన్యత నిచ్చింది. విశాఖ ఉక్కు అభ్యర్థనను పట్టించుకోలేదు.

మోడీ మొండిచేయి!

కార్మిక సంఘాల పోరాటం తీవ్రమైన కొద్ది తమ నిర్ణయంలో మార్పులేదని చెప్పడం పనిగా పెట్టుకుంది. ఇందుకోసం లీగల్, అసెస్‌మెంట్, బిడ్డింగ్ కమిటీలను ఏర్పాటు చేసింది. మొదట్లో అదానీ, దక్షిణ కొరియాకు చెందిన పోస్కో, టాటా వంటి కంపెనీలు తీసుకోవచ్చనే కథలు వినిపించాయి. వ్యూహాత్మకంగానే టాటాల పేరు తెచ్చినట్టు కూడా చెప్పారు. కొద్ది మాసాల కిందట ప్రధాని మోడీ విశాఖ

విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం ఇరు రాష్ట్రాల ప్రజల బలీయమైన ఆకాంక్షకు బీఆర్ఎస్ ప్రభుత్వం చొరవతీసుకోవడం ఆహ్వానించదగిందే. ఇలాంటి సమయంలో తెలంగాణ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు వాటిపై ఏపీ మంత్రుల ప్రతిసవాళ్లు వివాదానికి దారితీయడం దురదృష్టకరం. ఎనిమిదేండ్ల కిందటే విడిపోయి ఇంకా విభజన సమస్యలు కూడా పరిష్కారం గాని రెండు తెలుగు రాష్ట్రాలు పరస్పర వ్యతిరేక భావాలకు ఆస్కారం ఇవ్వడం సరైంది కాదు. బీఆర్ఎస్ వైసీపీలు పార్టీలుగా వాదించుకోవచ్చు గాని సోదర రాష్ట్రాలుగా సవాళ్లు ప్రతిసవాళ్లతో రెచ్చగొట్టుకోవడం ఉభయులకూ శ్రేయస్కరం కాదు.

వచ్చినప్పుడు పాల్గొన్న బహిరంగసభ వేదికపై ముఖ్యమంత్రి జగన్ మొక్కుబడిగా విశాఖ ఉక్కు ప్రస్తావన తెచ్చారే గాని గట్టిగా మాట్లాడింది లేదు. ఆయన స్పందన అంతకన్నా లేదు. అప్పుడే ప్రధానితో స్వల్ప సమావేశం జరిపిన పవన్‌కళ్యాణ్ కూడా మంచిరోజులు వస్తాయని చెప్పడం తప్ప దీనిపై సాధించింది లేదు. కాకపోతే ఈ లోగా అదానీ బండారం



బయటపడిపోయింది. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి గనక కొంతకాలం కొత్త ఎత్తులతో కాలక్షేపం చేయొచ్చని బీజేపీ వర్గాలు వెల్లడించాయి.

బిడ్ల ప్రహసనం, గడువు పెంపు

మొదటినుంచి ఈ ప్రయివేటీకరణను గట్టిగా వ్యతిరేకిస్తున్న కేసీఆర్ ఈ దశలో రంగంలోకి దిగి అమ్మకమే జరిగేట్టయితే తాము కూడా వేలంలో పాల్గొని కొనుగోలు చేస్తామనడంతో కొత్త వివాదం మొదలైంది. తెలంగాణ సర్కారు చూపిన పాటి తెగువ కూడా జగన్ ఎందుకు చూపడం లేదనే ప్రశ్న వచ్చింది. అత్యుత్సాహ వంతులైన వైసీపీ మంత్రులు బీఆర్ఎస్‌పై దాడి చేసేవరకూ వెళ్లారు. అయితే అక్కడ అమ్మకమే లేదని ఆసక్తి వ్యక్తీకరణ పేరిట వర్కింగ్ పెట్టుబడిని మాత్రమే ఆహ్వానిస్తున్నారని ఏపీ సర్కారు సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సమర్థించారు. తాము విశాఖ ఉక్కు కొనుగోలుచేయడం కోసమని గాక అక్కడ పరిస్థితిని అవకాశాలను అధ్యయనం చేయడం కోసం అధికారుల బృందాన్ని పంపుతామని కేటీఆర్ ప్రకటించారు. ఇది విశాఖ ఉక్కుపై జగన్ ప్రభుత్వ స్పందనా రాహిత్యానికి సవాలేనని అందరూ భావించారు. కార్మిక సంఘాలూ ఆహ్వానించాయి. ఈ దశలో సందర్శనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి పగన్ సింగ్ కులస్తే తాము ఇప్పుడు ప్రయివేటీకరణ కోసం గాక నిర్వహణ సామర్థ్యం పెంచే పెట్టుబడికోసమే ప్రయత్నిస్తున్నామని సన్నాయి నొక్కులు నొక్కారు. దీన్నిబట్టి తమవల్లనే కేంద్రం వెనక్కు తగ్గిందని ఇది తెలంగాణ దెబ్బ అని కేటీఆర్‌తో సహా బీఆర్ఎస్ నాయకులు నిన్న మధ్యాహ్నానికి హడావుడి మొదలెట్టారు. ఉక్కు ఫ్యాక్టరీ కార్మిక సంఘాలు అంతగా తొందరపడకపోగా సాయంత్రం సమావేశంలో అదే కేంద్ర మంత్రిని స్పష్టత కోసం నిలదీశారు. దాంతో తానేమీ చెప్పలేనని ఆయన గొంతుమార్చారు. ప్రజాశక్తిలో నిన్న ఉదయమే 'కేంద్రం వంచన' అంటూ పతాకశీర్షిక వచ్చింది. దాంతో సూటిగా తాము ప్రయివేటీకరణకే కట్టుబడి ఉన్నట్టు కేంద్రం మొండివైఖరిని పునరుద్ఘాటించింది. దాంతో ఒక ప్రహసనం ముగిసింది. ఈరోజు తెలంగాణ లేదా సింగరేణి తరఫున బిడ్ దాఖలు కాలేదని సమాచారం. ఆ గడువును మరో మూడు రోజులు పొడగించినట్టు చెబుతున్నారు. విశాఖనుంచి మళ్లీ లోక్‌సభకు పోటీ చేస్తానని ప్రకటించిన సీబీఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ కూడా బిడ్ వేసి క్రౌడ్‌ఫండింగ్‌తో ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకోవచ్చని చెబుతున్నారు. ఇవేవీ కూడా సమస్యకు అసలైన పరిష్కారాలు కావు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాల చొరవతో మరో సమైక్య ఉద్యమం జరిపి దాన్ని ప్రభుత్వరంగంలోనే కొనసాగించేలా కేంద్రం మెడవంచాల్సిందే. అందుకు భిన్నంగా ఏపీ ప్రాంతీయ పార్టీలు తమ మెడలు వంచి మోడీకి వంతపాడుతుండటం దారుణం. 20వ తేదీ తర్వాత కూడా ఈ పరిస్థితిలో మార్పు ఆశించలేం. పైగా విశాఖ ఉక్కు సమర్థత పెంచడానికి వర్కింగ్ పెట్టుబడి సమకూర్చడం మరింత పటిష్టం చేసి ప్రయివేటు కార్పొరేట్‌కు కట్టబెట్టే కుట్రమాత్రమే.

వివాదాలు హానికరం

విశాఖ ఉక్కు అమ్మకంలో సాంకేతికంగా తెలంగాణ సర్కారు లేదా సింగరేణి వారు పాల్గొనవచ్చునా, నిబంధనల మేరకు అందుకు కేంద్రం అనుమతినిస్తుందా అనేది ఇంకా అస్పష్టమే. అందుకు ఆటంకం కలిగించే నిబంధనలు కొన్ని ఉన్నాయి. అయితే విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం ఇరు రాష్ట్రాల ప్రజల బలీయమైన ఆకాంక్షకు బీఆర్ఎస్ ప్రభుత్వం చొరవతీసుకోవడం ఆహ్వానించదగిందే. ఇలాంటి సమయంలో తెలంగాణ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు వాటిపై ఏపీ మంత్రుల ప్రతిసవాళ్లు వివాదానికి దారితీయడం దురదృష్టకరం. ఎనిమిదేండ్ల కిందటే విడిపోయి ఇంకా విభజన సమస్యలు కూడా పరిష్కారం గాని రెండు తెలుగు రాష్ట్రాలు పరస్పర వ్యతిరేక భావాలకు ఆస్కారం ఇవ్వడం సరైంది కాదు. బీఆర్ఎస్ వైసీపీలు పార్టీలుగా వాదించుకోవచ్చు గాని సోదర రాష్ట్రాలుగా సవాళ్లు ప్రతిసవాళ్లతో రెచ్చగొట్టుకోవడం ఉభయులకూ శ్రేయస్కరం కాదు. ఇప్పుడు బీఆర్ఎస్‌గామారిన టీఆర్ఎస్ జాతీయ పాత్ర పోషించడానిక సిద్ధమవుతున్న సంగతి కూడా గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. ఏపీ మంత్రులైనా సమస్యను జటిలం చేసే వ్యాఖ్యలు చేయడం సరికాదు. ఉభయత్రా సంయమనం ఇక్కడ కీలకం. తమ తమ పథకాలను ఎవరైనాకీర్తించుకోవచ్చు గాని అంతిమ తీర్పులు ప్రజలేనని గుర్తుంచుకోవాలి.

కొద్ది మాసాల కిందట ప్రధాని మోడీ విశాఖ వచ్చినప్పుడు పాల్గొన్న బహిరంగసభ వేదికపై ముఖ్యమంత్రి జగన్ మొక్కుబడిగా విశాఖ ఉక్కు ప్రస్తావన తెచ్చారే గాని గట్టిగా మాట్లాడింది లేదు. ఆయన స్పందన అంతకన్నా లేదు. అప్పుడే ప్రధానితో స్వల్ప సమావేశం జరిపిన పవన్‌కళ్యాణ్ కూడా మంచిరోజులు వస్తాయని చెప్పడం తప్ప దీనిపై సాధించింది లేదు. కాకపోతే ఈ లోగా అదానీ బండారం బయటపడిపోయింది. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి గనక కొంతకాలం కొత్త ఎత్తులతో కాలక్షేపం చేయొచ్చని బీజేపీ వర్గాలు వెల్లడించాయి.

రిపోర్టర్స్ డైరీ

మల్లారెడ్డా... మజాకా..!

'నవ్వటం ఓ యోగం... నవ్వించటం ఓ భోగం... నవ్వలేకపోవటం ఓ రోగం...' అన్నారో ప్రముఖ సినీ దర్శకులు. నిజమే మరి... సర్వ రోగ నివారిణి జిందా తిలిస్మాత్ లాగా ఆరోగ్యకరమైన నవ్వు ద్వారా అనేక రుగ్మతల నుంచి దూరం కావచ్చంటున్నారు వైద్య నిపుణులు. ఆ కోవలోనే సమయం, సందర్భం ఏదైనా జనాన్ని నవ్వించటమే పనిగా పెట్టుకున్నారు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి. అది ప్రెస్‌మీట్ అయినా... బహిరంగ సభ అయినా... కాలేజీ విద్యార్థుల వేదికైనా... ఆఖరికి అసెంబ్లీ అయినా.... తనదైన శైలిలో నవ్వుల పువ్వులు పూయించటం ఆయనకు ఆనవాయితీగా మారింది. మల్లన్న జోకులకు, పంచ్‌లకు జనం ఎంతగా ఘొల్లుమంటున్నారంటే ఎప్పుడూ అధికారిక కార్యక్రమాల్లో బిజీగా ఉంటూ... సీరియస్‌నెస్ పాటించే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సైతం పొట్ట చెక్కలయ్యేలా నవ్వుతూ ఎంజాయ్ చేస్తున్నంతగా. విక్టరీ వెంకటేశ్ నటించిన బ్లాక్ బాస్టర్ గణేష్ సినిమాలో విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు ఒక సీన్‌లో 'తమ్మీ ముష్టోళ్లతో కలిసి తిన్న, కుష్టోళ్లలో కలిసి పడుకున్న... నేను పైకి రానీకి చానా కష్టం పడ్డ తమ్మీ... జర నా పేపర్లు నాకియ్యరాదే...ఎందుకంటే నే బతకాలె తమ్మీ...' అనే డైలాగుకు తన అద్భుత మైన నటనను జోడించి, సన్నివేశాన్ని రక్తి కట్టించారు. అచ్చం అదే తరహాలో...'నేను పాలమ్మిన.. పూలమ్మిన... కాలేజీలు పెట్టించిన, ఆస్పత్రులు కట్టించిన... సానా కష్టపడి పైకొచ్చిన, నన్ను జూసి నేర్చుకోండ్రి బయ్...' అంటూ మంత్రి మల్లన్న పటాసుల్లాగా పేలుస్తున్న జోకులు ఇటు టీవీల్లోనూ, అటు యూ ట్యూబుల్లోనూ వైరలవుతున్నాయి. తాజాగా హైదరాబాద్ శివారు జవహర్‌నగర్‌లో మంత్రి కేటీఆర్ సైతం మల్లారెడ్డి డైలాగుల్ని చెప్పి...సభికులతో చప్పట్లు కొట్టించారు. అందుకే... మల్లారెడ్డా... మజాకా... - బి.వి.యన్.పద్మరాజు

గుర్తింపు...

'వీలైతే క్షమించు... లేదంటే మన్నించు... కానీ నేనున్నానని గుర్తించు అత్తా...' అత్తారింటికి దారేది సినిమా క్లైమాక్స్‌లో పవర్ స్టార్ పవన్‌కళ్యాణ్ వదిలిన ఈ డైలాగ్ ఎంత పాపులరో అందరికీ తెలిసిందే. ఇప్పుడు మన రాష్ట్రంలోని ఫొటో జర్నలిస్టులు సైతం ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఇదే రకమైన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గతంలో కోట్ల, ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్, కిరణ్‌కుమార్‌రెడ్డిలు సీఎంలుగా ఉన్నప్పుడు ప్రతీ కార్యక్రమానికి అన్ని పత్రికల నుంచి ఫొటో జర్నలిస్టులను ఆహ్వానించి... ఫొటోలు తీయించుకునేవారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పద్దును ప్రతిపాదిం చేటప్పుడు, ప్రతిపక్షాలు వాకౌట్ చేసిన సందర్భాల్లోనూ ఫొటో జర్నలిస్టులకు సముచిత ప్రాధాన్యతనిచ్చి ఆయా కార్యక్రమాలను కవర్ చేయించుకునేవారు. ఆ క్రమంలో వారు తమదైన యాంగిల్‌లో, విభిన్న రీతిలో ఫొటోలు తీసేందుకు పోటీలు పడేవారు. తెల్లారి పేపర్లలో తాము తీసిన ఫొటో సృజనాత్మకంగా ఉందా..? లేదా..? అనే విషయాన్ని ఇతర పత్రికల్లో అచ్చయిన ఫొటోలతో సరి పోల్చుకుని మురిసి పోయేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవటంతో సొంత రాష్ట్రంలో ప్రభుత్వం మమ్మల్ని చిన్న చూపు చూస్తోంది... మా 'ఆత్మగౌరవం' దెబ్బ తింటోందని వాపోతున్నారు ఫొటో జర్నలిస్టులు. తాజాగా ఎల్బీ స్టేడియంలో ఇఫ్తార్ విందుకు, అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానించక పోవటంతో ఓ సీనియర్ ఫొటో పాత్రికేయుడు ఆవేదన వ్యక్తం చేసిన తీరిది... - కేఎస్ హరి

'నవ్వితే నాకేంటి సిగ్గు'

చిన్నప్పుడు పదవ తరగతి పరీక్ష రాసేటప్పుడు డిబార్ అనే పదాన్ని విన్నాం. డిబార్ అంటే విద్యార్థులకు హడల్. అందుకే నకిలీటీలు (మాస్ కాపీయింగ్) ఎంతో చాకచక్యంగా తీసుకెళ్లి, భయం భయంగా రాసేవారు. నకిలీటీలు తీసుకెళ్లాలంటే, పాకిస్తాన్ బార్డర్ దాటడానికి ఎంత కుస్తీ పడతారో, పరీక్ష హాల్‌లోకి నఖ చిటీలు తీసుకెళ్లేందుకు అంతగా ఆలోచించాల్సి వస్తుంది. ఇన్విజిలేటర్ చెక్ చేయడానికి కూడా భయపడే చోట కూడా చిటీలు పెట్టుకుని పోవాల్సి వచ్చేది. తలబద్దలు కొట్టుకుని ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నా... దురదృష్టం వెంటాడి స్క్వాడ్‌కు దొరికామా? ఇక అంతే సంగతులు. నఖ చిటీలు రాస్తుంటే దొరికితే అప్పటి పరిస్థితిని బట్టి స్క్వాడ్ డిబార్ చేసే వారు. దాంతో ఇజ్జత్ పోయినంత పని అయ్యేది. తల్లిదండ్రులు కూడా ఎంతో బాధపడేవారు. నఖ చిటీలు రాసి విద్యార్థులు డిబార్ అయితే... ప్రస్తుతం పదవ తరగతి పేపర్ లీకులు చేసి ఏకంగా రాజకీయ నాయకులు అరెస్టులవుతున్నారు. పేపర్ లీకులు చేయడం ద్వారా ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే తపన తప్ప... దీంతో లక్షలాది మంది విద్యార్థులు బాధపడుతారనేది వారికి అప్రస్తుతం. పేపర్ లీకుల విషయంలో అరెస్టైయి, జైలుకు పోయినప్పటికి పశ్చాత్తాపం లేదు. జైలు నుంచి బయటకు వస్తున్న క్రమంలో గర్వంగా ఫీలవుతున్నారు. రాజకీయ నాయకుల కంటే విద్యార్థులే ఎంతో నయం. ఎందుకంటే డిబారైతే వారు సిగ్గుపడతారు. అరెస్టు ఊసలు లెక్కబెట్టినా, జైల్లో చిప్పకూడు తిన్నా సిగ్గు, ఎగ్గూ లేకుండా నవ్వుతూ అభివాదం చేస్తూ... 'నవ్వితే నాంకేటి సిగ్గు' అన్నట్టు ఫోజులు కొట్టారు. - గుడిగ రఘు

రాజ్యాంగమా వర్ధిల్లు

నజర్

స్వర్గలోకంలో దేవేంద్రుడు కొలువుదీరి ఉన్నాడు. అష్టదిక్పాలకులతో మంతనాలు సాగిస్తున్నాడు. పాలనా పద్ధతులపై సభలో తీవ్రమైన చర్చ జరుగుతున్నాయి. అకస్మాత్తుగా ఇంద్రుడు సింహాసనంపై నుండి లేచి నిలబడ్డాడు. చేతులు జోడించి సభాద్వారం వద్దకు వెళ్ళాడు. ద్వారం వద్ద అంబేద్కర్...

"మహానుభావా! మీ రాకకు కారణమేమి? రండి నా స్థానంలో ఆసీనులు కండి! మీ అధ్యయనానికేమీ భంగం కలుగలేదు కదా! "మా గురువు బృహస్పతుల వారే మీ జ్ఞాన సంపదను కొలవదగ్గ సూచికలు లేవని చెబుతుంటారు!" అన్నాడు దేవేంద్రుడు.

"మరేం లేదు దేవేంద్రా! నా పుట్టిన రోజు సందర్భంగా నా దేశానికి వెళ్ళిరావలెనని మనసు పరితపిస్తున్నది!" అన్నాడు అంబేద్కర్.

"ఆవశ్యం! మీ కోరిక తీర్చటం నా బాధ్యత! మీకు తోడుగా నేను వచ్చుటకు అనుమతివ్వగలరా?" అన్నాడు దేవేంద్రుడు.

అంబేద్కర్ నవ్వుతూ వద్దన్నట్టు తలూపాడు!

"అంబేద్కరా! మీకు తోడుగా వచ్చుటకు నాకైనా అనుమతించండి!" అంటూ వచ్చాడు నారదుడు.

సరేనన్నాడు అంబేద్కర్. ఇద్దరూ కలసి భారతదేశానికి వచ్చారు. ముందుగా ఈశాన్య రాష్ట్రాలను సందర్శిస్తూ ముందుకు సాగారు.

ఈశాన్య రాష్ట్రాలు, అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి అంబేద్కర్ ఆవేదన చెందాడు.

"ఈశాన్య రాష్ట్రాలను ప్రత్యేక శ్రద్ధతో చూడాలని నేను ఎంతో అభిలషించాను. కాని అదేం జరగలేదు!" అన్నాడు నారదుడితో.

నారదుడు మౌనంగా ముందుకు సాగాడు. ఢిల్లీకి చేరుకున్నారు. వర్తమాన పరిస్థితులను అంబేద్కర్‌కి వివరించాడు నారదుడు.

"ఏమిటిది? ప్రభుత్వరంగ సంస్థలను అమ్మవలసిన అవసరం ఏముంది?" ప్రశ్నించాడు అంబేద్కర్.

"బడ్జెట్‌లో నిధులు సమీకరించుకునుటకు ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతున్నారు!" అన్నాడు నారదుడు.

"లక్షల కోట్లు సమీకరించుకోగలిగిన సహజ వనరులు ఉన్న దేశంలో కేవలం వేల కోట్ల రూపాయల కోసం ప్రభుత్వరంగ సంస్థలు అమ్ముకుంటారా ఎవరైనా?" అన్నాడు.

"ఇంకెక్కడి సహజవనరులు స్వామీ; ఖనిజాలు, బొగ్గు, వజ్రాలు, అడవులు, ఆఖరికి మంచినీళ్ళు కూడా మిగలకుండా ఆదాని గుత్తసొత్తుగా మారిపోతున్నాయి!" అన్నాడు.

"సహజవనరులు ఈ జాతి సంపద! దానిపై ఈ దేశ ప్రజలకు మాత్రమే అధికారం ఉంటుంది! అదానీ ఎవరు? అతనికేం హక్కు ఉన్నది?" అన్నాడు అంబేద్కర్ ఆగ్రహంగా.

నారదుడు ఉలిక్కిపడ్డాడు! భయంగా అటూ, ఇటూ చూశాడు.

"ఎందుకు భయపడుతున్నావు!" ఆశ్చర్యంగా అడిగాడు అంబేద్కర్.

"ఈ దేశంలో గాంధీనీ, నెహ్రూను, నిన్ను ఎవరైనా ఏమైనా అనొచ్చు! అవమానించుతారు కూడా! కాని అదానీని ఒక్కమాట కూడా అనకూడదు! అన్నారో దాని ఫలితం అనుభవిస్తారు! ఈ దేశ ప్రతిపక్ష నాయకుడైన రాహుల్‌గాంధీ, అదానీ ఆస్తులపై చర్చ జరగాలని అన్నందుకే ఆయన్ను ఎన్నికల్లో పాల్గొనకుండా చేస్తున్నారు" అన్నాడు నారదుడు.

"ఏమిటీ దౌర్భాగ్యం! ప్రతిపక్ష నాయకుడికే భావప్రకటనా స్వేచ్ఛ లేకుండా పోయిందా? ఇక మనమెందుకిక్కడ? పద పోదాం" అన్నాడు అంబేద్కర్.

నారదుడు దారితీశాడు. తోవలోని ప్రాంతాలు, రాష్ట్రాల విశేషాలు వివరిస్తున్నాడు. ఉత్తరప్రదేశ్ చేరుకున్నారు.

ఉత్తరప్రదేశ్ వివరాలు విని అంబేద్కర్ చలించిపోయాడు.

దేశంలో కెల్లా విద్య అట్టడుగు స్థానంలో ఉంది! దళితులపై దాడులను చూస్తుంటే, స్వాతంత్ర్యం కంటే ముందు స్థితి ఉన్నట్లు కన్పిస్తున్నది! దళితులపై దాడులు, అత్యాచారాలు చేసి వారికి సన్మానాలు చేసి సంస్కృతి ఇక్కడ నెలకొన్నది! ఇదేనా నేను ఆశించిన వ్యవస్థ! మనుషుల కన్నా జంతువులకే ఎక్కువ గౌరవం దక్కుతున్నది! మనుషుల ప్రాణాలకు విలువే లేదా! దళితులు పశువుల కన్నా హీనమా? ఇక్కడ ప్రజాస్వామ్యమున్నదా?" అంటూ ఆవేదన చెందాడు అంబేద్కర్.

"మీరన్నది నిజమే! నాగరిక సమాజంలో ముందుగా మనుషులకు హక్కులుండాలి. ఆ తర్వాత జంతువులకు, పక్షులకు ఉండవచ్చు. కాని మనుషులకున్న హక్కులను రద్దుచేసి, జంతువులకు హక్కులు కల్పించటం ఇక్కడే చూస్తున్నాము" అన్నాడు నారదుడు.

"ప్రజాస్వామ్యానికి, అణగారిన వర్గాలకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ.. రాజ్యాంగంలో అనేక ఆర్టికల్స్‌ను, సెక్షన్లను పొందుపర్చాను. పరిపాలన సమున్నతంగా జరగటానికి, పార్లమెంటు, ఎన్నికల కమిషన్, జ్యుడిషియరీ, సిబిఐ, ఈడి, కాగ్ లాంటి వ్యవస్థలకు రూపకల్పన చేశాను. ఈ వ్యవస్థలన్నీ సమన్వయంతో పనిచేయటానికి అవసరమైన విధి విధానాలు రూపొందించాను" అన్నాడు అంబేద్కర్.



"నా విగ్రహాల ద్వారా ప్రజలు స్ఫూర్తి పొందితే చాలదు. పాలకులు నా రాజ్యాంగం ద్వారా స్ఫూర్తి పొందాలి. రాజ్యాంగంలో ఆర్టికల్ 19 ద్వారా భావ ప్రకటనా స్వేచ్ఛను, యూనియన్లు పెట్టుకునే హక్కును కల్పించాను. కాని తెలంగాణలో గత మూడేండ్లుగా ఆర్టీసీ కార్మికులు యూనియన్లు లేకుండా నియంతృత్వపు ఉక్కుపాదాల కింద నలిగిపోతున్నారు! దీన్ని ఏవిధంగా చూస్తావు! నారదా?" ఆవేదనగా ప్రశ్నించాడు అంబేద్కర్.

"అయ్యా! మీరు ఎంతో ముందు చూపుతో ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారు. కాని ఆ వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయి! రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీయటానికి సిబిఐ, ఈడి లాంటివి ఆయుధాలుగా వాడుకుంటున్నారు. కాగ్ నివేదికలు పార్లమెంటులో ప్రవేశపెట్టడమే మానేశారు! బడ్జెట్ మీద కూడా చర్చలు లేవు!" అన్నాడు నారదుడు.

చర్చలు చేయకుండా బడ్జెట్ ఆమోదించటం ఏమిటి? ఇది రాజు గారి పరిపాలనా? ఆధునిక ప్రజాస్వామ్యం లో ఇది ఎంత మాత్రం సహించరానిది!" అన్నాడు అంబేద్కర్.

"మీరిలా ప్రజాస్వామ్యం అంటున్నారనే, మీరు రాసిన రాజ్యాంగాన్ని కాదని మనుస్మృతే మా రాజ్యాంగం అంటున్నారు కొందరు!"

"ప్రజాస్వామ్య కాలంలో మనుస్మృతి అమలు చేస్తారా? ఆ మనుస్మృతిని నేనెప్పుడో తగలపెట్టాను కదా!" అన్నాడు అంబేద్కర్ నవ్వుతూ.

"అయ్యో! స్వామీ! మీరు తగలబెట్టిన దానినే తలకెత్తుకుంటున్న ఉన్మాదుల సంఖ్య పెరుగుతున్నది!" అన్నాడు నారదుడు.

అంబేద్కర్ ఆలోచిస్తూ ముందుకు సాగాడు. కొంత దూరం ప్రయాణించాక "అంబేద్కరా! అటు చూడండి!" అంటూ ఎంతో ఆనందంతో అరిచాడు నారదుడు.

నారదుడు చూపిన దిక్కుకు దృష్టి సారించాడు. అంబేద్కర్.

"125 అడుగుల భారీ విగ్రహం! విగ్రహం కాదది విప్లవం! దేశంలో కెల్లా ఇదే మీ పెద్ద విగ్రహం! తెలంగాణ ముఖ్యమంత్రికి మీ మీదున్న ప్రేమకు నిదర్శనం. అంతే కాదు! ఆ రాష్ట్ర సెక్రెటేరియట్‌కు కూడా మీ పేరే పెట్టారు!... అని చెప్పుకుంటూపోతున్నాడు నారదుడు.

"ఆపు! నారదా! నేనెప్పుడో చెప్పాను. నేను విగ్రహాల్లో లేను. పుస్తకాల్లో మాత్రమే ఉంటానని. అందుకేని నా విగ్రహాలను చూస్తే నాకేమీ ఆనందం కలగదు. పైగా బాధ కలుగుతుంది! అన్నాడు అంబేద్కర్.

"మీ విగ్రహం లాగానే ఎందుకుచూడాలి. మీ మూర్తి ద్వారా స్ఫూర్తి పొందటానికి అని ఎందుకనుకోరాదు!" అడిగాడు నారదుడు.

"నా విగ్రహాల ద్వారా ప్రజలు స్ఫూర్తి పొందితే చాలదు. పాలకులు నా రాజ్యాంగం ద్వారా స్ఫూర్తి పొందాలి. రాజ్యాంగంలో ఆర్టికల్ 19 ద్వారా భావ ప్రకటనా స్వేచ్ఛను, యూనియన్లు పెట్టుకునే హక్కును కల్పించాను. కాని తెలంగాణలో గత మూడేండ్లుగా ఆర్టీసీ కార్మికులు యూనియన్లు లేకుండా నియంతృత్వపు ఉక్కుపాదాల కింద నలిగిపోతున్నారు! దీన్ని ఏవిధంగా చూస్తావు! నారదా?" ఆవేదనగా ప్రశ్నించాడు అంబేద్కర్.

నారదుడు తలదించుకున్నాడు.

నా రాజ్యాంగం అలంకార ప్రాయం కాదు! ఆచరణాత్మకం. ప్రజల సొమ్ము అపన్నంగా అస్మదీయుల ఖజానాకు తరలిస్తూ అవినీతి లేదంటూ నీతి సూత్రాలు వల్లెవేయటం, సహజ వనరులన్నీ దోస్తుల పేరు మీద దఖలు పర్చటం, ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మి, నేను కల్పించిన రిజర్వేషన్లను తుంగలో తొక్కటం, ఏకంగా రాజ్యాంగం స్థానాన మనుస్మృతిని ప్రతిష్టిస్తామని ప్రగల్భాలు పలకటం, రాజ్యాంగ వ్యవస్థలను నీరుగార్చటం, సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతుల కోసం చేసిన చట్టాలు రద్దుచేసి, యాజమానులు, కార్పొరేట్లలకు గులాంగిరి చేసే చట్టాలు చేయటం ఇవన్నీ భారత జాతికి ద్రోహం చేసే చర్యలు. రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలు" అన్నాడు అంబేద్కర్ ఆగ్రహంగా.

"కానీ స్వామీ! ఇవన్నీ మీరు కల్పించిన ఓటు ద్వారా గెలిచిన పార్టీలే చేస్తున్నాయి! కదా!" అన్నాడు నారదుడు.

"అవును అందుకే నేను ముందు చెప్పాను. ఓటు హక్కు, రాజ్యాంగం రెండు గొప్పవి. అయితే అవి వరించి వారి చేతిలో ఉన్నప్పుడే సాధ్యం. అందుకే ప్రజలు ఇప్పటికైనా ఓటుహక్కుతో మంచివారిని అధికారంలోకి తెచ్చుకోవాలి! లేకుంటే భారత దేశం మధ్య యుగాల్లోకి వెళుతుంది. మళ్లీ ముంతా, చీపురూ తప్పవు!" అంటూ అంబేద్కర్ మాయమైపోయాడు.

నారదుడూ మాయమైపోయాడు.

(హిందూ మతాన్ని త్యజించి, బౌద్ధుడిగా నిలిచిన అంబేద్కర్‌కి క్షమాపణతో...)

- ఉషాకిరణ్



నాటకం... సమాజం పట్ల బాధ్యత కలిగిన ఒక హాబీ. సమాజంలోని సమస్యలను వాటికి పరిష్కారాలను కూడా చూపెట్టే సాంఘిక నాటికలు సమాజ చైతన్యానికి స్ఫూర్తి దాతలు. మహిళలను గడపదాటనీయని కాలంలో స్త్రీ పాత్రలు కూడా పురుషులే వేసేవారు. కాలం మారుతున్న కొద్దీ మహిళలు కూడా నాటక రంగంలోకి ప్రవేశించారు. గొప్ప గొప్ప పాత్రలను పోషించి మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. ఇప్పటికీ తెచ్చుకుంటున్నారు. అయితే నాటికలు రాసే మహిళల సంఖ్య మాత్రం అత్యంత పరిమితంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో కవయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత మెర్సీ మార్గరేట్ ఇటీవల కాలంలో ఏడు నాటికలు రాసి ప్రజాధారణ పొందారు. ఈరోజు 'తెలుగు నాటక దినోత్సవం' సందర్భంగా రంగస్థలంలో ఆమె ప్రయాణం ఎలా కొనసాగుతుంతో ఆమె మాటల్లోనే...

స్త్రీల ప్రాతినిథ్యం తక్కువే...

'నాటకాంతం హి సాహిత్యం' అన్నాడు మహాకవి కాళిదాసు. అంటే అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్ఫురించవలసిన అంకం నాటకమని అర్థం. కవిత్వం, వ్యాసం, కథ... ఇలా అన్ని సాహిత్య ప్రక్రియలను స్పృశించిన తర్వాత మాత్రమే నాటకాన్ని రచించాలని ఆయన తెలిపాడు. అప్పుడు మాత్రమే నాటక రచనకు నిండుదనం చేకూరుతుందని ఆయన భావన. ఎందుకంటే అన్నీ సాహిత్య ప్రక్రియలను కళలను తనలో కలుపుకుంటుంది నాటకం. నాటకం అనేది ఒక శ్రవణ సహిత దృశ్యరూపకం. జానపద కళలు విలసిల్లుతున్న రోజుల్లో, రాజుల పరిపాలనా కాలంలో ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. నాటకానికి అంత శక్తి ఉంది. కాబట్టే "నాటకం రసాత్మకం కావ్యం" అన్నాడు కాళిదాసు.

నూతన భావజాల ప్రభావంతో...

నాటాకరంగ వికాసంతో పాటు స్త్రీల సమస్యలు నాటకరంగంలో అత్యధిక ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నాయి. స్త్రీల సమస్యల అంశమే ప్రధానంగా నాటక రచనా నిర్మాణం చేశారు. స్త్రీ జనాభ్యుదయం పట్ల రచయిత్రులకు ఆసక్తి పెరిగి, దానికి అనుగుణమైన నాటకాలను రచించారు. నిశితమైన పరిశీలనల ద్వారా సామాజిక పరిస్థితులకు, అవసరాలకు స్పందించి స్త్రీల కుటుంబిక సామాజిక స్థితిగతుల గురించి ప్రచారంలోకి వస్తున్న నూతన భావజాల ప్రభావంతో స్త్రీల జీవితాన్ని ఇంతకు ముందుకంటే భిన్నంగా చూడగల కొత్తచూపును అలవరచుకొని నిర్మాణాత్మకంగా రచనలు సాగించారు.



స్త్రీ జనాభ్యుదయం కోసం...

ఆధునిక కవిత, కథ, నవల వంటి సాహిత్య ప్రక్రియల్లో రచయిత్రులు స్త్రీ జీవితాన్ని అభివ్యక్తీకరించినంత దృఢంగా నాటక ప్రక్రియలో ఆవిష్కరించలేకపోయారు. దానికి కారణాలు అనేక రకాలుగా ఉన్నా కొంతవరకు స్త్రీ జీవితాన్ని గూర్చిన ఆలోచన, ఆర్తి స్త్రీ నాటక రచయిత్రులలో కనిపించడం గమనించవచ్చు. ఇంతవరకు స్త్రీలు సాధించిన ప్రగతికి ఆధారమైన పరిస్థితుల నేపథ్యాన్ని గూర్చి, స్త్రీ జనాభ్యుదయం కోసం గతంలో చేసిన ప్రయత్నాల సాఫల్యాలను గూర్చి విశేషంగా నాటకాలలో తెలపడం జరిగింది. తెలుగునాట నాటక రచనలో స్త్రీల ప్రాతినిధ్యం తక్కువే ఉంది. నురువూరు వేంకట సుబ్బమ్మ, పోలాప్రెగడ సత్యకళాదేవి, జి.శాంతా కుమారి, అత్తలూరి విజయలక్ష్మి, గంగవరపు సీతాకుమారి, అత్తిలి పద్మావతి, సి.వి. రమణమ్మ, వాసా ప్రభావతి లాంటి వారు నాటకాలు రాశారు. నేను కూడా అసమర్థుడు, త్రిపుర శపథం, ఆల్ఫా, కో అహం, విరాట్, రాజ్యాంగం, తెలంగాణ @ 1947 అనే ఏడు నాటకాలు రాశాను.

నాటక రచనలో వెనకబడి ఉన్నారు



కవిత్వం, కథ రూపాల్లో కవయి త్రులు, రచయిత్రులు మహిళలుగా తమ గొంతును బలంగా వినిపి స్తున్నారు. అయితే నాటక రచనలో వెనకబడి ఉన్నారు. తగినంత ప్రాధాన్యం, ఉండాల్సినంత వాటా లేదు. ఇప్పుడిప్పుడు నటులుగా యువతులు స్త్రీలు నాటక రంగం మీద మక్కువతో వర్క్ షాప్‌లకు వస్తున్నారు. నేర్చుకుని ప్రదర్శనలు కూడా ఇస్తున్నారు. అయితే రచయిత్రులు దర్శకులు చాలా తక్కువే అని చెప్పాలి. ఈ విషయమై నాటక రంగంలో మరింత కృషి జరగవలసి ఉన్నది. తెలుగు యూనివర్శిటీ రసరంజని సంస్థ వారు నాటక రచనా వర్క్ షాపులు నిర్వహించారు. అలా మరిన్ని వర్క్ షాపులు ముఖ్యంగా స్త్రీలను భాగస్వామ్యం చేస్తూ వాళ్ళను నాటక రంగం వైపు ఆకర్షించాల్సిన అవసరం ఉంది. స్కూల్ స్థాయి నుంచే చిన్న చిన్న అంశాలు సమస్యలు ఇచ్చి నాటకాలు రాయించటం, వీలైనన్ని ఎక్కువ నాటకాలు వీక్షించేలా చేయటం కూడా కొత్త నాటక రచయిత్రులను తయారు చేసుకునేందుకు వీలు కుదరొచ్చు.

మహిళా చైతన్యమే ప్రధానంగా...

నా పాత్రల్లో ఎక్కువగా మహిళా చైతన్యమే కనిపిస్తుంది. మహిళల ఎదుగుదలకు అడ్డుగా ఉన్న మూఢవిశ్వాసాల పట్ల అసహనాన్ని, అసంతృప్తిని, ఆక్రోశాన్ని ప్రకటించటమే కాకుండా స్త్రీల వ్యక్తిత్వ వికాసానికి అడుగడుగున అవరోధంగా నిలిచే సమస్యలను సున్నితంగా ప్రస్తావించి స్త్రీలని ప్రధాన పాత్ర దారులుగా నాటకాలు రాశాను. మహిళల సమస్యలను తొలగించడానికి మార్గాలు అన్వేషించటం సాహిత్యంలో ఎప్పటి నుంచో జరుగుతుంది. అయితే అందుకు సరిపడా వస్తువుతో కథాంశతో నాటకం చేసేప్పుడు మొనాటనీ రాకుండా కూడా చూసుకోవాలి.

ఆధునిక దృష్టి కోణం అవసరం

స్త్రీకి సంకెళ్ళుగా ఉన్న సామాజిక ఆంక్షలను, కట్టుబాట్లను, సనాతన సంప్రదాయ ఛాయలను ఛేదించడానికి ప్రయత్నించే నాటకాలు ఇప్పటి వరకూ వచ్చాయి. స్త్రీలే ప్రధాన పాత్రలుగా తమ సమస్యలకు తాము కొత్తగా ఎలా పరిష్కారం చూపుతారో ఆధునిక దృష్టి కోణంతో చూసే నాటకాలు రావలసిన అవశ్యకత ఉన్నది. స్త్రీ నిర్ణీత పరిధుల మధ్య మెలగవలసిన పరిస్థితిని అవగాహన చేసుకుని ఆ సరిహద్దులు దాటి చూసే పాత్రల విజయాలకు సంబంధించి నాటకాలు రావాల్సి ఉన్నది.



స్త్రీ పాత్రలు చాలా బలమైనవి

నేను రాసిన నాటకాల్లో రాజ్యాంగం, తెలంగాణ @ 1947 నాటకాలు మినహా మిగతా అయిదు నాటకాలు ప్రతిష్ఠాత్మక రవీంద్ర భారతిలో మూడు సార్లకి మించి ప్రదర్శింపబడ్డాయి. ఈ నాటకాలలో స్త్రీ పాత్రలు చాలా బలమైనవి. ప్రధాన పాత్రలు కూడా. నాటక కథా గమనాన్ని ఈ పాత్రలే నిర్దేశిస్తాయి. తెలుగు నాట ప్రస్తుతం నాటక రచన చేస్తున్న ఏకైక రచయిత్రినీ నేనే. తెలంగాణ నుంచి నాటకం రాస్తున్న మొదటి దళిత నాటక రచయిత్రిని కూడా నేనే.

నన్ను ప్రోత్సహించిన వారు...

నాటకం రాస్తే సరిపోదు. అది ప్రదర్శింపబడాలి. అలా నాతో నాటకం రాయించి ప్రదర్శన చేస్తున్న తమ్ముడూ, నాటకరంగంలో తెలుగు యూనివర్సిటీ నుంచి MPA చేసి M.Phil చేసిన నటుడు, దర్శకుడు అజయ్ మంకెనపల్లి ప్రోత్సాహంతో నేను నాటకం రాయటం మొదలు పెట్టాను. చిన్నప్పుడు క్రిస్మస్‌కి చర్చ్‌లో నాటకాలు విపరీతంగా వేసేవాళ్లం. అవి ఇలా ప్రొఫెషనల్ నాటకాలు కావు. కానీ ఆ అనుభవం కూడా నాకు ఎంతో తోడ్పడింది. హరికృష్ణ భండారి అలాగే అజాయ్‌ల సహకారం ప్రోత్సాహం నన్ను ఈ సంవత్సర కాలంగా ఏడు నాటకాలు రాసేందుకు దోహదపడింది.

రాసేటపుడు ఎంజాయ్ చేస్తాను

నాటకరంగం నుంచి ఆదాయ వనరులు ఏవీ ఉండక పోవటం ఇటు వైపు దృష్టి నిలపకపోవటం కారణం కావచ్చు. ఎలా తమ రచనా నైపుణ్యాలను ఆదాయం సంపాదించే దిశగా మార్చుకోవచ్చు అనే అవగాహన ఏర్పర్చినప్పుడు కూడా ఎక్కువ మంది ఇటువైపు నాటక రచయిత్రులు వచ్చే అవకాశం కూడా ఉంది. నా వరకు నాకు నాటకం రాసేప్పుడు చాలా ఎంజాయ్ చేస్తాను. ఆ పాత్రలు నా కండ్ల ముందే తిరుగుతూ మాట్లాడుతున్న దృశ్యాలను నేను ముందే ఊహిస్తాను కాబట్టి నేను సృష్టించిన పాత్రలు రంగస్థలంపై కదులుతూ, రాసిన డైలాగులు చెప్పేటపుడు నాకు చాలా సంతృప్తిగా ఉంటుంది. ఆనందంగా ఉంటుంది. అదీ కాక ప్రత్యక్షంగా ప్రేక్షకుల నుంచి వచ్చే స్పందన, చప్పట్లు చాలా ప్రోత్సాహం ఇస్తాయి. కవిత, కథా ప్రక్రియల వల్ల రాని స్పందన ఒక నాటకం ప్రేక్షకుడికి చేరువైనప్పుడు మనం ప్రత్యక్షంగా దానిని అనుభవంతో చూస్తున్నప్పుడు కలిగే భావసంతృప్తి మాటల్లో చెప్పలేను.

ఒకే రోజు ఐదు ప్రదర్శనలు



మాది జగిత్యాల జిల్లాలోని కొండాపూర్ గ్రామం. హైస్కూల్లో చదివేటప్పటి నుంచే నాకు నటన అంటే ఆసక్తి. కానీ ముందు చదువు పూర్తి చేసుకోవాలనుకున్నాను. మా అమ్మా, నాన్నలు లక్ష్మీ, శంకర్. నా ఆసక్తి చూసి అందరిలా కేవలం చదువుకో అనకుండా నాకు ఇష్టమైన రంగంలోకి వెళ్ళే విధంగా ప్రోత్సాహాన్ని ఇచ్చారు. వీళ్ళ కన్నా మా అన్నయ్య వంశీకృష్ణ నా ప్రతీ అడుగులోనూ నా తోడు ఉండేవాడు. ఈ ప్రోత్సాహంతోనే డిగ్రీ చేస్తూనే Df. Tech లో చేరాను. మూడేండ్ల పాటూ శిక్షణ తీసుకున్నాను. ఈ యాక్టింగ్ కెరియర్‌లో మూలాల నుంచి నేర్చుకోవాలని అనుకున్నాను. అందుకే పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఎం.ఏ చేస్తూనే Creative Theatre లో థియేటర్ ఆర్ట్స్‌లో చేరాను. దీని ఆధ్వర్యంలో ప్రపంచ నాటక దినోత్సవం సందర్భంగా ఒకే రోజులో రైట్ టు ఓట్ అనే వీధి నాటకాన్ని ఐదు ప్రాంతాలలో ప్రదర్శించాము. ఆ తర్వాత 'ఆల్ఫా' అనే నాటకంలో భాగం అయ్యాము. ఇప్పుడు మా టీం మొత్తం మరో మంచి ప్రదర్శన కోసం సిద్ధమవుతున్నాం.

- బొల్లె వరలక్ష్మి

పాత్రను అనుభూతి చెందాలి



నేను క్రియేటివ్ థియేటర్ విద్యార్థిని. నటనాభిమానిగా వైవిధ్యమైన పాత్రలు చేయడానికి ఎప్పుడూ ప్రయత్నిస్తాను. ఓ మనిషిగా క్రమ శిక్షణతో ఉండడం, మనల్ని మనం నియంత్రించుకోవడం చాలా అవసరం. చాలా పరిశోధనల చేసిన తర్వాత నేను వీటిని సాధించగలిగే ఒకే ప్రదేశం థియేటర్ అని గుర్తించాను. నటన అంటే డైలాగులను గుర్తుపెట్టుకోవడం, వాటిని ప్రేక్షకుల ముందు చెప్పడం కాదు. ఆ పాత్రను అనుభూతి చెందాలి. కళాకారిణిగా మారిన తర్వాత మానసిక స్థిరత్వం, నమ్మకం, సమన్వయం, టీంతో కలిసి పని చేయడం ఇలా ఎన్నో నేర్చుకున్నాను. నిజానికి నటుడు కావాలని మా నాన్న కలలు కన్నారు. కొన్ని ప్రయత్నాలు చేసి నటనకు స్వస్తి చెప్పారు. కరోనా సమయంలో నాన్నను మేము కోల్పోయాము. అప్పుడే నేను నటనలోకి రావాలని నిర్ణయించుకున్నాను. దీంతో మా ఇద్దరి కలలు నెరవేరుతాయి. నాన్న తెరపై కనిపించక పోవచ్చు, కానీ వారసురాలిగా నేను నాన్న పేరు నిలబడతాను. అది త్వరలోనే జరుగుతుంది. ఇప్పటికీ మా కుటుంబానికి ఆర్థిక మూలస్థంభం మా అమ్మనే. తను కూడా నాకెంతో సపోర్ట్ చేస్తుంది. మా అన్నయ్య కుటుంబం కోసం పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ చదువుకున్నాడు. ఎంతో కష్టపడి ఎంబీఏ పూర్తి చేసాడు. నటనా రంగంలో నాకు మద్దతు ఇస్తున్న నా కుటుంబానికి, స్నేహితులకు కృతజ్ఞతలు. అయితే నటనా రంగాన్ని ఎంచుకున్నందుకు కొందరు నన్ను విమర్శించారు. దాంతో ఎంతో ఒత్తిడికి గురయ్యాను. వాటి నుండి బయటపడ్డాను. చివరకు నా లక్ష్యాలకు అనుగుణంగా నా జీవితం ఉన్నందుకు చాలా సంతోషంగా ఉన్నాను.

- ఉషాశ్రీ మురళి

మాలిక్ వ్యాఖ్యలపై రాజకీయ ప్రకంపనలు

(మొదటిపేజీ తరువాయి)

40 ప్రాణాలు గాలిలో కలిసేవి కావని విమర్శించింది.

మాలిక్ చెప్పినదే నిజమై ఉంటే అంతకంటే దారుణం మరొకటి ఉండబోదని కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి మనీష్ తివారీ అన్నారు. 'అత్యున్నత రాజ్యాంగ పదవికి ప్రధాని నరేంద్ర మోడీ ఎంపిక చేసిన వ్యక్తి చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే అవినీతి అనేది బీజేపీ ప్రభుత్వ ప్రాధాన్యత కాదని అర్థమవుతోంది' అని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. పుల్వామా ఘటనలో వాస్తవాలు బయటకు వచ్చాయని ఆర్జేడీ తెలిపింది. ఈ ఘటన తర్వాత ప్రతిపక్షాలు ఇవే విషయాలను ప్రస్తావిస్తే బీజేపీ ప్రభుత్వం వాటి నోరు నొక్కేసిందని శివసేన (ఠాక్రే గ్రూపు) నేత సంజయ్ రౌత్ గుర్తు చేశారు. 'ఎన్నికలలో గెలవడం కోసమే ఉగ్రవాద దాడులు జరిగాయా ? రాజకీయ ప్రయోజనాల కోసమే 40 మందిని పొట్టన పెట్టుకునే కుట్ర చేశారా ?' అని మండిపడ్డారు.

సీఆర్‌పీఎఫ్ జవాన్లు విమానం కోసం అడిగితే ఎందుకు ఇవ్వలేదని సమాజ్‌వాదీ పార్టీ ప్రతినిధి మనోజ్ సింగ్ కాకా ప్రశ్నించారు. వీర సైనికుల మరణాలకు ఎవరు బాధ్యులని నిలదీశారు. రాష్ట్రపతి భవన్ సందర్శకుల జాబితాను ప్రధాని కార్యాలయం ఆమోదించాల్సి ఉంటుందని మాలిక్ చెబుతున్నారని, అంటే రాష్ట్రపతిని కేవలం ఒక కీలుబొమ్మగా మారుస్తున్నారని కాంగ్రెస్ ప్రతినిధి సాల్మన్ అనీస్ సోజ్ వ్యాఖ్యానించారు.

పుల్వామా దాడి జరిగిన తర్వాత మోడీ తనకు ఫోన్ చేసి, ఈ ఘటనపై నోరు విప్పవద్దని చెప్పారంటూ మాలిక్ వెల్లడించడాన్ని సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ప్రస్తావించారు.

మాలిక్ ఏం చెప్పారంటే.....

పుల్వామా ఘటనలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వైఫల్యాలపై నోరు విప్పవద్దంటూ ప్రధాని నరేంద్ర మోడీ తనకు చెప్పారని అప్పటి జమ్మూకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ తెలిపారు. 'ప్రభుత్వ అసమర్థత, సీఆర్‌పీఎఫ్, హోం మంత్రిత్వ శాఖ ఉదాశీనత కారణంగానే పుల్వామా దాడి జరిగింది. సైనికులను చేరవేసేందుకు విమానం కావాలని కోరితే హోం శాఖ నిరాకరించింది. దాడి జరిగిన తర్వాత ప్రధాని నాకు ఫోన్ చేశారు. నేను ఈ విషయాలన్నీ ఆయనకు వివరంగా చెప్పాను. మౌనం వహించమని, ఎవరికీ ఏమీ చెప్పవద్దని ఆయన ఆదేశించారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఇదే మాట అన్నారు. పాకిస్తాన్‌పై నెపం మోపి, ఎన్నికలలో లబ్ధి పొందేందుకే ఇలా చేస్తున్నారని నాకు అర్థమైంది. ఈ సంఘటనలో ఇంటెలిజెన్స్ వైఫల్యం కూడా ఉంది. మూడు వందల కిలోల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలను తీసుకొని ఒక కారు పాకిస్తాన్ నుండి వచ్చింది. అయితే అది 10-15 రోజుల పాటు జమ్మూకాశ్మీర్ గ్రామాల గుండా, రోడ్ల మీదుగా ప్రయాణించి వచ్చింది. మధ్యలో దానిని ఎవరూ కనిపెట్టలేకపోయారు. ఇది ఇంటెలిజెన్స్ వైఫల్యమే' అని మాలిక్ ఆ ఇంటర్వ్యూలో చెప్పారు.

అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ సమాయత్తం

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహించేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా రిటర్నింగ్ అధికారుల (ఆర్‌ఓ) సమగ్ర జాబితాను సిద్ధం చేసి అప్‌డేట్ చేయాలని సీఈఓ వికాస్‌రాజ్‌ను ఆయన ఆదేశించారు.

నిజమవుతున్న అంబేద్కర్ భయాలు

(మొదటిపేజీ తరువాయి)

కిరణ్ రిజిజు సుప్రీంకోర్టు తీర్పులను తప్పుపడుతున్నారు. నిష్పాక్షికంగా వ్యవహరించి, రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ సైతం ఇదే వైఖరిని వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ ఇలాంటి దృశ్యాలను చూసి ఉంటే దిగ్భ్రాంతి చెందే వారు.

రాజ్యాంగ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన పద్ధతులను పాటించకపోతే అరాచకం ఏర్పడుతుందని అంబేద్కర్ తన చివరి రాజ్యాంగసభ ప్రసంగంలో హెచ్చరించారు. ప్రస్తుత అధికార పార్టీ సభ్యులు పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశపూర్వకంగా అడ్డు కోవడం చూస్తుంటే అలాంటి అరాచకం ఏర్పడుతుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

కోరుట్లలో సీపీఐ(ఎం) నేతపై దాడి

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / కోరుట్ల

నిలువనీడ లేని పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని జగిత్యాల జిల్లా కోరుట్లలో భూపోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్‌పై స్థానిక వార్డు కౌన్సిలర్ భర్త, అతని అనుచరులు దాడికి తెగబడ్డారు. ఒంటరిగా బైక్‌పై వెళ్తున్న తిరుపతినాయక్‌ను కాపుకాచి వెంబడించి అడ్డగించారు. సుమారు 20 మంది మూకుమ్మడిగా పిడిగుద్దులు కురిపించారు. 'మళ్లీ అలగా జనాన్ని వేసుకుని ఇండ్ల స్థలాలు అంటూ పోరాడితే చంపుతాం' అంటూ బెదిరించారు. చుట్టుపక్కల జనం, సీపీఐ(ఎం) నాయకులు చేరుకోవడంతో దాడికి గుండాలు జారుకున్నారు. ఈ ఘటనపై స్థానికపోలీసుస్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. దాడిని తీవ్రంగా ఖండించిన ఆ పార్టీ నాయకులు. ఇదే సమయంలో రెవెన్యూ, పోలీసులు అధికారులు పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించారు. ఆ ఘటనపై సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య తీవ్రంగా ఖండించారు.

సీపీఐ(ఎం) జగిత్యాల జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని పేదలు ఇండ్ల స్థలాల కోసం ఆరు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నారు. పట్టణంలోని సర్వేనెంబర్ 922, 923లోని ప్రభుత్వ భూమిలో ఇంటి కోసం కాస్త స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. రోజువారీ ఆందోళనలో భాగంగానే శనివారం కూడా ఆ స్థలంలో సమావేశమై సాయంత్రం తిరిగి ఎవరి ఇండ్లకు వాళ్లు వెళ్లిపోయారు. ఇదే సమయంలో పేదల పక్షాన నాయకత్వం వహిస్తున్న తిరుపతినాయక్‌ను టార్గెట్ చేసుకుని 18వ వార్డు కౌన్సిలర్ భర్త రహీమ్, అతని అనుచరులు మధ్యాహ్నం నుంచే కాపుకాస్తున్నారు. నిరసన స్థలం నుంచి బైక్‌పై ఇంటికి వెళ్తున్న తిరుపతినాయక్‌ను సాయంత్రం 6గంటల సమయంలో పట్టణంలో అడ్డగించారు. దుర్భాషలాడుతూ మూకుమ్మడిగా దాడికి తెగబడ్డారు. పిడిగుద్దులు కురిపించారు. 'ఆ భూమిలో మళ్లీ అడుగుపెడితే చంపుతాం' అంటూ బెదిరించారు. అప్పటికే చుట్టుపక్కల జనం, విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) నాయకులు ఘటనాస్థలానికి చేరుకోగానే రహీమ్, అతని అనుచరులు జారుకున్నారు.

ఆ స్థలం కబ్జా చేసేందుకే..

18వ డివిజన్ సమీపంలోనే ప్రభుత్వం స్థలం ఉంది. ఆ స్థలానికి ఆనుకుని ఆ వార్డు కౌన్సిలర్‌కు కొంత భూమి ఉన్నట్టు సమాచారం. ఇదే సమయంలో సదరు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నం సాగించినట్టూ ఆరోపణలు ఉన్నారు. మరోవైపు రహీమ్, అతని అనుచరులపై ఇసుక దందా, భూములు కబ్జా చేయడం వంటి నేరారోపణలూ ఉన్నాయి. భూపోరాటం చేస్తున్న పేదల్లో చాలా మంది మైనార్టీ వర్గానికి చెందినవారే ఉండటం, వారంతా 18వ వార్డుకు చెందిన వారే కావడంతో కంటగింపుగా మారింది. దీంతో సదరు వార్డు కౌన్సిలర్ భర్త రహీమ్, అతని అనుచరులతో ఆ పోరాటాన్ని ఆపేందుకు పథకం వేసుకున్నారు. పేదలకు అండగా నిలిచిన ఎర్రజెండా నాయకులను బెదిరించాలని నిర్ణయించుకుని తిరుపతినాయక్‌పై దాడి చేశారు.

పేదలు నిరసన తెలుపుతున్న స్థలంలో చెట్ల తొలగింపు

ఇంటి స్థలాల కోసం ప్రభుత్వ భూమిలో పేదలు నిరసన తెలుపుతున్నారు. ఆ స్థలంలోని చెట్టు కింద ప్రతిరోజూ కూర్చుని తమ డిమాండ్ల గళాన్ని వినిపిస్తున్నారు. అక్కడే గుడిసెలూ వేసుకున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు తొలుత అడ్డుకున్నారు. తరువాత సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణను రెండ్రోజుల కింద అరెస్టు చేశారు. ఏ స్టేషన్‌కు తీసుకెళ్తున్నారో చెప్పకుండా కోరుట్ల, కథలాపూర్‌లో తిప్పారు. తమ నాయకుని అరెస్టు విషయం తెలుసుకుని పేదలంతా ఆందోళనకు దిగడంతో చేసేదిలేక పోలీసులు బాలకృష్ణను వదిలేశారు. మర్నాడు ఉదయం నుంచి మళ్లీ యథావిధిగా పోరాటాన్ని కొనసాగించారు. శనివారం సాయంత్రం తిరుపతినాయక్‌పై స్థానిక అధికారపార్టీ నాయకుడు, శ్రేణులు దాడి చేస్తే.. పోలీసులు, రెవెన్యూ అధికారులు మాత్రం పేదలు నిరసన తెలుపున్న ప్రదేశంలోని చెట్టును జేసీబీతో తొలగించారు.

దాడులకు బెదరం.. ఆగదు ఈ పోరాటం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ

దాడులతో ఉద్యమాలను ఆపలేరు. పేదల కోసం ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఎదురీడి పోరాడే చరిత్ర ఎర్రజెండాకు ఉంది. మా నాయకునిపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పోలీసులు వారిని అరెస్టు చేయాలి. దాడులకు దిగినా.. బెదిరింపులకు పాల్పడినా ఆగేది కాదు ఈ భూపోరాటం. పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకూ మా ఉద్యమం కొనసాగుతుంది.

బీజేపీని ఓడించడమే దేశభక్తి

(మొదటిపేజీ తరువాయి)

పెద్దలకు కట్టబెట్టే చర్యలు చేపడుతోందన్నారు. పేదలపై భారాలు పెంచుతోందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు గత ఏడు సంవత్సరాల కాలంలో రూ.11 లక్షల కోట్లు మాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇదే సమయంలో పేదల ఆదాయాలు గణనీయంగా పడిపోతున్నాయని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాల్లో ఒక్కసారి కూడా కనీస వేతనాల్లో పెరుగుదల లేదని, నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరిగిపోయిందని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున అసమానతలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పైగా ప్రజల మధ్య మత విద్వేషాగ్నిని రగిల్చే ప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు. కర్ణాటకలోనూ ఈ ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) చిక్‌బళ్లాపూర్ జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో జేడీఎస్ రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి, మహమ్మద్ నూరుల్లా పాల్గొని మద్దతునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఉమేష్, కర్నాటక రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, కార్యదర్శివర్గ సభ్యులు వరలక్ష్మి, ప్రకాశ్, చిక్‌బళ్లాపూర్ జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేయడమే లక్ష్యం

- ఎంసీపీఐ(యూ) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేయడమే తమ లక్ష్యమని ఎంసీపీఐ(యూ) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో కోఆర్డినేషన్ కమిటీగా ఏర్పడాలని సూచించారు.

పంజాబ్‌లోని చండీఘర్‌లో ఈనెల 13 నుంచి ప్రారంభమైన ఎంసీపీఐ(యూ) జాతీయ కమిటీ సమావేశాలు శనివారం ముగిశాయి. ఎంసీపీఐ(యూ), ఆర్ఎంపీఐ కలిసి కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీగా ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా అశోక్ ఓంకార్ మాట్లాడుతూ రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేస్తూ దేశంలో సామాజిక, వర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్, జోతిరావుపూలే, పెరియార్ రామస్వామి, భగత్‌సింగ్ స్ఫూర్తిని మేళవించి సమగ్ర విప్లవ పంథాను రూపొందిస్తామన్నారు.

ఎంసీపీఐ(యూ) పొలిట్‌బ్యూరో సభ్యులు కిరణ్‌జిత్ సింగ్ షేఖాన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు గాదగోని రవి, శ్రీకుమార్, మహేందర్ నేహా, కాటం నాగభూషణం, వల్లెపు ఉపేందర్‌రెడ్డి, చంద్రమోహన్ ప్రసాద్, అనుభవ దాస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మోడీకి వెయ్యి కోట్లు ఇచ్చానని చెబితే ఆయననూ అరెస్టు చేస్తారా?

(మొదటిపేజీ తరువాయి)

చెల్లింపును చెక్ రూపంలో చేశాం. ఎలాంటి ఆధారం లేకుండా సెప్టెంబర్ 17న రాత్రి ఏడు గంటల సమయంలో ప్రధాని మోడీకి నేను రూ. వెయ్యి కోట్లు ఇచ్చా అని చెప్తా. అప్పుడు మీరు ప్రధానిని అరెస్టు చేస్తారా..?' అని కేజీవాల్ ఘాటుగా ప్రశ్నించారు. అబద్ధపు స్టేట్‌మెంట్లు ఇవ్వాలంటూ సాక్షులను చితకబాదుతున్నారని, అవినీతిని నిర్మూలించే గొప్ప విధానం ఇదే కావచ్చునని ఆయన విమర్శలు గుప్పించారు.

ఇదే మద్యం పాలసీని పంజాబ్‌లో అమలు చేస్తున్నాం

సీబీఐ తనను ఆదివారంనాడు హాజరుకావాలని పిలిచిందనీ, తప్పనిసరిగా హాజరవుతానని కేజ్రీవాల్ అన్నారు. 'ఈ మద్యం పాలసీనే పంజాబ్‌లో అమలు చేస్తున్నాం. దానివల్ల ఆదాయంలో 50 శాతం పెరుగుదల కనిపించింది. ఇది ఒక పారదర్శక, గేమ్ ఛేంజింగ్ పాలసీ' అని కేజ్రీవాల్ అన్నారు. కాగా, సీబీఐ సమన్లు పంపినంత మాత్రాన అవినీతిపై కేజ్రీవాల్ పోరాటం ఆపే ప్రసక్తే లేదని ఆ పార్టీ అధికార ప్రతినిధి సంజయ్ సింగ్ తెలిపారు.

ఒకే రోజు రెండు ప్రవేశ పరీక్షలు

- నేడే మోడల్ స్కూళ్లు, గురుకులాల్లో సీట్ల భర్తీకి ఎగ్జామ్స్
- ఆందోళనలో విద్యార్థులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో, గురుకుల విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన ప్రవేశ పరీక్షలు ఆదివారం ఒకేరోజు జరుగుతున్నాయి. దీంతో రెండు పరీక్షలకు దరఖాస్తు చేసిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మోడల్ స్కూళ్లలో ఆరో తరగతి ప్రవేశాల కోసం ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాతపరీక్ష జరగనుంది. అదేరోజు గురుకుల విద్యాలయాల్లో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం నిర్వహించే రాతపరీక్ష ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటగంట వరకు నిర్వహించనున్నారు. చాలా మంది విద్యార్థులు రెండు పరీక్షలకు దరఖాస్తు చేశారు. కానీ పరీక్ష రాసేందుకు ఒకే సమయం ఉండడంతో మానసికంగా ఆవేదనకు గురవుతున్నారు. ఓ విద్యార్థి మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష సూర్యాపేటలో రాయాల్సి ఉన్నది. అదే విద్యార్థికి గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో వేశారు. ఒకే పట్టణంలో పరీక్షా కేంద్రాలున్నా విద్యార్థులు హాజరయ్యేందుకు వీలు కాదు. ఎందుకంటే సమయం ఒకటే ఉండడం గమనార్హం. రెండు ప్రవేశ పరీక్షలను ఒకే తేదీలో నిర్వహించడాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు తప్పుపడుతున్నారు. వేర్వేరు తేదీల్లో నిర్వహిస్తే అందరికీ న్యాయం జరిగేదని సూచిస్తున్నారు. మోడల్ స్కూళ్లలో ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రవేశాల కోసం ఆదివారం రాతపరీక్ష జరగనుంది. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతి, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏడు నుంచి పదో తరగతి వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తారు. ఈనెల ఆరో తేదీ నుంచి ష్ఘ్.ంఎశీ- వశ్రీంష్ట్రశీశ్రీం.ఘీఎ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 70,041 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ మాస్క్ ధరించాలని, కోవిడ్ నిబంధనలతోపాటు భౌతిక దూరాన్ని పాటించాలని అధికారులు సూచించారు.

విభజన హామీలు నెరవేర్చాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి

యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కరీంనగర్:

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను, మోడీ విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు, విభజన హామీలను అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో పల్లె పల్లెకు సీపీఐ-ప్రజల వద్దకు సీపీఐ అనే నినాదంతో సీపీఐ ప్రజా చైతన్య యాత్ర ఈనెల 16 నుంచి 27వ తేదీ వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి తెలిపారు. 16న కరీంనగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు యాత్రను ప్రారంభిస్తారని, అనంతరం అనభేరి ప్రభాకర్ రావు విగ్రహం వద్ద యాత్ర ప్రారంభ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. శనివారం కరీంనగర్‌లోని స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రి వెంకట స్వామి మాట్లాడుతూ..16న కరీంనగర్‌లో ప్రారంభమై మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, జమ్మికుంటకు చేరుకుంటుందని, అనంతరం కరీంనగర్, సిద్దిపేట రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని 80 మండలాలకు పైగా 12 రోజుల పాటు యాత్ర కొనసాగుతుందని


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి

అన్నారు. యాత్రకు సీపీఐ జాతీయ నేత చాడ వెంకట రెడ్డితో పాటు 5 జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకట స్వామి, మంద పవన్, గుంటి వేణు, వెన్న సురేష్, తాండ్ర సదానందం నాయకత్వం వహిస్తారని తెలిపారు. నరేంద్ర మోడీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విభజన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. వీటన్నింటిని ప్రజలకు వివరించడానికి పల్లె పల్లెకు సీపీఐ ప్రజల వద్దకు సీపీఐ అంటూ ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ కూడా ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేశాడని, వాటిని నెరవేర్చాలని అన్నారు. టీఎస్పీఎస్సీలో జరిగిన పేపర్ లీకేజీ వ్యవహారంపై మంత్రి కేటీఆర్‌పై అనేక ఆరోపణలు వస్తున్నాయని, వాటన్నింటిపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, పైడిపెల్లి రాజు, నాయకులు బోనగిరి మహేందర్, మచ్చ రమేష్, కూన రవి, బూడిద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తవ్వారు.. మరిచారు


డిజిటల్ కేబుల్ లైన్

నవతెలంగాణ-సైదాపూర్: మండల కేంద్రం నుండి బొత్తలపల్లి రహదారికి కుడి వైపున వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలోకి డిజిటల్ కేబుల్ లైన్ కోసం గుంతలు తీశారు. నత్త నడకన సాగుతోన్న ఈ పనులు వల్ల రోడ్డు ఇరుకుగా అయిందని.. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్లు, గ్రామస్థాయి అధికారులు స్పందించి.. పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

అభాగ్యులకు అండగా 'తుమ్మనపల్లి'

పలువురి కుటుంబాలకు పరామర్శ


మల్లేష్‌ను పరామర్శిస్తున్న శ్రీనివాస రావు

నవతెలంగాణ-తిమ్మాపూర్: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నుస్తులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు. మండలంలోని పోలంపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న మండపల్లి మల్లేష్, బొర్ర రమ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అన్ని రకాల వెన్నంటి ఉంటానని ధైర్యం చెప్పి రూ.పది వేల చెక్కును మల్లేశం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొలంపల్లి ఎంపిటిసి బండారి రమేష్, గ్రామస్తులు శీనన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

టీబి పేషంట్ కు అండగా...


రమ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న తుమ్మనపల్లి శ్రీనివాస రావు

మండలంలోని బొర్ర రమ గతకొద్ది రోజులుగా టీబి వ్యాధితో భాధపడుతోంది. 10 సంవత్సరాల క్రితం భర్త అనారోగ్యంతో మృతి చెందగా ఇద్దరు కుమార్తెలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు శనివారం రమ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం శీనన్న యువసేన ఆధ్వర్యంలో రమ కుమార్తెల చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రమ పరిస్థితి విషమంగా ఉందని, దాతలు ఎవరైనా ఉంటే ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట శీనన్న యువసేన సభ్యులు ఉన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన తహసీల్దార్


శ్రీ చైతన్య విద్యార్థులను అభినందిస్తున్న చొప్పదండి తహసీల్దార్ అంబటి రజిత

నవతెలంగాణ-చొప్పదండి: హెచ్ సి ఎల్ కంపెనీ వారు ప్రతిష్టాత్మంగా చేపట్టిన టచ్ బీ ప్రోగ్రాం ద్వారా చొప్పదండి మండల కేంద్రం లోని శ్రీ చైతన్య కళాశాలకు చెందిన విద్యార్థులు కే.సహన, ఎస్.నాగ వర్షిని, సిహెచ్ ప్రవళిక, ఎస్.అంకిత, ఎస్ సమిత శ్రీ క్యాట్ ఎగ్జామ్ ఇంటర్వ్యూలలో ఎంపిక కావడం గొప్ప విషయమని చొప్పదండి తహసీల్దార్ అంబటి రజిత అభినందించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పట్టణ ప్రాంత విద్యార్థులతో పోటీ పడుతూ ఉండటం మండలానికి గర్వకారణమన్నారు. వారు భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అవరోదించి తల్లిదండ్రులకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గుండేటి వెంకట రమణ, డైరెక్టర్ వెంగళ హరి ప్రసాద్ పాల్గొన్నారు.

మంత్రి గంగుల కళలను ప్రోత్సహిస్తున్నారు

ఛాంబర్ ఆఫ్ కామర్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిట్టుమల్ల శ్రీనివాస్

'కౌశిక్ వర్మ దమయంతి' సినిమా పోస్టర్ ఆవిష్కరణ

ఈనెల 12న మంత్రి చేతుల మీదుగా ఆడియో రిలీజ్

నవతెలంగాణ-కరీంనగర్:

రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ, కళలను ప్రోత్సహిస్తున్నారని, సినిమా, నాటక రంగం, ఇతర రంగాల్లో కళాకారులను ప్రోత్సహిస్తూ కళలకు పెద్దపీట వేస్తున్నారని చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు చిట్టుమల్ల శ్రీనివాస్ కొనియాడారు. శనివారం నగరంలోని ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన కౌశిక్ వర్మ దమయంతి పోస్టర్ రిలీజ్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కరీంనగర్ వాసి విశ్వజిత్ దర్శక నిర్మాతగా, హీరోగా తీసిన కౌశిక్ వర్మ దమయంతి సినిమాను ప్రజలందరూ ఆదరించాలని


దమయంతి పోస్టర్ రిలీజ్ చేస్తున్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల శ్రీనివాస్

కోరారు. ఈ నెల 27న మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా నగరంలోని సర్కస్ గ్రౌండ్‌లో ఘనంగా దమయంతి ఆడియో రిలీజ్ ఫంక్షన్ చేయనున్నట్లు తెలిపారు. మే 12న సినిమా విడుదల చేస్తామన్నారు. అనంతరం దమయంతి సినిమా దర్శక నిర్మాత, హీరో విశ్వజిత్ మాట్లాడుతూ .. ' కౌశిక వర్మ దమయంతి' వియాన్ జీ అంగారిక సమర్పణలో గురు దాత క్రియేటివ్ వర్క్స్ పతాకంపై విశ్వజిత్, అర్చన సింగ్, ఊర్వశి రాయ్, రఘు దీప్ నటీనటులుగా చేస్తున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుందన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమాకు ప్రేక్షకులు ఖచ్చితంగా కనెక్ట్ అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో ఉన్న సాంగ్స్ అన్నీ కూడా ప్రేక్షకులను అలరిస్తాయన్నారు. తనను నమ్మి ఇలాంటి పెద్ద బాధ్యతను అప్పగించిన రాజ్ మ్యూజిక్, విస్సా టివిల మేనేజ్మెంట్‌కు ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ వాసిగా ప్రజలందరూ ఆశీర్వదించి ఆదరించాలని, సినిమాను పెద్ద ఎత్తున హిట్ చేయాలని ప్రేక్షకులను కోరారు. కార్యక్రమంలో దమయంతి మూవీ ఆర్టిస్టులు పాల్గొన్నారు.

నవోదయ పరీక్ష హాల్ టికెట్లు విడుదల

నవతెలంగాణ-చొప్పదండి: ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరం (2023- 24) ఆరో తరగతిలో ప్రవేశ పరీక్ష ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపల్ పడమటి మంగా తయారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే హాల్ టికెట్లను విడుదల చేసినట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఆన్లైన్లో ఎఎంవఉఎం.తీఎఱశ్రీ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానాలుంటే విద్యాలయ పని వేళ ల్లో వచ్చి తగిన సమాచారం పొందాలన్నారు.

ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం..

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ-గంగాధర : ప్రభుత్వ పరంగా ప్రతి వరి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్పష్టం చేశారు. గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం జలాలతో వరి సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. చొప్పదండి నియోజక వర్గంలోని మెట్ట ప్రాంతంలో తాగడానికి నీళ్ల లేని పరిస్థితి ఉండేదని, అటువంటి గడ్డు పరిస్థితుల నుంచి గట్టెక్కేలా కాళేశ్వరం జలాలు అందడం వల్ల వరి సాగు పెరిగిందని అన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస జీవులు స్వగ్రామాలకు చేరి వరి సాగు చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. కాళేశ్వరం నీళ్లతో చొప్పదండి నియోజక వర్గంలో సుమారు 70 వేల ఎకరాల్లో వరి సాగు చేశారని తెలిపారు. అధికారులు సూచించిన విధంగా తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలని, తద్వారా మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. దళారులకు ధాన్యాన్ని అమ్ముకుని దగా పడవద్దని, ప్రభుత్వం ప్రతి గింజా కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న సర్పంచ్ విజేందర్ రెడ్డి

నవతెలంగాణ-గంగాధర: మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో మరణించిన దాసరి మల్లమ్మ కుటుంబానికి ఆ గ్రామ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. కొత్త జైపాల్ రెడ్డి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ కార్యక్రమాలు కొనసాగుతుండగా, ఇటీవల మరణించిన దాసరి మల్లమ్మ కుటుంబానికి రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కుడి చెరువు కట్టకు నిధులు మంజూరు

కృతజ్ఞతలు తెలిపిన రైతులు


ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు

నవతెలంగాణ- చొప్పదండి: పట్టణంలోని కుడి చెరువు కట్ట నుండి గుమ్లాపూర్ పాత (తొవ్వ) సుమారు రెండు కిలోమీటర్ల వరకు 5 లక్షల నిధులతో మొరం పోయడానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం నిధులు మంజూరు చేశారు. రైతులు వేసిన పంటలు ఎండిపోకుండా డి87, డి88 ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటి విడుదలకు డీఈతో మాట్లాడి నీటిని విడుదల చేయించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కాట్నపల్లి రాజేశ్వర్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, కళ్లెం మురళి, దాడి అనిల్, గుర్రం మల్లారెడ్డి, కాట్నపల్లి రాఘవరెడ్డి, మారు వెంకట్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస రెడ్డి, గుర్రం నంది రెడ్డి, కొత్త గంగారెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధమా!

కరీంనగర్ కార్పొరేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి కవ్వంపెల్లి రవి

నవతెలంగాణ-కరీంనగర్: బీఆర్‌టీయూ (టీఆర్ఎస్‌కేవీ) మున్సిపల్ యూనియన్ నాయకుడు గడ్డం సంపత్, గీట్ల ముకుంద రెడ్డి వారి యూనియన్‌పై చేసిన ఆరోపణలు ఖండిస్తూన్నామని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్-సీఐటీయూ కార్పొరేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి కవ్వంపెల్లి రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కరీంనగర్ కార్పొరేషన్ వర్కర్స్ ఒకొక్కరి నుంచి నెలకు రూ.100ల చొప్పున 36 నెలలు పాటు వసూలు చేసుకోవడానికి కార్మికులతో బలవంతంగా సంతకాలు చేయించడం నిజం కాదా అని ప్రశ్నించారు. గతంలో ఒక్కో కార్మికుని వద్ద రూ.400లు పర్మినెంట్ చేయిస్తామని వసూలు చేసింది నిజం కాదా అని.. వసూలు చేసిన డబ్బులు కోర్టులో కేసు వేశామని చెప్పడం అబద్ధం కాదా అని అన్నారు. తాము చెప్పింది అబద్ధమని వర్కర్స్ ముందర నిరూపించాలన్నారు. కార్మికుల ముందు ఏ రోజు చర్చకు వస్తారో చెప్పాలని సవాల్ విసిరారు.

అద్దె కట్టలేదని ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసిన ఇంటి యజమాని


ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేస్తున్న ఇంటి యజమాని

నవతెలంగాణ-ఇల్లందకుంట: అద్దె కట్టలేదన్న కారణంతో ఇల్లంతకుంట ఎంపీడీవో కార్యాలయానికి ఇంటి యజమాని చింతి రెడ్డి మల్లారెడ్డి తాళం వేశారు. దీంతో ఆఫీస్ సిబ్బంది అంతా బయట కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత 16 నెలలుగా ఇంటి అద్దె, విద్యుత్ బిల్లు కట్టటం లేదని.. ఇప్పటివరకు ఇంటి అద్దె 1,45,000, కరెంట్ బిల్లు 21 వేలు రావాలని ఇంటి యజమాని తెలిపారు. ఇంచార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లును వివరణ కోరగా బిల్లు చెల్లించి.. ప్రభుత్వం కేటాయించిన భవనంలోకి ఆఫీసును తరలిస్తామని తెలిపారు.

ద్వితీయ బహుమతి గెలుచుకున్న శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల


ట్రోఫీతో క్రీడాకారులు, కళాశాల యాజమాన్యం

నవతెలంగాణ-తిమ్మాపూర్: మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన బీ జోన్ క్రికెట్ పోటీల్లో మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల జట్టు ద్వితీయ విజేతగా నిలిచింది. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల తిమ్మాపూర్, మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో మంథని జట్టు విజేతగా నిలిచి, ద్వితీయ విజేతగా శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, తిమ్మాపూర్, కరీంనగర్ టీం రన్నర్స్ గా నిలిచింది. ఈ కార్యక్రమానికి మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ హాజరై విజేతలకు, రన్నర్స్‌కు షీల్డ్‌లు అందజేశారు. ద్వితీయ విజేతగా నిలిచిన శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల టీం సభ్యులను శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు అభినందించి, బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. అవకాశం వచ్చినప్పుడల్లా అన్ని క్రీడల్లో పాల్గొని విజేతగా నిలవాలని విద్యార్థులను కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకోగలుగుతారని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు, పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా అండ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ గొంటి రమేష్ పాల్గొన్నారు.

'గెల్లు'కు శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు


గెల్లును సన్మానిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ-హుజూరాబాద్: హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో గల జల విహార్‌లో శనివారం తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు పలువురు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమకారుడైన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు కార్పొరేషన్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హోంశాఖ మంత్రి మొహమ్మద్ అలీ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కో హటావ్.. దేశ్ కో బచావ్


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

నవతెలంగాణ-హుజురాబాద్: పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గల సిపిఐ జెండా వద్ద సిపిఐ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో 'బిజెపి కో హటావ్.. దేశ్ కో బచావ్' గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 నుండి మే 14 వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. ప్రతి గ్రామాన్ని సందర్శించి బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను, నియంత పాలనను ప్రజలకు చేరవేయాలని సీపీఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి, తొర్రి కొమురెల్లి మల్లు, తదితరులు పాల్గొన్నారు .

విద్యుత్ అధికారులు జాగ్రత్త వహించాలి

ఎంపీపీ చిలుక రవీందర్


మాట్లాడుతున్న ఎంపీపీ చిలుక రవీందర్

నవతెలంగాణ-చొప్పదండి: విద్యుత్ ఉన్నతాధికారులు, లైన్ మెన్‌ల నిర్లక్ష్యంతో రుక్మాపూర్ లో అసిస్టెంట్ లైన్‌మెన్ సాయి ప్రసన్న కుమార్ ప్రాణాలు పోయాయని చొప్పదండి ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు. విద్యుత్ షాక్‌తో సాయి ప్రసన్న కుమార్ చనిపోవడం దురదృష్టకరమని విచారణ వ్యక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ భద్రత సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ అధికారులు లైన్‌మెన్‌లకు చేతి తొడుగులు బూట్లు, ఆంటీ షాక్ కిట్లను సరఫరా చేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని , కుటుంబ భద్రతకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎంపీఓ రాజగోపాల్ రెడ్డి, ఏఈలు భూమయ్య, ఓంకార్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా లలితా దేవి



నవతెలంగాణ-కరీంనగర్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ లలితా దేవి బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ లలితా దేవి ఇంతకుముందు ప్రోగ్రాం ఆఫీసర్ డిస్ట్రిక్ ట్రైనింగ్ టీం హనుమకొండలో బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా లలితా దేవి సిబ్బందితో మాట్లాడుతూ.. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది అందరూ ఒక టీంగా పని చేసి జిల్లా ప్రజలకు అన్ని ఆరోగ్య సేవలు అందించడంలో, జిల్లాని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేద్దామని అన్నారు.

వీధి విక్రయ జోన్లను త్వరగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

నవతెలంగాణ-కరీంనగర్: వీధి విక్రయ జోన్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ, ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి వద్ద నిర్మిస్తున్న వీధి విక్రయ జోన్లను ఆమె సందర్శించి నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, పీడీ మెప్మా రవీందర్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ఈఈ, డీసీపీ, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లి ఆలయానికి విరాళం


విరాళం అందజేస్తున్న కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన ముదిరాజు కుల సంఘం సభ్యులు నూతనంగా నిర్మించుకుంటున్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి రూ.20 వేలను మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు, సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డికి ముదిరాజ్ కులస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బీనపెల్లి మొండయ్య, రైతు బంధు అధ్యక్షులు నాంపల్లి శంకరయ్య, బిఆర్ఎస్ నాయకులు కొలిపాక రాజమొగిలి, బీనపెల్లి శ్రీనివాస్, బీనపెల్లి బాలయ్య, కొలకాని సాయిలు, బొతు గంగాధర్, గుంటి రాములు, దుర్గం జంపయ్య, నాంపల్లి జగన్, కోయడ సమ్మయ్య,పోతుగంటి సంపత్, కొలకాని సాగర్, కొలకాని శేఖర్, అలువాల కనకరాజేశం, పార్నంది తిరుపతి, ముదిరాజ్ కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ చైతన్య యాత్రలో ఇంటింటికి కమ్యూనిస్టు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-సైదాపూర్: మండల కేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో సీపీఐ ప్రజా చైతన్య యాత్ర పోస్టర్ ను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ .. బీజేపీ ని దించండి-దేశాన్ని రక్షించండి అనే నినాదంతో యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ నెల 20న సైదాపూర్ మండలానికి చేరుకుంటుందని, సాయంత్రం బహిరంగా సభ ఉంటుందని చెప్పారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్నం సురేష్ తో పాటు మరో 200 మంది ఎర్ర చొక్కా కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఒడ్డు నాల వెంకటేష్, కొర్మీ పద్మయ్య, జడల రాజేశం, భాషవేణ శ్రీనివాస్, నలువల రవి, కొమ్ముల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వినోద్ కుమార్‌కి జ్ఞాపిక అందజేత


వినోద్ కుమార్‌కు జ్ఞాపిక అందిస్తున్న కార్పొరేటర్

నవతెలంగాణ-కరీంనగర్: బడుగు, బలహీన వర్గాలకు అందు బాటులో ఉండి నిరంతరం వారికి సహకరిస్తున్న ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్ కుమార్‌కి తన నివాసంలో కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ పనులను మొట్ట మొదట తన డివిజన్ అయిన కిసాన్ నగర్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి నిత్యం దళితులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న వ్యక్తి బోయినపల్లి వినోద్ కుమార్ అని అన్నారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో కేంద్రం నుంచి ఎన్నో అభివృద్ధి పనులను తీసుకొచ్చిన ఘనత వినోద్ కుమార్‌కే దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి మెమొంటోను అందజేశారు. కార్యక్రమంలో సంపతి అశోక్, తోడేటి బాబు, మారుముల్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్

పరిశ్రమను సిరిసిల్లలో ఏర్పాటు చేసుకోండి..



- విద్య సంస్థలు మీకు.. విష వాయువుల పరిశ్రమ మాకా.?
- ఇథనాల్ పరిశ్రమ స్థానంలో గతంలో నిర్మిస్తామన్న ఆస్పత్రిని, గురుకుల కళాశాల నిర్మించాలి
- రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఉద్యమిస్తుంటే
- కాంగ్రెస్ రాజకీయం చేస్తోందనడం హాస్యాస్పదం
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల

ఇథనాల్ పరిశ్రమను సిరిసిల్లలో ఏర్పాటు చేసుకోవాలని, విద్య సంస్థలు మీకు.. విష వాయువుల పరిశ్రమ మాకా అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడారు. ఇథనాల్ పరిశ్రమ తమ ప్రాంతంలో ఏర్పాటు చేయొద్దని 20 రోజులుగా రాజకీయాలకు అతీతంగా వెల్గటూర్ మండలంలోని పాశిగాం, వెంకటాపూర్, స్తంభంపల్లి వెల్గటూర్ గ్రామాల ప్రజలు ఉద్యమిస్తున్నా, వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా పనులు ప్రారంభించేందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ భూమి పూజ చేయడం సరికాదన్నారు. తొమ్మిది కోట్ల లీటర్ల విత్తనాలు ఉత్పత్తికి ఒక టీఎంసీ నీరు అవసరం అవుతుందని, సాగు నీరుతో పాటు హైదరాబాద్ ప్రాంతానికి తాగునీరు అందించే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి తీసుకున్న నీరు వినియోగించిన అనంతరం మళ్లీ అదే జలాశయంలోకి మళ్లీ స్తారన్నారు. వాస్తవ పరిస్థితిని పరిగణలోకి తీసుకోకుండా కాంగ్రెస్ రాజకీయంగా అడ్డుకోవాలని చూస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నరని అన్నారు. కాలుష్య ప్రభావిత పరిశ్రమ ఏర్పాటు చేసే టప్పుడు ప్రభావిత గ్రామాల ప్రజల అభిప్రాయాలను సేకరించడం తప్పనిసరి అనే నిబంధన కూడా మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లలో విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తూ.. కాలుష్యాన్ని విత్తనాలు పరిశ్రమలు మాత్రం మరోచోటికి ఎందుకు తరలిం చారని కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఇత్తనాలు పరిశ్రమ ఏర్పాటుకు సిరిసిల్లలో సైతం స్థలాన్ని పరిశీలించిన అక్కడే విత్తనాల పరిశ్రమ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. వెల్గటూర్‌లో ఎల్లంపల్లి జలాశయం అందుబాటులో ఉందని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయని చెబుతున్న కొండూరి రవీందర్రావు సిరిసిల్ల ప్రాంతంలో సైతం మిడ్ మానేరు అందుబాటులో ఉందనే విషయాన్ని మరిచారా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో పంట రుణాల పై నాలుగు శాతం దీర్ఘకాలిక మధ్య కాలిక రుణాలపై ఆరు శాతం రాయితీ రైతులకు ఇచ్చిన మాట వాస్తవమా కాదా రవీందర్ రావు చెప్పాలన్నారు. రైతుల పక్షాన నిలబడి మాట్లాడాల్సిన రవీందర్రావు పదవినీ కాపాడుకునేందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా రైతుల నోట్లో మట్టి కొట్టిన కొండురి రవీందర్ రావుకు మాట్లాడే హక్కు లేదు. తొమ్మిదేళ్లుగా రైతులకు పంట రుణాలపై నాలుగు శాతం వడ్డీ రాయితీ, దీర్ఘకాలిక మధ్య కాలిక రుణాలపై 6 శాతం రాయితీ ఇప్పించక పోయిన రవీందర్‌రావు టేస్కాబ్ చైర్మన్ గా కొనసాగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దక్కన్ షుగర్ ఫ్యాక్టరీలో 51 శాతం వాటా విక్రయించగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటు అనంతరం పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు చేపడతామని చెప్పడంతో పాటు, మేనిఫెస్టోలో సైతం పెట్టారని అన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం మిగిలిన నలభై తొమ్మిది శాతం వాటాను సైతం విక్రయించి పూర్తిగా ప్రైవేటుపరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సహకార సంస్థ ఆధ్వర్యంలో చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభిస్తామని మంత్రి కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. సహకార సంస్థలు మీ చేతిలోనే ఉన్నాయి కదా ఎందుకు పున ప్రారంభించడం లేదని నిలదీశారు. కేవలం 1000 కోట్లు విడుదల చేస్తే మూడు చక్కెర కర్మాగారాలు పునః ప్రారంభించవచ్చు అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే వలసలు తప్పవని, నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ కు హితవు పలికారు. కొప్పుల ఈశ్వర్ భేషజాలకు పోకుండా వాస్తవాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇప్పటికే 3వ టీఎంసీ పేరిట పెగడపెల్లి, గొల్లపల్లి, వెల్గటూర్ మండలాల్లో కోట్లాది విలువ భూములు సేకరించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ నిర్వాసితులకు సింగరేణిలో ఉద్యోగాలు ఇప్పించాలి. గతంలో భూ సేకరణలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, ఎండి మున్నా, చందా రాధా కిషన్, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్ పాషా, మొగిలి మహిపాల్ మారు గంగారెడ్డి సర్పంచులు శైలేందర్‌రెడ్డి, మురళి వెల్లటూరు మండల గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మె నోటీస్



ఎంపీఓకు ముందస్తు సమ్మె నోటీస్ అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

నాలుగేండ్లు పూర్తయినా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులేషన్ చేయకపోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 30 నిరవధిక సమ్మె వెళ్లనున్నట్టు పంచాయతీ కార్యదర్శులు ఎంపీవో కృపాకర్‌కు వినతి అందజేశారు. వారు ఇచ్చిన డిమాండ్లలో జూనియర్ పంచాయతీ కార్య దర్శులను వెంటనే రెగ్యులేషన్ చేస్తూ జీవో జారీ చేయాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్లుగా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్‌లో పరిగణించాలన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, రాకేష్, రాణి ,రమేష్ ,రాజశేఖర్, వినయ్, దివాకర్, సరిత, నిరోషా, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి : పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని పెగడపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీవో మహేందర్‌కు శనివారం పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. నాలుగేండ్లు పూర్తి చేసుకున్నప్పటికీ ఇప్పటికీ ప్రభు త్వం పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరి చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నదీమ్, ప్రధాన కార్యదర్శి వంశీ, ప్రేమలత, పద్మ లావణ్య, మంజుల, పీటర్, హేమంత్, నిఖిల్, రజిని, శ్రీకాంత్, మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీవో కు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు.

భవన నిర్మాణ కార్మికుల మహాసభను విజయవంతం చేయాలి

ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు హనుమంతు



నవతెలంగాణ-మేడిపల్లి

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జూన్‌లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు హనుమంతు పిలుపు నిచ్చారు. మేడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా కౌన్సిల్ సభ్యుడు మునుగూరి హనుమంతు అధ్యక్షతన జిల్లా భవన నిర్మాణ కార్మిక కార్యదర్శి రామిల రాంబాబు నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, లేబర్ కార్డులు ఎలా ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు జూన్‌లో మహాసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి ముక్రం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం. కిరణ్, జిల్లా సహాయకార కార్యదర్శి సభ్యులు ఎండి ఉస్మాన్ పాల్గొన్నారు .

ప్రజల దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలు

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



ప్రజల దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలు అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పాత బస్టాండ్ ప్రాంతంలో చింత సుధీర్- రోజా దంపతులు, నిహారికల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంజీవని చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. జగిత్యాల క్లబ్ పక్షాన జగిత్యాల పట్టణంలోని పలు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిలర్, క్లబ్ కార్యదర్శి ముస్కు నారాయణ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చుక్క నవీన్, ముస్కు నారాయణరెడ్డి, అడువాలా లక్ష్మణ్, తాజ్, గణేష్, మతిన్, వంశీ, అజార్, శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ ఇండ్లు పరిశీలన

నవతెలంగాణ-జగిత్యాల:

జగిత్యాల పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నుకపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అధికారులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ శనివారం పరిశీలించారు. అనంతరం జగిత్యాలలో నిర్మిస్తున్న అమర వీరుల స్తుపాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నెరవేర్చాలని సీఎం మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల, సహకారంతో నూకపల్లిలో 4520 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ నరేష్, డీఈలు మిలింద్, రాజేశ్వర్, పట్టణ యూత్ అధ్య క్షులు గిరి, వంశీ బాబు, అధికారులు ,నాయకులు పాల్గొన్నారు.

నటుడు పొలసాని వేణుకు కళాశ్రీ ఆత్మీయ సత్కారం



నవతెలంగాణ-జగిత్యాల టౌన్: ప్రముఖ రంగస్థల నటుడు, సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ పొలసాని వేణుగోపాల్‌రావు జగిత్యాలలో స్థానిక దరూర్ క్యాంప్‌లో విరంచి వర్మ దర్శకత్వంలో టైగర్ జితేందర్ రెడ్డి బయోపిక్ సినిమా షూటింగ్ వచ్చారు. పట్టణానికి చెందిన కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు, బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి, భారత్ సురక్ష సమితి అధ్యక్షుడు ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో శాలువ, బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూసారపు శ్రీనివాస్‌గౌడ్, పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, బెజ్జంకి సంపూర్ణ చారి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

డీఈ టెక్నికల్‌గా గంగారామ్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :

ఎస్ ఆఫీస్, విద్యుత్ ప్రగతి భవన్‌లో డీఈ టెక్నికల్‌గా కె. గంగారామ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఓ. శివరాం డీఈ మంథనికి బదిలీ అయ్యారు. గంగారాం గతంలో డీఈ మెట్టుపల్లిగా పని చేశారు.ఆ తర్వాత మంథనికి బదిలీ అయి, తిరిగి జగిత్యాలలోని ఎస్ఈ ఆఫీస్‌కు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా సర్కిల్ ఆఫీస్ సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడాకారులకు జెర్సీల అందజేత

నవతెలంగాణ-మల్లాపూర్



మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని క్రీడాకారులకు సింగిల్ విండో చైర్మన్ నెరెళ్ల మోహన్ రెడ్డి తన స్వంత నిధులతో క్రికెట్ క్లబ్ సభ్యులకు జెర్సిలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చేడు వ్యసనాలకు వైపు వెళ్లకుండా క్రీడా,సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఉన్నత శిఖరాలను చేరాలని కోరారు. జెర్సీల అందుకున్న క్రికెట్ క్లబ్ క్రీడాకారులు మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయి, డైరెక్టర్స్ అంజిరెడ్డి, రంజిత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లింగారెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రణయ్, విజయ్ పాల్గొన్నారు.

జెర్సీలను అందజేస్తున్న చైర్మన్

మన బస్తి మనబడితో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాల:

మన బస్తి, మన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 47,48వ వార్డు, టీఆర్‌నగర్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన బస్తి మనబడి కార్యక్రమంలో భాగంగా రూ.55 లక్షల నిధులతో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. జగిత్యాలలో అత్యంత వెనుకబడిన ప్రాంతం టీఆర్‌నగర్ అని మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.10 కోట్లతో పాఠశాలల మౌలిక సౌకర్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలలో నేడు ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన, విద్యార్థుల సౌకర్యార్థం పాఠ్య పుస్తకాలలో తెలుగు, ఆంగ్లం మాధ్యమాలలో అచ్చు వేయటం జరిగిందని తెలిపారు. గురుకుల పాఠశాలల ఏర్పాటు ద్వారా ఒక్కో విద్యార్థిపై లక్షకు పైగా ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గతంలో టీఆర్‌నగరలో వేసవి వస్తే నీటి టాంకర్‌లు కనిపించేవి అని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు చాంద్ పాషా,కూతురు రాజేష్, కమిషనర్ డాక్టర్ నరేష్, డిఈ రాజేశ్వర్, ఎంఈఓ గాయత్రి, మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

పెగడపల్లి ఎస్సైకి బీఆర్ఎస్ నాయకులు సన్మానం

నవతెలంగాణ- పెగడపల్లి :



పెగడపల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కుమారం స్వామిని శనివారం బిఆర్ఎస్ నాయకులు ఎస్సైని కలిసి మర్యాదపూర్వ శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు సాయిని రవీందర్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నాగుల రాజశేఖర్‌గౌడ్, బండారి కనకయ్య, ఇటిక్యాల కిరణ్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు,

దళిత అవార్డు పొందిన పేట భాస్కర్

నవతెలంగాణ- కోరుట్ల :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే దళితరత్న అవార్డును పట్టణానికి చెందిన ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్‌కు హైదరాబాద్ రవీంద్రభారతిలో శుక్రవారం అందజేశారు. అణగారిన వారిపై పోరాటం చేసినందుకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

రవీంద్ర ప్లే స్కూల్‌లో రంగోత్సవ్ 2కే 23

నవతెలంగాణ-జగిత్యాలటౌన్:



జగిత్యాల పట్టణంలోని రవీంద్ర ప్లే స్కూల్‌లో ఘనంగా " రంగోత్సవ్ 2కే23 " పేరిట వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులకు కనువిందు చేశారు. శివ తాండవం, ఆంజనేయస్వామి కథ పౌరాణిక రూపం, విద్యార్థుల తల్లులు చేసిన నత్యాలు, నర్సరీ పిల్లలు అమ్మ పాట పైన వారి తల్లులతో చేసిన నృత్యాలు అలరించాయి. ముఖ్యంగా " తండ్రి - తనయులు" అనుబంధం పైన చేసిన నాటిక చూపరులను ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సుమన్‌రావు, శ్రీధర్‌రావు, హరిచరన్‌రావు, మౌనిక- హరి చరణ్ రావు,రజిత,కిషన్, రాజుతో పాటు పోషకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



ఇబ్రహింపట్నం మండలంలోని యామాపూంలో ఇటీవల క్యాతం ముత్తమ్మ మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. మృతి చెందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వెంట కాంగ్రెస్ నాయకులు దామెర శ్రీనివాస్, క్యాతం రాజారెడ్డి,కోరుట్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, విఘ్నేష్,కాస దశరథం, కాస ప్రశాంత్, మోర్తాడి దేవారెడ్డి,క్యాతం తిరుపతి ఉన్నారు.

శ్వాస ఉన్నంత వరకూ రైతాంగానికి అండగా ఉంటా.!

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ-రాయికల్ :



రైతుల సమస్యలు తీరేవరకు శ్వాస ఉన్నంత వరకూ రైతాంగానికి అండగా ఉంటానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం రాయికల్ మండలంలోని కుమ్మరిపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పాలలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలిని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించేందుకు మొదటి సంతకం చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ ముడిచమురు ధరలు పెరిగిన సామాన్య ప్రజలపై భారం పడకుండా సిలిండర్‌పై రాయితీ, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాల పై వడ్డీ రాయితీ అందించి ప్రజలకు అండగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు, రాజిరెడ్డి, నాయకులు తిరుపతి, భూమయ్య జీవన్, రాజేందర్ నాయకులు పాల్గొన్నారు.

విట్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



వి-హబ్ సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-కరీంనగర్ : కరీంనగర్‌లోని స్థానిక వివేకానంద ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వీ-హబ్‌ను సందర్శించారు. విద్యార్థులకు ఉన్న ఆలోచన పద్ధతులను మరింతగా సానబెట్టి వారి కలలను సాకారం చేసుకునే దిశగా ఈ వీ-హబ్ టీం సభ్యులు వారికి సహాయ సహకారాలను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల వైస్ చైర్మెన్ మేచినేని అరవింద్‌రావు, అడిషనల్ డైరెక్టర్ బి.గోవింద రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి, ఏట సుధాకర్‌రావు, డీన్ ప్రదీప్ కుమార్‌లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

పారమితలో వార్షిక క్రీడల బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-కరీంనగర్ :



కరీంనగర్‌లోని స్థానిక పద్మనగర్‌లో గల పారమిత హెరిటేజ్ పాఠశాలలో వివిధ క్రీడలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాలల చైర్మెన్ డాక్టర్ ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల జీవితంలో క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారవ్వడానికి క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనుకర్ రావు, రాకేష్, వినోద్ రావు, వీయూఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాలల చైర్మెన్

సంతకాల సేకరణ

నవతెలంగాణ-కరీంనగర్ :



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కమిటీ పిలుపు మేరకు ఈనెల 17, సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, నియోజక వర్గ, జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కొమ్మెర తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పి నాన్చుడు ధోరణిని అవలంబిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 17, సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జర్నలిస్టులు పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా జాయింట్ సెక్రటరీ నరేష్, యూనియన్ సభ్యులు రాం ప్రసాద్, సంపత్, వినోద్, శంకర్ పాల్గొన్నారు.

సంతకాలు సేకరణలో మాట్లాడుతున్న తిరుపతి రెడ్డి

డంపింగ్ యార్డ్‌ను తరలించాలని ధర్నా



నవతెలంగాణ-రాయికల్ : నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే పొగ ద్వారా అనేక అనారోగ్యాలకు గురవుతున్నామని నివాసాలు లేని ప్రాంతాలకు తరలించాలని 8వ వార్డు ప్రజలు ఇటిక్యాల్ రోడ్డుపై బైఠాయించి శనివారం రాస్తారో చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ.. మూడేండ్లుగా డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే పొగ ద్వారా పిల్లలు శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుందని వాపోయారు. దుర్వాసనతో ఇండ్లలో ఉండే పరిస్థితి లేకుండా ఉందని తినడానికి కూడా ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. నివాస ప్రాంతాలకు ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్‌ను తీసివేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ చేరుకొని నివాసాలకు దూరంగా ఉండేలా డంపింగ్ యార్డ్ కు స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్‌కు వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కల్లెడ ధర్మపురి, మామిడి అశోక్,శంకర్,రాజారం,వెంకటేష్, పోచయ్య, రాజం, రాజశేఖర్, రాజు, నవీన్, శంకర్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-మల్లాపూర్:



ఇటీవల క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో మృతి చెందిన కొంపల్లి విష్ణు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని చెందాడు. కావున బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాన్క ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సాదుల, పార్టీ నాయకులు కాకర మాధవరెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పరామర్శిస్తున్న మానుక ప్రవీణ్

వరి పంట పొలాల పరిశీలన

నవతెలంగాణ-మల్లాపూర్



మండలంలోని గోర్రెపల్లీ గ్రామంలో చిరు సంచుల దశలో ఉన్న వరి రకం ఆర్ఎంఆర్ 31479, జేజీఎల్ 28639 వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారిని లావణ్య శనివారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయ శంకర్ విశ్వవిద్యాలయం పరిశోధన స్థానం నుండి వచ్చిన చిరు సంచుల దశలో ఉన్న ఆర్ఎస్ఆర్ 31479 అనే సన్న గింజ వరి రకం125రోజులలో జేజీఎల్ 28639 అనే దొడ్డు రకం 120 రోజులలో వరి కోతకు వస్తుందన్నారు. ఈ వరి కాండం తొలుచు పురుగు పాము పొడ తెగులు తట్టుకుంటుంది కావున రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆమె వెంట వ్యవ సాయ విస్తరణ అధికారి గజానంద్, రైతులు వెంకటరెడ్డి పన్నాల రవి, కంది రాజారెడ్డి, శేఖర్, నరేష్, నరసయ్య ఉన్నారు.

పరిశీలిస్తున్న ఏఓ లావణ్య

ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-మల్లాపూర్:



మండలంలోని రేగుంట గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ కళ్యాణంలో టీపీసీసీ డేలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్‌రావు, కాంగ్రెస్‌కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుందేళ్ళ నరసయ్య, ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్, నాయకులు సురకంటి తిరుపతిరెడ్డి, లింగారెడ పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే సమస్యలు పరిష్కారం

ఎంపీపీ గోలి శోభ సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-పెగడపల్లి

ప్రజల భాగస్వామ్యం తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీపీ గోలి శోభ సురేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 39 మాసాల పాటు ఉపాధి హామీ పథకంలో చేసిన పనులను తనిఖీ చేయడం కోసం వచ్చిన బృందంతో పాటు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏపీఓ వేణు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టిన పనులను తనిఖీ బందానికొ వివరించాలని, పని ప్రదేశానికి వెళ్లి వారు తనిఖీ చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తనిఖీ బృందానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ జిల్లా విజిలెన్స్ అధికారి చిన్నయ్య, అంబుస్ పర్సన్ కృష్ణారెడ్డి, ఎంపీవో మహేందర్, ఏపీవో వేణు, ఈసీ రమాపతి, ఎస్ఆర్‌పి రాఘవులు, టెక్నికల్ అసిస్టెంట్స్ రాజేశం, నాని, డిఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి

నవతెలంగాణ-పెగడపల్లి :

సీఎంఆర్ఎఫ్ పేదలు అండగా నిలుస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నామాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరని చెక్కులను మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ చిర్ర రజిత రమణాకర్, ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గంగరాజం, నాయకులు దేవయ్య, తిరుపతి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-వెల్గటూర్



మండలంలో పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం పోలీసులు పెట్రోలింగ్‌కు వెళుతుండగా టి జంక్షన్ సమీపంలోకి ఒక ఆటో కొన్ని బస్తాలతో అనుమానంగా కనిపించగా అందులోని బస్తాలు పరిశీలించగా ప్రజా పంపిణీ బియ్యం10 క్వింటాల్ పట్టుకున్నట్టు తెలిపారు. ఆటో పంచర్ అయి ఉండగా, అక్కడ ఎవరు లేకపోవడంతో ఎలాంటి వివరాలు తెలియలేదని తెలిపారు. ఆటోలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి వివరాలు తెలుసుకోగా ఆటో రాజారాంపల్లి గ్రామానికి చెందిన చింతల శ్రీనివాస్‌గా గుర్తించి, అతనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సామాజిక ఉద్యమాలకు సీఐటీయూ అండ

రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి


రాష్ట్ర ఉపాధ్యక్షులకు సంఘీభావ నిధి అందజేస్తున్న జిల్లా నాయకులు

నవతెలంగాణ - పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లాలో కార్మికుల వద్ద నుండి సేకరించిన సామాజిక ఉద్యమ సంఘీభావ నిధి 10వేల రూపాయలు శనివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి, భూపాల్‌కు జిల్లా నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి మాట్లాడుతూ నేటికీ సమాజంలో దళితుల పట్ల కులవివక్ష, అంటరానితనం, దాడులు, దౌర్జన్యాలు అనేక రూపాల్లో కొనసాగుతున్నాయని ఆందోళన వ్యకం చేశారు. బలహీన వర్గాలు, మహిళల పట్ల వివక్ష ఉందని, వీటికి వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మిక వర్గం తమ హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఐక్యం కాకుండా కులం, మతం అడ్డుగా ఉన్నాయన్నారు. వాటిని నిర్మూలించకుండా కార్మిక వర్గ ఐక్యత, సమసమాజ సాధన సాధ్యం కాదనేది సీఐటీయూ అవగాహనని, అందుకే రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక ఉద్యమాలకు అండగా నిలబడడానికి కార్మిక వర్గం నుండి నిధిని సేకరిస్తున్నామని చెప్పారు. ఇది రాష్ట్ర కమిటీ ద్వారా రాష్ట్రంలో సామాజిక సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కేవీపీఎస్ లాంటి సంస్థలకు అందజేస్తామని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మనువాద సిద్ధాంత విధానాల మూలంగా సమాజంలో కులం, మతం పేరుతో మరింత విభజన పెరుగుతుందని, దీని మూలంగా ప్రజల నిజమైన సమస్యలు పక్కదారి పట్టించి వారి పబ్బం గడుపుకోవడమే మోడీ ప్రభుత్వ విధానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాన్ని కార్మిక వర్గం, ప్రజలు అర్థం చేసుకొని భారత రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయ కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు మాట్లాడుతూ సమాజంలో ఉన్న అన్ని రకాల అని అణిచివేతలు, వివక్షలకు వ్యతిరేకంగా సీఐటీయూ ఉద్యమిస్తుందని, అందులో భాగంగానే సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో సామాజిక సమస్యలపై సీఐటీయూ ఉద్యమిస్తుందని అన్నారు. కార్మికుల్లో సామాజిక చైతన్యం నింపడం కోసమే సామాజిక నిధి సేకరించామని, సహకరించిన కార్మికులందరికీ జిల్లా కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, నాయకులు రామాచారి, జి.జ్యోతి, డి.కొమరయ్య, ఎన్.బిక్షపతి, సీహెచ్.అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్‌లైసెన్స్ రుసుం చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలి

రామగుండం నగర కమిషనర్ బి.సుమన్‌రావు

నవతెలంగాణ - గోదావరిఖని

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని డీఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ చెల్లింపుదారులందరూ వెంటనే నిర్ణీత రుసుం చెల్లించి 2023-24 ఆర్థిక సంవత్సరానికి రెన్యువల్ చేసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ బి.సుమన్‌రావు కోరారు. మార్చి 31 2023 తో గడువు తేదీ దాటి పోయినందున 25 శాతం పెనాల్టీతో జూన్ 31 వరకు చెల్లించ వచ్చని తెలిపారు. ఆ తరువాత జులై 1 నుండి 50 శాతానికి పెనాల్టీ పెరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో సుమారు 16వందల వ్యాపార సంస్థలు డీఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సి ఉందని తెలిపారు. వివరాలకు కార్యాలయ పని వేళలలో రామగుండం నగర పాలక సంస్థ సానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు ఆర్.నాగ భూషణం9866962708, జె.సునీల్ కుమార్ 8522854404ను సంప్రదించాలని సూచించారు.

అగ్ని ప్రమాదాల సమయంలో జాగ్రత్తలపై ప్రచారం

పెద్దపల్లి డివిజన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ - పెద్దపల్లి : అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నామని పెద్దపల్లి డివిజన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండోరోజు శనివారం అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అగ్ని ప్రమాదాల సమయంలో నియంత్రణకు చేయాల్సిన కార్యాచరణపై జిల్లాలోని ముఖ్యమైన ప్రదేశాల వద్ద అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డివిజన్ అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా రెండవ రోజు పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో అగ్ని ప్రమాదాలు సంభవించేందుకు కారణాలు, సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ మేరకు పోస్టర్లు, కరపత్రాలను పంపిణీ చేశామని చెప్పారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అనుసరించాల్సిన కార్యాచరణను అగ్నిమాపక సిబ్బంది వివిధ సాధనాలతో డెమో నిర్వహించి ప్రజలను చైతన్యపరిచినట్టు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ప్రధాన అగ్నిమాపకుడు బి.శ్రవణ్ కుమార్, వాహన చోదకుడు జి.శ్రీనివాస్, అగ్నిమాపకుడు పి.నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఓదెల

ఓదెల మండలం మడక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మ్యాకల సదయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. అతనికి నలుగురు కూతుళ్లు, ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి చనిపోవడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న పొత్కపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు స్పందించారు. శనివారం కుటుంబాన్ని పరామర్శి 7వేలా 200 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. దాతలు ఎవరైనా సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు ఇరుకుల్ల వీరేశం, పరుపాటి దేవెందర్‌రెడ్డి, పని సుదర్శన్, మారం తిరుపతిరెడ్డి, అంబాల కుమార్, రాచర్ల తిరుపతి, ఎండీ.షబ్బీర్, నల్లగోని వెంకటేష్ పాల్గొన్నారు.

11వ వేతన ఒప్పందం ఆలస్యానికి పూర్తి బాధ్యత కేంద్రానిదే

ఎస్‌సీఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యుడు మంద నర్సింహారావు


మాట్లాడుతున్న ఎస్‌సీఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు


గేట్ మీటింగ్‌లో పాల్గొన్న సింగరేణి కార్మికులు

నవతెలంగాణ - గోదావరిఖని

బొగ్గుగని కార్మికుల 11వ వేతన ఒప్పందం ఆలస్యానికి పూర్తి బాధ్యత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదేనని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యుడు మంద నర్సింహారావు అన్నారు. యూనియన్ ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి అధ్యక్షతన జిడికె 11వ గనిలో శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై దాడి జరుగుతుందని, డీపీఈ గైడెన్స్ పేరుతో వేతన ఒప్పందాలను ఆలస్యం, డీఏలో నష్టం చేయడం, కార్మిక చట్టాలను మార్చడం చేస్తున్నారని అన్నారు. వీటన్నింటిపై కార్మికుల పక్షాన సీఐటీయూ పోరాటం చేస్తుందని తెలిపారు. గని కార్మికుల పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 11వ వేతన ఒప్పందంలో 60 డిమాండ్లు పెట్టినప్పటికీ ఇప్పటికీ జరుగుతున్న చర్చలలో ఐదు సంవత్సరాల వేతన ఒప్పందం ఉండాలని, 19శాతం మినిమం గ్యారంటీ బెనిఫిట్‌తో అగ్రిమెంట్ చేసుకున్నట్టు చెప్పారు. మిగతా అలవెన్సులు, ఎల్ఎల్టిసిలు పెన్షన్ స్కీము, లీవులు, మెడికల్ స్కీం, తదితర మిగిలిపోయిన 58 డిమాండ్లపై 18న నిర్వహించే చర్చలలో, వాయిదాలు వేయకుండా పూర్తి స్థాయిలో అగ్రిమెంటు జరగడం కోసం సీఐటీయూ కృషిచేస్తుందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తి విఫలం చెందుతుందని, రెండు సంవత్సరాల నుంచి పోరాడుతున్నా ఇప్పటివరకు మంచినీటి సమస్య పరిష్కరించకుండా తమాషా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికవాడలలో ఎక్కడికి వెళ్లినా డ్రైనేజీ, రోడ్లు తదితర అనేక సమస్యలతో కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. క్వార్టర్‌లో ఉంటున్నందుకు కార్మికుడు సంవత్సరానికి 80వేల రూపాయల వరకు రికవరీ అవుతున్నాయని, 50 సంవత్సరాలు పైబడిన క్వార్టర్స్, కూల్చివేసి డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్స్ నిర్మించి ఇవ్వాలని, కార్మికులందరికీ 250 గజాల స్థలం కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి వడ్డీ లేని 20లక్షల రుణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సొంతిల్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మెండే శ్రీనివాస్, ఆరేపల్లి రాజమౌళి, జెల్ల గజేంద్ర, అన్నం శ్రీనివాస్, ఇప్పలపల్లి సతీష్, మొగిలి, మహేందర్, మునుకుంట్ల రామన్న, తిరపతి రెడ్డి, శివ రాంరెడ్డి, రాజేందర్‌రెడ్డి, సుమన్, కుమార్, తదితరులున్నారు.

సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయండి

సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : సీపీఐ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా 'బిజెపి కో హటావ్... దేశ్‌కో బచావ్' అనే కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 22న ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట, వీర్నపల్లి, వేములవాడ మండలాలలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వేములవాడ పట్టణంలో సీపీఐ జాతీయ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంతం రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమ నాగరాజు, ఏఐటియూసి జిల్లా నాయకుడు ఖానాపురం అరుణ్ పాల్గొన్నారు.

చిన్నారులకు సీపీఐ(ఎం) నాయకుల శ్రద్ధాంజలి



నవతెలంగాణ - గోదావరిఖని

రామగుండం 3వ డివిజన్ న్యూ పోరాటపల్లికి చెందిన సాయికిరణ్, ఉమామహేశ్వర్, విక్రమ్ మేడిపల్లి శివారులోని చెరువులో ఈతకు వెళ్లి నీటిలో మునిగి మృతిచెందారు. వారికి ఇందిరమ్మ కాలనీ భూ పోరాట కేంద్రం వద్ద సీపీఐ(ఎం) నాయకులు శనివారం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చెరువులు కుంటల వద్ద ప్రమాద బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ ఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి ఎం.రామాచారి, 2వ డివిజన్ కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాయకులు రమణ, సురేష్, దేవేంద్ర, భాగ్య, సుజాత, మహాలక్ష్మి, స్వప్న తదితరులున్నారు.

రామగుండం లయన్స్ క్లబ్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - గోదావరిఖని : రామగుండం లయన్స్ క్లబ్‌కు మొట్టమొదటిసారి మహిళా నాయకత్వం ఎన్నికైంది. 2023-24కు నూతన కమిటీలో మహిళలను ఎన్నుకున్నారు. నామినేషన్ కమిటి చైర్మన్ లయన్ మేడిశెట్టి గంగాధర్ అధ్యక్షతన రామగుండం లయన్స్ భవన్‌లో సమావేశం జరిగింది. 2023-24 లయనిస్టిక్ సంవత్సరానికి అధ్యక్షులుగా లయన్ తానిపర్తి విజయలక్ష్మిగోపాల్‌రావు, ఉపాధ్యక్షులుగా లయన్ కజాంపురం జయప్రదరాజేందర్, కార్యదర్శిగా లయన్ బంక కళావతిరామస్వామి, కోశాధికారిగా లయన్ మనీషా అగర్వాల్‌ను ఎన్నుకున్నారు.

గోదావరి బ్రిడ్జిపై ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్తల దీక్ష

నవతెలంగాణ - గోదావరిఖని : ఆత్మహత్యలకు నిలయంగా మారిన గోదావరి బ్రిడ్జిపై ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్తలు శనివారం ఉదయం 8గంటల నుంచి ఒక రోజు నిరసన దీక్ష చేసి, ఫ్లకార్డులతో నల్లబెలూన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ మాట్లాడుతూ గోదావరి నదిలో దూకి చేసుకునేవి ఆత్మహత్యలు కాదని, నగర పాలక సంస్థ హత్యలని ఆయన ఆరోపించారు. నెల రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు రేణిగుంట్ల నరేంద్ర, బూడిద హర్ష, సిహెచ్.వివేక్, వెంకటేష్, నివాస్, కార్తీక్, రాజు, వెంకటేష్ తదితరులున్నారు.

దళిత రత్న అవార్డు అందుకున్న కాంపెల్లి



నవతెలంగాణ - గోదావరిఖని : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ 14న ఇచ్చే దళిత రత్న అవార్డుకు ఎంపికైన ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ అవార్డును శనివారం అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో తెలంగాణ మహనీయుల జయంత్యుత్స వ కమిటీ రాష్ట్ర చైర్మన్ మేడిపాపయ్య, వర్కింగ్ చైర్మన్ శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య చేతుల మీదుగా కాంపల్లి సతీష్‌కు అవార్డు అందజేశారు.

కళాకారులకు మాజీ సర్పంచ్ పద్మజనార్ధన్ రూ.50వేల విరాళం



నవతెలంగాణ - ధర్మారం : మండల కేంద్రంలో చిరుత రామాయనం నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా కళాకారులకు స్థానిక మాజీ సర్పంచ్ దేవి పద్మజనార్ధన్ శనివారం రూ.50వేల విరాళం అందజేశారు. వారివెంట దేవి అఖిల్, దేవి అఖిల, తదితరులు ఉన్నారు.

కొలనూరులో స్వశక్తి అభియాన్ కార్యక్రమం

నవతెలంగాణ - ఓదెల : ఓదెల మండలం కొలనూరు గ్రామంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు శనిగరపు రమేష్ అధ్యక్షతన బూత్ స్థాయి స్వశక్తి సంపర్క అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, నేరేళ్ల మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగన్న హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మీస అర్జున్‌రావు, కర్రె సంజీవరెడ్డి, ఆది కేశవరావు, తాజ్, కుక్కల మహేందర్, పుల్ల సదయ్య, పృథ్వీరాజ్, వీరాస్వామి, అక్షయ్, భిక్షపతి, శ్రీకాంత్, సునీత, ప్రమీల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేత్రదాతకు సంస్మరణసభ

నవతెలంగాణ - ఓదెల : ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన నేత్రదాత మ్యాకల సదయ్యకు సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో శనివరం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు. అవయవ, శరీర, నేత్ర దానాలపై కరుణాకర్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఇద్దరికి చూపును ప్రసాదించిన నేత్ర దాత కుటుంబ సభ్యులు భార్య వజ్ర, కూతుర్లు మేఘన, స్పందన, ప్రగతి, ప్రణయకు దాసరి శంకరయ్య, లంక సదయ్య, తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, త్రివేది పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

28 నుండి నిరవధిక సమ్మె
మండల పరిషత్ అధికారికి వినతి, నోటీసు


ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఎంపీడీఓను కోరారు. టీఎస్‌పిఎఫ్ ఆదేశాల మేరకు మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం ఎంపీడీఓ లచ్చాలుకు వినతిపత్రం ఇచ్చారు. అలాగే ఈ నెల 28 నుండి నిరవధిక సమ్మెకు దిగుతున్న సమ్మె నోటీసులు కూడా అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమను విధుల్లోకి తీసుకునేటప్పుడు మూడు సంవత్సరాల అప్రెంటిస్ పీరియడ్ ఉంటుందని తెలిపి మరో సంవత్సరం పెంచిందన్నారు. కాని ఆ కాల పరిమితి కూడా ముగిసిందన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని స్థానిక మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు వారు తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీఓ విడుదల చేయాలని, గడిచిన 4 సంవత్సరాల ప్రొబేషనరి కాలన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతి కార్యదర్శులను అందరినీ జేపీఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్‌గా పరిగణించాలని, వారిని కూడా రెగ్యులర్ చేయాలని కోరారు. పంచాయతి కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ని నిర్ధారించి ప్రకటించాలి. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియమకాలు చేపట్టాలి. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలి. 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పర బదిలీలు, స్పౌస్ బదిలీలకు అవకాశము కలిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 28 నుండి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరము నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు సమ్మె నోటీసులు అందేసినట్లు వారు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని వల్లంపట్లలో పెంటల అఖిలకు రూ.14వేలా 500, పెంటల మల్లయ్యకు 14వేలు, జంగిటి మమతకు 18వేలు, కొండికొప్పుల మహేందర్‌కు 9వేలు, చింతల సౌజన్యకు రూ.24వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం అందజేసినట్టు సర్పంచ్ కేతిరెడ్డి అనసూయవెంకటనర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాయిని స్రవంతిరమేష్‌గౌడ్, ఐరెడ్డి మల్లారెడ్డి, పండుగ భాస్కర్, జంగిటి ప్రశాంత్ పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ వేణు

నవతెలంగాణ - ఇల్లంతకుంట

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో నూతన భవన నిర్మాణానికి సిరిసిల్ల జెడ్పీ వైస్ చైర్మన్ వేణు శనివారం స్థలాన్ని పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు పరిశీలించామని తెలిపారు. మండలంలోని 33 గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసమే రూ.కోటీ 50లక్షలతో అదనపు భవనం నిర్మిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాగ్యలక్ష్మిబాలరాజు, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, వైద్యాధికారి డాక్టర్ శరణ్య, ఆర్‌అండ్‌బీ ఏఈ కిరణ్, రఘు, కాంట్రాక్టర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

మాజీ సర్పంచులకు దళితరత్న అవార్డులు



నవతెలంగాణ - ముస్తాబాద్ : మండలానికి చెందిన పలువురికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డులు అందజేశారు. తెర్లుమద్ది మాజీ సర్పంచ్ ఈసరి కృష్ణ, చికోడు మాజీ సర్పంచ్ కాంపల్లి శ్రీనివాస్, మొరాయిపల్లె మాజీ ఉపసర్పంచ్ పిట్ల చంద్రం, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, దళిత నాయకులు ప్యారం నరసయ్య, జంగా భూమరాజు శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అవార్డులు అందుకున్నారు.

వైద్యానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - జూలపల్లి : జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొంగాని రాజేశం వైద్యానికి కొలుముల ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు కొమ్ము రాజేశం, సర్పంచ్ ఈర్ల మల్లేశం, కచ్చు బీరయ్య, మాజీ ఎంపీటీసీ పప్పు కుమార్, గాండ్ల రాజు, తదితరులు ఉన్నారు.

14 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్

నవతెలంగాణ - మంథని : లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు, లయన్స్ ఐ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యుడు పూదరి దత్తగౌడ్ ఆధ్వర్యంలో 14 మందికి ఉచితంగా కంటి శుక్లం ఆపరేషన్లు చేసినట్టు తెలిపారు. వారికి ఉచిత రవాణా తోపాటు భోజన వసతులు కల్పించినట్టు దత్తగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో విజన్ ఐ కేర్ మంథని నిర్వాహకులు గౌస్ హుస్సేన్, షంషీర్ పాల్గొన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకోవాలి

న్యాయమూర్తి భారతి


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి భారతి

నవతెలంగాణ - మంథని : అంబేద్కర్ భారత ప్రజలందరికీ సమాన హక్కులు బాధ్యతలు కల్పించారని రాజ్యాంగంలో పొందపరిచిన అన్నింటిని ప్రజలు ఉపయోగించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఈ.భారతి అన్నారు. శనివారం మంథని న్యాయ ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి భారతి అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటుచేసి మాట్లాడారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మండల న్యాయ సేవ అధికార సంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన మంథని బాలికల ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, కె.సదన్ కుమార్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై అదనపు వరకట్నం కేసు

నవతెలంగాణ - గంభీరావుపేట : అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్న భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసినట్టు గంభీరావుపేట ఎస్ఐ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన జంపల్లి లావణ్య వివాహం గూడూరు గ్రామానికి చెందిన జంపల్లి మల్లయ్య పెద్ద కుమారుడు రవితో 2002 సంవత్సరంలో జరిగింది. వివాహ సమయంలో సుమారు రూ.లక్షా 50వేల నగదుతో పాటు ఆరు తులాల బంగారం ఇచ్చారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. 2007 వరకు బాగానే ఉన్నారు. తర్వాత భర రవి, అత్తమామలు మల్లవ్వ, మల్లయ్య రూ.5లక్షల అదనపు కట్నం తేవాలంటూ శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారు. ఇంటి నుండి పంపించడంతో శనివారం గంభీరావుపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితులపై గృహ హింస చట్టం, అదనపు వరకట్నం కింద కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామర్శ

నవతెలంగాణ - ముత్తారం : ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన చాంద్ పాషా రెండవ కోడలు తీయా కౌసర్ శనివారం మృతి చెందింది. ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన బిరుదు ప్రభాకర్ మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎంపిటిసి దొడ్డ గీతారాణి, నాయకులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్యదర్శిని అడ్డుకుని పందులను వదిలివేసిన పెంపకందారులు



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పందులు స్వైర విహారం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది శనివారం పందులను తరలిస్తుండగా పెంపకందారులు అడ్డుకొని పంచాయతీ సిబ్బందిని బెదిరించినట్లు సిబ్బంది పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన కూలీలను గ్రామపంచాయతీ సిబ్బంది రప్పించి వారితో 25 పందులను పట్టుకొని వ్యానులో కామారెడ్డి వైపు తరలిస్తుండగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన పందుల పెంపకందారులు వ్యానును అడ్డుకొని అందులో తరలిస్తున్న పందులను వ్యాను నుంచి వదిలివేశారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శిని, కూలీలతో పందులను పట్టించే సిబ్బందిని, పందులను పట్టుకున్న కూలీలను బెదిరించారు. నానా బూతులు తిట్టి తమ విధులను ఆటంకపరిచారని వారిపై చట్టరీత్య చర్య తీసుకొవాలని పంచాయతీ కార్యదర్శి దేవరాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ముదిరాజ్ మండల అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన దేశ్పాండే ఆంజనేయులును ముదిరాజ్ కులస్తులు శనివారం సన్మానించారు. పెద్దమ్మ తల్లికి పూలదండలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఉత్తరాల గంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలవేని రాజయ్య, ఉపాధ్యక్షుడు పడిగే నారాయణ, ప్రధాన కార్యదర్శి రేండ్ల రవి, ఇమ్మడి రామచంద్రం, బాల మల్లయ్య, హనుమాండ్లు, అల్లే రాజు, లీగల్ అడ్వైజర్ లాలా బాలు, బొమ్మనవేణి సత్యం, శ్రీనివాస్, బాల లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు ఉత్తరాల గంగయ్య, వజ్రవ్వ, బాలవ్వ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సామాజిక శ్రేయస్సుకు పరిశ్రమిద్దాం

మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి

నవతెలంగాణ - మంథని : సామాజిక శ్రేయస్సు కోసం పరిశ్రమిద్దామని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. శనివారం మంథని అంబేద్కర్ చౌక్‌లో విభిన్న సమస్యల ప్రస్తావనతో సామాజిక సౌరభాలు స్వచ్ఛంద స్ఫూర్తి సంస్థ మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ప్రచురించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంథని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం నిర్వహించే సమావేశంలో అందరూ పాల్గొనాలని కోరారు. మేడగోని రాజమౌళిగౌడ్, రామడుగు మారుతిరావు, వొల్లాల అశోక్, గట్టు జయప్రకాష్, అడిచర్ల సమ్మయ్య పాల్గొన్నారు.

నిధుల వినియోగంపై సమావేశం

నవతెలంగాణ - ముత్తారం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ప్రతి గ్రామానికి 10 లక్షల నిధులు ఇస్తామని ప్రకటించారు. దానిలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి 10 లక్షల నిధులు మంజూరు కావడంతో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, ఎంపీడీవో కలికోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఈ నిధులను వివిధ అభివృద్ధి పనులకు వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ వేణుమాధవ్, పంచాయతీ ఏఈ రాధ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచులు నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్‌రావు, గాదం స్రవంతి శ్రీనివాస్, సముద్రాల రమేష్, ఎంపీటీసీలు బియ్యాని శ్యామల సదానందం, అల్లం తిరుపతి, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్‌లో పనులను ప్రారంభించిన సర్పంచ్


పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం

సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసిపి 3 ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల్లో రేమిడియేషన్ ప్లాన్ ద్వారా కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట్ గ్రామ పంచాయతీకి కేటాయించిన ఐదు బోర్‌వెల్ డ్రిల్లింగ్ పనులను సర్పంచ్ కొండ వెంకటేష్ శనివారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ గ్రామాల అభివృద్ధికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాఆరోగ్య దృష్ట్యా ఉచిత మెడికల్ క్యాంప్‌లు, యువతకి లైట్ మోటర్ వెహికిల్ డ్రైవింగ్ శిక్షణ, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం, కుట్టు మిషన్ శిక్షణ తరగతులు కూడా ఉచితంగా నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగాల కుమార్, వార్డు సభ్యులు ఎద్దు రాజయ్య, కుమ్మరి జయ, చీటీ పద్మ, చిమ్మనవేన మల్లేష్, గోసిక స్వామి, చొప్పరి రాధ, బీఆర్ఎస్ నాయకులు గొడిశెల సంపత్, బైరీ అంజయ్య, కమ్మటి సాయి, ఐట్ల పవన్ కళ్యాణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనందచారి తదితరులున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : సిరిసిల్ల డీఈఓ రమేష్

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వంట నిర్వాహకులు నాణ్యమైన భోజనాన్ని వండి అందించాలని సిరిసిల్ల డీఈఓ రమేష్ సూచించారు. తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలను శనివారం డీఈఓ సందర్శించారు. ఆరోతరగతి నుండి 9వ తరగతి వరకు నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు - మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులను పరిశీలించారు. విద్యార్థుల, ఉపాధ్యాయులు హాజరు రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను తీసుకువచ్చి వండి విద్యార్థులకు అందించాలని వారికి సూచించారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె

కమిషనర్ హామీతో విరమణ

నవతెలంగాణ - సిరిసిల్ల

తమ సమస్యలు పరిష్కరించాలని శనివారం సిరిసిల్ల మున్సిపల్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధిలో ముందుంటూ జాతీయస్థాయి అవార్డులు అందుకుంటుందన్నారు. మున్సిపల్‌లో ప్రతినిత్యం కార్మికులు కష్టపడి పనిచేస్తేనే ఈ అవార్డులు వస్తున్నాయని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కష్ట పడుతున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, పాలకవర్గం పట్టించుకోవడం లేదని సిరిసిల్ల మున్సిపల్ కార్మికులు ఆవేదనను వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మూషం రమేష్, కోడం రమణ మాట్లాడుతు.. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కేటీఆర్ ప్రత్యేక నిధులు విడుదల చేసి కార్మికులకు పెండింగ్లో ఉన్న పీఆర్సీ ఏరియస్ బకాయిలను అందించి, సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మున్సిపల్ కార్మికుల సమస్యలను కమిషనర్ ముందు లేవనెత్తారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం పెంచిన 11వ పీఆర్సీ ప్రకారం 8నెలల పెరిగిన పీఆర్సీ ఏరియాస్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. 2009 నుండి 2012 వరకు మూడు సంవత్సరాల పిఎఫ్ డబ్బులు కార్మికుల వ్యక్తిగత పిఎఫ్ ఖాతాలలో జమ చేయాలన్నారు. విలీన గ్రామాల్లో పనిచేస్తున్న 33 మంది కార్మికుల మూడు సంవత్సరాల పిఎఫ్ డబ్బులు రాలేదని తెలిపారు. ఒక నెల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ పథకం కూడా ఇంకా ప్రారంభించని పరిస్థితి ఉందన్నారు. సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య స్పందించి వచ్చే మే నెల నుండి వేతనాలతో పాటు పిఆర్సీ బకాయిలను కూడా ఒక్కోనెల జతచేసి అందిస్తామన్నారు. అదేవిధంగా పిఎఫ్ పెండింగ్ సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామనిహామీ ఇవ్వడంతో మున్సిపల్ కార్మికులు సమ్మె విరమించి విధులకు హాజరయ్యారు.



సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు, మాట్లాడుతున్న నాయకులు

ప్రతి మండలానికి మంత్రి కేటీఆర్ మాఫియాలు

కాంగ్రెస్ నాయకుడు చీటీ ఉమేష్‌రావు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి మండలానికి మంత్రి కేటీఆర్ మాఫియాలను తయారు చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీటీ ఉమేష్‌రావు ఆరోపించారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో శాంభవి స్టోన్ క్రషర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా చీటీ ఉమేష్‌రావు మంత్రి కేటీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లెల్ల గ్రామ శివారులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు స్టోన్ క్రషర్‌ను అక్రమంగా నడిపిస్తున్నారని ఆరోపించారు. ఈ స్టోన్ క్రషర్ వల్ల చుట్టుపక్కల బోరు బావులు, పొలాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఈ క్రషర్‌పై రైతులు ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రషర్‌లో మంత్రి కేటీఆర్‌కు సంబంధించిన కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పర్సనల్ సెక్రటరీ, మైనింగ్ ఏడీ ఉన్నట్లు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ క్రషర్‌ను వెంటనే మూసి వేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు.



క్రషర్‌ను సందర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆసుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ - మంథని : మంథని ప్రభుత్వ ఆసుపత్రికి రెండు సంవత్సరాల నుండి నిధులు కేటాయించకపోవడంతో ఆస్పత్రి అభివృద్ధికి, పేషంట్ల వసతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు కేటాయించాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. మంథని ఆసుపత్రికి సంబంధించిన సమస్యలు, వసతులపై శనివారం నిర్వహించిన సమీక్షలో ఆసుపత్రి కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొని పలుఅంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్యశాల, మాత శిశు కేంద్రంలో మౌలిక వసతులు లేక పేషెంట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి నిధులు కేటాయించాలని కోరారు. పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యం కోసం వచ్చిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిత్యం డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. మంథని ప్రాంతంలో ఎక్కువగా కోతులు గాయపరుస్తున్నందున వారికి సంబంధించిన, పాయిజన్, స్నేక్ బైట్స్ ట్రీట్మెంట్ ఇంజక్షన్స్ అందుబాటులో ఉంచుకొని తొందరగా అందించాలని చెప్పారు. ఆసుపత్రి, మాత శిశుకేంద్రంలో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బందికి 8నెలలుగా వేతనాలు అందలేదని తమ దృష్టికి వచ్చిందని, వెంటనే అందజేయాలన్నారు. సమావేశంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోడు పట్టాలు ఇవ్వాలని లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట నిరసన



నవతెలంగాణ - సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం జై సేవాలాల్‌రెడ్డి తండా గ్రామానికి చెందిన సుమారు వందమంది పోడు భూమి బాధితులు పోడు పట్టాలు ఇవ్వాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇస్తామని, తెలంగాణ ప్రభుత్వం పోడు వ్యవసాయానికి సంబంధించి సర్వేలు నిర్వహించిందన్నారు. ప్రభుత్వం పోడుభూమి పట్టాలు ఇవ్వకముందే అటవీశాఖ అధికారులు తాము సాగు చేసుకుంటున్న భూమిలో మొక్కలు నాటే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తడి పంట పొడి పంట పేరుతో విభజించి అర్హులు అనర్హులు అని విభజిస్తున్నారని ఆరోపించారు. తాము భూమిలేని నిరుపేదలమని, కచ్చితంగా పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మంగ నాయక్, పాపారావు నాయక్, రాజు నాయక్, నారాయణ నాయక్, అమృత, యమునా, తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల ప్లీనరీని విజయవంతం చేయండి

పెద్దపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డి భాస్కర్, పోగుల విజయ్ కుమార్



సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యవర్గం

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : తెలంగాణ రాష్ట్ర ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించే ప్లీనరిని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్ కోరారు. శనివారం స్థానిక సిరి ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లీనరీ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలోని ఫొటోగ్రాఫర్ల సమస్యలు, సంఘం అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ కోసం ప్లీనరీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జిల్లాలోని రాష్ట్ర అసోసియేషన్ శాశ్వత సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, పెద్దపల్లి మండల అధ్యక్షుడు వనపర్తి శ్రీనివాస్, జిల్లా గౌరవ సలహాదారులు పల్లెర్ల ఉదయ్,తూర్పాటి జగన్,కుర్మ రమేష్ బాబు, తాత రాజు, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివిఆర్ తులసి, మహిళా విభాగం జిల్లా ఇన్‌చార్జి రెడ్డి రోజారాణి, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రికి అంబేద్కర్ ప్రతిమ అందజేసిన జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ - మంథని

హైదరాబాద్‌లో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణలో కీలక పాత్ర పోషించి సక్సెస్ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ బీఆర్ అంబేద్కర్ ప్రతిమను అందజేశారు. హైదరాబాద్‌లోని మినిష్టర్స్ క్వాటర్స్‌లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎన్నికలు ఇష్టం లేకపోతే అన్ని కార్మిక సంఘాలతో సంప్రదించాలి

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

నవతెలంగాణ - గోదావరిఖని : సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం ఇష్టం లేకపోతే ఎన్నికలు రద్దు చేసి, అన్ని కార్మిక సంఘాలతో కార్మికుల సమస్యలపై సంప్రదింపులు జరపాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్లో జరిగిన ఏఐటియుసి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదకొండవ వేజ్ బోర్డు ఒప్పందం కేంద్ర ప్రభుత్వం వల్లే ఆలస్యం జరుగుతుందని ఆరోపించారు. సింగరేనిలో కాంట్రాక్టు కార్మికులకు న్యాయంగా రావాల్సిన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షుడు ఎల్.ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శి కే.రాజ్ కుమార్, వైవి.రావు, నాయకులు ఆరెల్లి పోషం, మడ్డి ఎల్లా గౌడ్, రంగు శ్రీనివాస్, తదితరులున్నారు.

ఏఐటీయూసీలో నియామకాలు

ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల్లో నూతన నియామకాలను చేపడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో శనివారం జరిగిన సమావేశంలో ప్రకటించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ రీజియన్ క్లరికల్ ఇన్‌చార్జిగా కే.శ్రీనివాసరావును, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ రీజియన్ ఇన్‌చార్జిగా బుర్ర తిరుపతిని, సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ ఇన్‌చార్జిగా తాని రాజబాబు నియమిస్తున్నట్లు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ జనరల్ బాడీ సమావేశం



నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న సోమారపు లావణ్యఅరుణ్ కుమార్

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం : లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. క్లబ్ వార్షిక ప్రణాళికపై చర్చించారు. రాబోయే 2023-2024 వార్షిక సంవత్సరానికి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మగువ ప్రెసిడెంట్‌గా డాక్టర్ లక్ష్మి వాణిని, సెక్రటరీగా గాలి సునీతను, ట్రెజరర్‌గా అట్లూరి శశిని ఎన్నుకున్నారు. అనంతరం సోమారపు లావణ్య లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం, లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ, స్ఫూర్తి క్లబ్స్‌కి జోన్ చైర్ పర్సన్‌గా ఎన్నికైనందుకు క్లబ్ సభ్యులందరు అభినందనలు తెలిపారు. బత్తుల తేజస్వి, డాక్టర్ వనజ రాపోలు, గాలి సునీత, రంగు శ్వేత, దుబ్బసి లలిత మల్లేష్, రజిత, డాక్టర్ సంక్షేమ, మాతంగి రేణుక, అర్చన, స్వరూప తదితరులున్నారు.

పాఠశాలకు ఫర్నీచర్ వితరణ

నవతెలంగాణ - వీర్నపల్లి

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో వైస్ ఎంపీపీ ఇసంపల్లి హేమ భర్త దేవేందర్ మృతిచెందాడు. ఆయన జ్ఞాపకార్థం పాఠశాలకు ఫర్నీచర్‌ను సర్పంచ్ గొర్రె కరుణరంజిత్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవేందర్ జ్ఞాపకార్థం రూ.13వేల విలువైన ఫర్నీచర్‌ను ఆయన బావమరిది అరెళ్ళ కృష్ణ ప్రాథమిక పాఠశాలకు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గౌతమి, ఎస్ఎంసీ చైర్మన్ నగరపు దేవేందర్, సిఆర్‌పి శ్రీలత, అంగన్వాడీ టీచర్ నలిమేటి సుశీల, నాయకులు ఇసంపల్లి కొమురయ్య, నలిమేటి నాగరాజు, గుజ్జరి బాలకృష్ణ, గొల్లపల్లి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యదర్శులను రెగ్యులరేజేషన్ చేయాలి

నవతెలంగాణ - వీర్నపల్లి : గ్రామ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేయాలని మండల సంఘం అధ్యక్షుడు బానోతు రాజు ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీఓ నరేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, లేకుంటే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 28 నుంచి సమ్మె చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ప్రవీణ్, కోశాధికారి ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కార్యదర్శులు ఉన్నారు.



వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

నిత్యావసర సరుకులు వితరణ

నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండలం బంజేరు గ్రామానికి చెందిన బట్టు పిర్య తండ్రి సక్రియ అనారోగ్యంతో మృతిచెందాడు. ఆ కుటుంబాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా కార్యదర్శి తిరుపతి నాయక్, జిల్లా యూత్ అధ్యక్షుడు ప్రకాష్‌నాయక్ శనివారం పరామర్శించి, 25 కిలోల బియ్యం, రూ.4వేలు అందజేశారు.

మంథనిలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ - మంథని : సర్వ మతాల సాంప్రదాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అందరిని గౌరవిస్తుందని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. శనివారం మంథని జామ మసీదులో ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండి ప్రకాష్, ఆర్ఐ రాజిరెడ్డి, ఎంపీపీ కొండ శంకర్, జెడ్పిటిసి సుమలత, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతుబంధు సమితి అధ్యక్షుడు ఆకుల కిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, నాయకులు శంకర్ లాల్, ఏగోలపు శంకర్‌గౌడ్, బత్తుల సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ రైస్ ఆరోగ్యానికి అన్ని విధాలుగా మేలు

జిల్లాలోని రేషన్ షాపుల్లో ఈ నెల నుంచి పంపిణీ

సిరిసిల్ల అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్

నవతెలంగాణ - సిరిసిల్ల

జిల్లాలోని అన్ని రేషన్ షాపుల్లో ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ ప్రజల ఆరోగ్యానికి అన్ని విధాలుగా మేలు చేస్తుందని సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఫోర్టిఫైడ్ రైస్ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుపుతూ ముద్రించిన పోస్టర్‌ను అదనపు కలెక్టర్ పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల్లో రక్తహీనత, పిల్లల్లో ఎదుగుదల లోపానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజా పంపిణీలో భాగంగా వినియోగదారులకు అందిస్తున్న సాధారణ రేషన్ బియ్యానికి బదులు పోషకాలు గల బలవర్ధక బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్) పంపిణీని ఈ నెల నుంచి చేపడుతుందన్నారు. గతేడాది నుంచే మొదటి ఫేజ్‌లో కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్‌లో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందన్నారు. ఈ నెల నుంచి రాజన్న సిరిసిల్ల సహా మరో 7 జిల్లాలో రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఫోర్టిఫైడ్ రైస్ బహిరంగ మార్కెట్‌లో కిలోకు రూ.65 ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ఈ మొత్తాన్ని భరించి అందిస్తుందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తహశీల్దార్‌లకు దిశా నిర్దేశం చేశామన్నారు. గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం చేస్తామని చెప్పారు.



వివరాలు వెల్లడిస్తున్న అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

అపోహలు వద్దు.. ఆరోగ్యకరమైన బియ్యం

చూడడానికి సాధారణ బియ్యం లాగానే కనిపిస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ ఆరోగ్యకరమైనదని అన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ బియ్యం కడిగినప్పుడు నీటిలో తేలడం వల్ల దీనిని తాలు, ప్లాస్టిక్ బియ్యంగా భావించి నేలపాలు చేస్తున్నారని అన్నారు. పేద ప్రజల్లో పోషకాహారం లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వమే ప్రతీ 100కేజీల సాధారణ బియ్యంలో ప్రత్యేకంగా కొన్ని పోషకాలతో తయారు చేసిన కేజీ బియ్యాన్ని కలుపుతుందన్నారు.

ఫోర్టిఫైడ్ రైస్ అంటే..

సాధారణంగా పండించిన ధాన్యాన్ని బియ్యంగా మార్చే క్రమంలో ఎక్కువగా పాలిష్ చేయడంతో నూక, తౌడు రూపంలో పోషకాలు వెళ్లిపోతాయి. ఇలాంటి ఆహారం తీసుకోవడం వల్ల ఎలాంటి పోషకాలు శరీరానికి అందడం లేదు. ఈ నేపథ్యంలో గర్భిణుల్లో రక్తహీనత, చిన్నారుల్లో ఎదుగుదల లేకపోవడం, వయస్సుకు తగ్గ బరువు లేక పోవడం లాంటి సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి సమస్యలకు చెక్‌పెట్టడంలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ-12 కీలకమైన పోషకాలు. సాధారణ బియ్యం పిండికి ఈ మూడింటితో చేసిన మిశ్రమాన్ని కలిపి మళ్లీ వాటిని బియ్యం గింజల మాదిరిగా తయారు చేస్తారు. వీటిని ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ అంటారు. ఈ విధంగా తయారు చేసిన బియ్యం గింజలను సాధారణ బియ్యంలో కలిపేస్తారు. ప్రతి క్వింటాల్ సాధారణ బియ్యంలో ఒక కిలో ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్‌ను కలుపుతారు. ఇవి సాధారణ బియ్యంలో కలిసిపోతాయి. ఈ విధంగా ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ కలిపిన బియ్యాన్నే బలవర్ధక బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్) అంటారు. సాధారణ బియ్యం మాదిరిగానే ఫోర్టిఫైడ్ కెర్నల్స్ కూడా ఉడుకుతాయి. సాధారణ బియ్యానికి ఉన్న రంగు, రుచి, వాసనే ఉంటుంది. త్వరగా పాడైపోయే అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు.

ఉపయోగాలు..

సాధారణ బియ్యంలో ఐరన్ విటమిన్ డి, బి12తో పాటు మరిన్ని పోషకాలు కలపటంతో సూక్ష్మ పోషకాలతో కూడిన బియ్యంగా మారుతాయి. గోధుమలు, మినుములు, పెసర, అపరాలు, రాగులు, సజ్జలు వంటి తృణ ధాన్యాలను పొడిగా మారుస్తారు. వీటిని కెనరల్స్ అంటారు. ఈ కెనరల్స్ పౌడర్‌ను ముద్దల రూపంలోకి మార్చి క్వింటా సాధారణ బియ్యానికి కిలో కెనరల్స్ కలుపుతారు. సాధారణ బియ్యంలో కార్బొహైడ్రేట్స్ మాత్రమే ఉంటాయి. తోడుగా కెనరల్స్ కలపటంతో పిండి పదార్థాలు, పోషకాలు జమవుతాయి. పోషకాలు కలిపిన బియ్యం వండితే బలవర్ధక ఆహారం తయారవుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100కు కాల్ చేయండి

సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్



నవతెలంగాణ - సిరిసిల్ల : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక సాంకేతిక కాలంలో అందుబాటులోకి వస్తున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల వల్ల సైబర్ నేరాల శాతం పెరుగుతొందన్నారు. ప్రజలు సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి వుండాలన్నారు. 'ఆశ', 'భయం' అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు నేరాలు చేస్తున్నారని. వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదని సూచించారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందేలా చేయవచ్చన్నారు.

గ్రామ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బానోతు రాజు, ఉపాధ్యక్షుడిగా గొల్లపల్లి కృష్ణ, కోశాధికారిగా ఎస్‌కే.ఉస్మాన్, ప్రధాన కార్యదర్శిగా బొల్లరపు కృష్ణ, సలహాదారుగా గాజుల పురుషోత్తం, గౌరవ సలహాదారుగా ఐలవేని తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వికాస్ కళాశాల ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్, ట్రెడిషనల్ డే



విద్యార్థులు తయారు చేసిన వంటలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ - సిరిసిల్ల : సిరిసిల్ల పట్టణంలోని వికాస్ డిగ్రీ పీజీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్, ట్రెడిషనల్ డేను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల రుచులతో ఆహార పదార్థాలను తయారుచేసి అబ్బురపరిచారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ మాట్లాడుతూ విద్యార్థులందరూ మన సాంప్రదాయాలు మరవకుండా కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారని కొనియాడారు. కళాశాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దిడ్డి మాధవి రాజు, దార్నం అరుణ లక్ష్మీనారాయణ, గడ్డం లతా భాస్కర్, బీఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు బత్తుల వనజారమేష్, కళాశాల నిర్వాహకులు శ్రీనివాస్, గుగ్గిళ్ళ జగన్‌గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బూత్ కమిటీలు పటిష్టం చేయాలి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి అసెంబ్లీ బూత్ సశక్తి కరణ్ అభియాన్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, పార్లమెంట్ ప్రబారి విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్, పార్లమెంటు విస్తారక్ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పోలింగ్ బూత్ కమిటీల వారిగా పటిష్టం చేయాలని చెప్పారు.

లబ్ధిదారుడి ఖాతాలోకే నగదు బదిలీ చేయాలి

గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి తిరుపతియాదవ్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు, దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నట్టుగానే గొర్రెల అభివృద్ధి పథకంలో లబ్ధిదారుల ఖాతాలోనే నేరుగా నగదు బదిలీ చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్, నాయకులు దాడి చంద్రమొగిలి, మ్యాదరవేని లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ - మంథని : మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన ఉదరి ప్రమీల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2.50లక్షలను పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మంజూరు చేయించారు. ఆ ఎల్‌ఓసీని జెడ్పీ చైర్మన్ వ్యక్తిగత సహాయకుడు నిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి ప్రమీల కుటుంబ సభ్యులకు అందజేశారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ పేపర్ ఏజెన్సీ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని కోర్ట్ ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో న్యూస్ పేపర్ ఏజెన్సీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లే రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షుడు పిస్క సాయికుమార్, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు, కోశాధికారి బొద్దుల బాలకృష్ణ, గౌరవ సలహాదారు బైరి దేవదాస్, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

ఢిల్లీ ఓటమి నం.5

- ఢిల్లీ క్యాపిటల్స్‌కి వరుసగా ఐదో ఓటమి
- విరాట్ కోహ్లి అర్థ శతక విన్యాసం

మూడు వికెట్లతో మెరిసిన విజయ్

ఐదుకు ఐదు. ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా ఐదో మ్యాచ్‌లో పరాజయం పాలైంది. లక్ష్యం పెద్దదైనా, చిన్నదైనా.. ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు చేతులెత్తేయటంతో ఆ జట్టు ఐపీఎల్16లో ఐదు మ్యాచులు ఆడినా గెలుపు రుచి చూడలేదు. 175 పరుగుల ఛేదనలో 151 పరుగులకే పరిమితమైంది. పేసర్లు సిరాజ్ (2/23). పార్నెల్ (1/28), విజయ్‌కుమార్ వైశాక్ (3/20) రాణించటంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. విరాట్ కోహ్లి (50) అర్థ సెంచరీతో తొలుత రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ మంచి స్కోరు సాధించింది. సీజన్లో బెంగళూర్‌కు ఇది నాలుగు మ్యాచుల్లో రెండో విజయం.







నవతెలంగాణ-బెంగళూర్ :

ఢిల్లీ క్యాపిటల్స్ పరాజయాల పరంపర కొనసాగుతుంది. చిన్నస్వామిలో ఊరించే లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ చేతులెత్తేసింది. మహ్మద్ సిరాజ్ (2/23), వేనీ పార్నెల్ (1/28) పవర్‌ప్లేలో క్యాపిటల్స్ టాప్ ఆర్డర్‌ను కకావికలం చేయగా.. విజయ్ కుమార్ వైశాక్ (3/20) మిడిల్ ఓవర్లలో క్యాపిటల్స్ ఆశలను ఆవిరి చేశాడు. సీజన్లో తొలిసారి బెంగళూర్ పేసర్లు కండ్లుచెదిరే ప్రదర్శనతో ఆకట్టుకోగా డుప్లెసిస్‌సేన 23 పరుగుల తేడాతో గెలుపొందింది. ఛేదనలో మనీశ్ పాండే (50, 38 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), అక్షర్ పటేల్ (21, 14 బంతుల్లో 3 ఫోర్లు) పోరాటం సరిపోలేదు. 20 ఓవర్లలో 9 వికెట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ 151 పరుగులే చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ నిర్ణీత ఓవర్లలో 174 పరుగులు సాధించింది. ఓపెనర్ విరాట్ కోహ్లి (50, 34 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) మరో అర్థ శతక ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. డుప్లెసిస్ (22), మహిపాల్ (26), మాక్స్‌వెల్ (24) రాణించారు. అర్థ శతక విన్యాసానికి తోడు మూడు క్యాచులతో విజయంలో కీలక పాత్ర పోషించిన విరాట్ కోహ్లి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇది ఐదో ఓటమి కాగా, బెంగళూర్‌కు ఇది రెండో విజయం.

సిరాజ్, విజయ్ విజృంభణ :

వరుసగా నాలుగు పరాజయాలు చవిచూసిన ఢిల్లీ క్యాపిటల్స్.. చిన్నస్వామిలో గెలుపు ఖాతా తెరిచేందుకు మంచి అవకాశాలు కనిపించాయి. బెంగళూర్ ఓ మోస్తరు స్కోరు చేయటం, ఆ జట్టు బౌలర్లు ఫామ్‌లో లేకపోవటం క్యాపిటల్స్‌కు కలిసోస్తుందనే అంచనాలు ఉన్నాయి. కానీ ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు దారుణంగా ఆడారు. పవర్‌ప్లే ముగియకముందే క్యాపిటల్స్ కథ ముగిసింది. తొలి ఓవర్లో పృథ్వీ షా (0) రనౌట్ కాగా.. వరుస ఓవర్లలో మిచెల్ మార్ష్ (0), యశ్ ధుల్ (1)లను పార్నెల్, సిరాజ్‌లు వెనక్కి పంపించారు. ఓ ఎండ్‌లో క్రీజులో కుదురుకున్న కెప్టెన్ డెవిడ్ వార్నర్ (19)ను అరంగేట్ర పేసర్ విజయ్ కుమార్ వైశాక్ సాగనంపాడు. అభిషేక్ పోరెల్ (5) కథ హర్షల్ పటేల్ ముగించగా.. 53 పరుగులకే క్యాపిటల్స్ 5 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో మనీశ్ పాండే (50), అక్షర్ పటేల్ (21) క్యాపిటల్స్‌ను రేసులో నిలిపే ప్రయత్నం చేశారు. కానీ బెంగళూర్ బౌలర్లు ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. 100లోపే కుప్పకూలే ప్రమాదం నుంచి తప్పించుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ 151 పరుగులు చేయటం సైతం గొప్పే అనిపించింది. చివర్లో ఆమన్ హకీం ఖాన్ (18), ఎన్రిచ్ నోకియా (23 నాటౌట్) ఓటమి అంతరాన్ని బాగా కుదించారు. చివరి వికెట్‌కు కుల్దీప్ (7 నాటౌట్), నోకియా అజేయంగా 23 పరుగులు జోడించారు.

మెరిసిన విరాట్ :

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. పవర్‌ప్లేలో ఓపెనర్లు నెమ్మదిగానే ఆడారు. కెప్టెన్ డుప్లెసిస్ (22) వికెట్ కోల్పోయిన బెంగళూర్ ఆరు ఓవర్ల అనంతరం 47/1తో నిలిచింది. మిడిల్ ఆర్డర్‌లో మహిపాల్ (26), మాక్స్‌వెల్ (24) రాణించారు. ఈ ఇద్దరూ క్రీజులో నిలిచినా వికెట్ కాపాడుకోలేదు. ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో చెలరేగిన విరాట్ కోహ్లి 33 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. అర్థ శతకం అనంతరం కోహ్లి వికెట్ కోల్పోయాడు. షాబాజ్ అహ్మద్ (20 నాటౌట్, 12 బంతుల్లో 3 ఫోర్లు), అనుజ్ రావత్ (15 నాటౌట్, 22 బంతుల్లో 1 ఫోర్) భిన్నమైన ఇన్నింగ్స్‌లతో బెంగళూర్‌కు ఆశించిన ముగింపు ఇవ్వలేదు. డెత్ ఓవర్లలో బెంగళూర్ వరుసగా 2, 5, 7, 8, 12, 8 పరుగులే చేయటం ఆ జట్టును బాగా దెబ్బతీసింది.

రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ : విరాట్ కోహ్లి (సి) ధుల్ (బి) లలిత్ 50, డుప్లెసిస్ (సి) ఆమన్ (బి) మార్ష్ 22, మహిపాల్ (సి) అభిషేక్ (బి) మార్ష్ 26, మాక్స్‌వెల్ (సి) వార్నర్ (బి) కుల్దీప్ 24, హర్షల్ (సి) అభిషేక్ (బి) అక్షర్ 6, షాబాజ్ అహ్మద్ నాటౌట్ 20, దినేశ్ కార్తీక్ (సి) లలిత్ (బి) కుల్దీప్ 0, అనుజ్ నాటౌట్ 15, ఎక్స్‌ట్రాలు : 11, మొత్తం : (20 ఓవర్లలో 6 వికెట్లకు) 174.

బౌలింగ్ : నోకియా 4-0-31-0, అక్షర్ పటేల్ 3-0-25-1, ముస్తాఫిజుర్ 3-0-41-0, మిచెల్ మార్ష్ 2-0-18-2, లలిత్ యాదవ్ 4-0-29-1, కుల్దీప్ యాదవ్ 4-1-23-2.

ఢిల్లీ క్యాపిటల్స్ : డెవిడ్ వార్నర్ (సి) కోహ్లి (బి) విజయ్ 19, పృథ్వీ షా (రనౌట్) 0, మిచెల్ మార్ష్ (సి) కోహ్లి (బి) పార్నెల్ 0, యశ్ ధుల్ (ఎల్బీ) సిరాజ్ 1, మనీశ్ పాండే (ఎల్బీ) డిసిల్వ 50, అభిషేక్ పోరెల్ (సి) పార్నెల్ (బి) హర్షల్ 5, అక్షర్ (సి) సిరాజ్ (బి) విజయ్ 21, ఆమన్ (సి) కోహ్లి (బి) సిరాజ్ 18, లలిత్ (సి) మాక్స్‌వెల్ (బి) విజయ్ 4, నోకియా నాటౌట్ 23, కుల్దీప్ నాటౌట్ 7, ఎక్స్‌ట్రాలు : 3, **మొత్తం : (20 ఓవర్లలో 9 వికెట్లకు) 151.**

వికెట్ల పతనం : 1-1, 2-1, 3-2, 4-30, 5-53, 6-80, 7-98, 8-110, 9-128. **బౌలింగ్ :** సిరాజ్ 4-0-23-2, పార్నెల్ 4-0-28-1, విజయ్ 4-0-20-3, షాబాజ్ 1-0-11-0, హసరంగ 3-0-37-1, హర్షల్ 4-0-32-1.

ఎన్‌సీఏలో జశ్‌ప్రీత్ బుమ్రా

- వెన్నునొప్పికి శస్త్రచికిత్స విజయవంతం



ముంబయి : భారత పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా వెన్ను నొప్పి శస్త్రచికత్స విజయవంతమైంది. గాయంతో 2022 సెప్టెంబర్ నుంచి ఆటకు దూరమైన బుమ్రా ఆసియా కప్, టీ20 ప్రపంచకప్‌లో ఆడలేదు. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌కు ముంగిట వైట్‌బాల్ ఫార్మాట్‌లో పునరాగమం చేసినా.. గాయం తిరగబెట్టడంతో మళ్లీ ఆటకు దూరమయ్యాడు. ఇటీవల న్యూజిలాండ్‌లో వెన్నునొప్పి సర్జరీల నిపుణుడు జశ్‌ప్రీత్ బుమ్రాకు శస్త్రచికిత్స చేశారు. విజయవంతంగా సర్జరీ ముగించుకున్న బుమ్రా బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీకి చేరుకున్నాడు. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి జై షా ఓ ప్రకటనలో తెలిపాడు. ' వెన్నుగాయానికి బుమ్రా న్యూజిలాండ్‌లో శస్త్రచికత్స చేసుకున్నాడు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా శస్త్రచికిత్స విజయంతమైంది. ఆరు వారాల అనంతరం రిహాబిలిటేషన్ మొదలుపెట్టాలని వైద్యులు సూచించారు. శుక్రవారం నుంచి బెంగళూర్‌లోని ఎన్‌సీఏలో బుమ్రా రిహాబిలిటేషన్ ప్రక్రియ మొదలైందని' జై షా అన్నారు. ఇక మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ వచ్చే వారంలో శస్త్రచికిత్సకు వెళ్లనున్నాడు. శస్త్రచికిత్స అనంతరం రెండు వారాల పాటు అక్కడి వైద్య బృందం పర్యవేక్షణలోనే కొనసాగుతున్న శ్రేయస్ అయ్యర్.. అనంతరం బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీకి చేరుకోనున్నాడు. ఈ మేరకు బీసీసీఐ ప్రకటనలో వెల్లడించింది.

సౌదీ లీగ్‌కు బీసీసీఐ నో!

- భారత ఆటగాళ్లకు అనుమతిపై బోర్డు స్పష్టత

న్యూఢిల్లీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రపంచ క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన కమర్షియల్ గ్లోబల్ టీ20 లీగ్. ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి) ఈ లీగ్‌ను నిర్వహిస్తుంది. ఆసియా దేశాల్లో క్రికెట్‌కు ఉన్న ఆదరణను సొమ్ముచేసుకుని, ఆసియా దేశాల్లో.. ముఖ్యంగా భారతీయులకు పర్యాటక గమ్యస్థానంగా నిలిచేందుకు సౌదీ అరేబియా ఓ టీ20 లీగ్ రూపకల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా, సౌదీ అరేబియా టీ20 లీగ్‌లో భారత క్రికెటర్లకు అనుమతి ఇవ్వాలనే ప్రతిపాదనను సౌదీ ప్రభుత్వ వర్గాలు బీసీసీఐ ముందుంచాయి. భారత క్రికెటర్లు ఆడుతున్న ఏకైక లీగ్ ఐపీఎల్ మాత్రమే. సౌదీ అరేబియా లీగ్‌లో సైతం భారత క్రికెటర్లు భాగమైతే.. ఐపీఎల్ ప్రాముఖ్యత తగ్గుతుందని బీసీసీఐ భావన. దీంతో సౌదీ అరేబియా లీగ్ సహా ఏ లీగ్‌లోనూ భారత క్రికెటర్ల భాగస్వామ్యానికి అనుమతి ఇవ్వబోమని బీసీసీఐ ఉన్నతాధికారులు సౌదీ ప్రభుత్వ ప్రతినిధులతో స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఐపీఎల్ ఫ్రాంచైజీలను ఆహ్వానించి వారితోనే జట్లను కొనుగోలు చేయించేందుకు సౌదీ అరేబియా రోడ్‌మ్యాప్ వేసింది. కనీసం ఓ జట్టుకు ఒక్క భారత ఆటగాడు ఆడేలా అనుమతి ఇవ్వాలని సైతం సౌదీ అరేబియా అధికారులు ప్రతిపాదించినా.. భారత క్రికెట్ పెద్దల నుంచి 'నో' సమాధానం వచ్చినట్టు సమాచారం.

ఐపీఎల్‌లో నేడు
ముంబయి X కోల్‌కత
వేదిక : వాంఖడె, సమయం : మ: 3.30
గుజరాత్ X రాజస్థాన్
వేదిక : అహ్మదాబాద్, సమయం : రా: 7.30
స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రసారం

శాట్స్ చైర్మెన్‌కు సీఎం జన్మదిన శుభాకాంక్షలు



హైదరాబాద్ : తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డా. ఈడిగ ఆంజనేయ గౌడ్‌కు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆంజనేయగౌడ్ పుట్టినరోజు కావటంతో ఆయనను ప్రగతిభవన్‌కు పిలిపించుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు, క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ శాట్స్ చైర్మెన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీ స్టేడియంలోని శాట్స్ కార్యాలయం ఆవరణలో జరిగిన జన్మదిన వేడుకల్లో శాట్స్ సిబ్బంది, కోచ్‌లు, క్రీడా సంఘాల ఆఫీస్‌బేరర్లు, ఉస్మానియా యూనివర్శిటి విద్యార్థి నాయకులు, క్రీడాకారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

రీజెన్సీ కాలేజ్‌లో క్రికెటర్ త్రిష సందడి



హైదరాబాద్ : రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవ వేడుకల్లో భారత వర్ధమాన మహిళా క్రికెటర్, భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిష సందడి చేశారు. బంజారాహిల్స్‌లో శనివారం జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొంగడి త్రిష రీజెన్సీ కళాశాల విద్యార్థులతో ముచ్చటించింది. ఐసీసీ అండర్-19 మహిళల ప్రపంచకప్ భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన త్రిషను కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ రెడ్డి, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. 'క్రికెట్ మ్యాచులను విజయవంతం చేసేందుకు ఆఫ్ గ్రౌండ్‌లో ఎంతో మంది కష్టపడతారు. ఇక్కడ ఆ కష్టాన్ని ప్రత్యక్షంగా చూశానని' త్రిష తెలిపింది. వార్షికోత్సవంలో భాగంగా హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు తయారు చేసిన క్రికెట్ స్టేడియం, పిచ్, బ్యాట్, బాల్ థీమ్ ఆహార పదార్థాలను త్రిష రుచి చూసింది.

నవచిత్రం

ఆ సినిమాల స్థాయిలోనే విజయం

గోపీచంద్ హీరోగా శ్రీవాస్ దర్శకత్వం వహించిన చిత్రం 'రామబాణం'. యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలోని సెకండ్ సింగిల్ 'దరువెయ్యరా'ను కర్నూల్‌లో జరిగిన ఈవెంట్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. మిక్కీ జె మేయర్ అద్భుతమైన ఆల్బమ్‌ని స్కోర్ చేశారు.

ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ,'నిర్మాత విశ్వ ప్రసాద్‌తో ఇదే నా మొదటి సినిమా. ఈ పాటని లాంచ్ చేసిన టీజీ వెంకటేష్‌కి కృతజ్ఞతలు. 'యజ్ఞం' సమయంలో ఆయన్ని కలుసుకున్నాను. మళ్ళీ ఇప్పుడు ఆయన సాంగ్ లాంచ్ చేసి మమ్మల్ని బ్లెస్ చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. మిక్కీ జే మేయర్ చాలా మంచి ఆల్బమ్ ఇచ్చారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. మిగతా సాంగ్స్ కూడా ఎక్స్‌ట్రార్డినరిగా ఉంటాయి. హయాతి చాలా బాగా చేసింది. తను పెద్ద హీరోయిన్ అవుతుంది. శ్రీవాస్‌తో 'లక్ష్యం, లౌక్యం' లాంటి విజయవంతమైన చిత్రాలు చేశాను. ఈ సినిమా కూడా ఆ స్థాయిలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సినిమాని చాలా బాగా తీశారు' అని తెలిపారు.



గోపీచంద్, డింపుల్ హయతి, శ్రీవాస్, టి.జి.విశ్వప్రసాద్

'ఇందులోని 'ఐఫోన్..' సాంగ్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. రెండో పాటని కర్నూల్ వేదికగా విడుదల చేయడం ఆనందంగా ఉంది. గోపిచంద్, నేను కలిసి సినిమా చేస్తున్నపుడు అభిమానులు, ప్రేక్షకుల నుంచి పాజిటివ్ వైబ్స్ వస్తుంటాయి. అలాంటి పాజిటివ్ వైబ్స్‌తో ఈ సినిమా చేశాం. అభిమానుల అంచనాలను అందుకునే కంటెంట్ మా దగ్గర ఉంది. డింపుల్ చాలా క్రేజీగా చేసింది. నిర్మాత విశ్వ ప్రసాద్‌ది చాలా పెద్ద విజన్. ఇండియాలోనే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బెస్ట్ ప్రొడక్షన్ అవుతుంది. మే 5న అందరూ ఈ సినిమా చూడాలి' అని దర్శకుడు శ్రీవాస్ చెప్పారు. నాయిక డింపుల్ హయాతి మాట్లాడుతూ, "దరువేయ్ రా' రామబాణం ఆల్బంలో నా ఫేవరేట్ సాంగ్. ఇందులో వింటేజ్ గోపీచంద్ గుర్తుకు వస్తున్నారు. మా దర్శకుడు చాలా కేర్ తీసుకుని చేశారు. టీజీ విశ్వప్రసాద్ ప్రొడక్షన్‌లో పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

'ఈ పాటని కర్నూల్‌లో లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి ఏదో ఒక ఈవెంట్ కర్నూల్‌లో చేయడానికి ప్లాన్ చేస్తుంటాం. గోపీచంద్, శ్రీవాస్ కాంబినేషన్‌లో వచ్చిన గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమా కూడా విజయం ఖాయం. అందరూ థియేటర్‌కి వచ్చి మా 'రామబాణం' చిత్రాన్ని ఆదరించండి' అని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలిపారు. సమ్మర్ కానుకగా మే 5న 'రామబాణం' ప్రేక్షకుల ముందుకు రానుంది.

టాప్ 3

టాప్ హీరోయిన్ స్టేటస్‌ను ఎంజాయ్ చేస్తున్న రష్మిక మందన తాజాగా మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుగ్గా ఉండే రష్మిక ఐఎండీఏ ర్యాంకుల్లో చాలా మంది పాపులర్ సెలబ్రిటీలను వెనక్కి నెట్టి టాప్ 3 లో నిలిచి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. సినిమాలను విశ్లేషించి ర్యాంకులు ఇచ్చే ఐఎండీబీలో ఈ వారం కొత్తగా చేరిన సెలబ్రిటీల జాబితాని విడుదల చేసింది. ఈ వారంలో వరల్డ్‌వైడ్‌గా అత్యధికంగా మాట్లాడుకునేలా చేసిన సెలబ్రిటీల్లో రష్మిక మూడవ స్థానంలో నిలవగా, అల్లు అర్జున్ 17వ స్థానంతో సరిపెట్టుకోవడం గమనార్హం. మృణాల్ ఠాకూర్ (31), తమన్నా (33), కరీనా కపూర్ (34), నాని (49), కీర్తిసురేష్ (50) స్థానాల్లో ఉన్నారు. తమిళ దర్శకుడు వెట్రిమారన్ 11వ స్థానంలో ఉండటం అందర్నీ సర్‌ప్రైజ్ చేసింది. రష్మిక ప్రస్తుతం 'పుష్ప2', నితిన్‌తో ఓ సినిమా, హిందీలో 'యానిమల్', తెలుగు, తమిళంలో 'రెయిన్‌బో' సినిమాలు చేస్తూ బిజీగా ఉంది.



రష్మిక మందన

అంచనాలు అందుకునే ఏజెంట్

అఖిల్ అక్కినేని, సురేందర్ రెడ్డి క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ఏజెంట్'. ఈనెల 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. ఇందులో భాగంగా ఈనెల 18న ట్రైలర్‌ను కాకినాడలో జరిగే భారీ ఈవెంట్‌లో రిలీజ్ చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో అఖిల్ మాట్లాడుతూ, "ఏజెంట్' మోస్ట్ మెమరబుల్ జర్నీ. మెంటల్‌గా, ఫిజికల్‌గా నా జీవితాన్ని మార్చిన చిత్రమిది. ఇందులో నేను కొత్తగా కనిపిస్తున్నానంటే కారణం సురేందర్ రెడ్డి. మమ్ముట్టి నా స్ఫూర్తి. ఆయనతో స్క్రీన్ పంచుకోవడం గౌరవంగా భావిస్తున్నాను. నా క్యారెక్టర్ వైల్డ్‌గా ఉంటుంది. 'ఏజెంట్' హై ఆక్టేన్ రోలర్ కోస్టర్ రైడ్.. థియేటర్‌లో హై మాములుగా ఉండదు. ఈ క్రేజీ నెస్‌కి ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు. ఇలాంటి సినిమాని అనిల్ లాంటి నిర్మాతలే చేయగలుతారు. 'ఏజెంట్'తో ప్రేక్షకులకు బ్లాక్ బస్టర్ మూవీ ఇస్తున్నామని ఆయన మొదటి రోజు నుంచి చెప్పారు' అని తెలిపారు. 'అనిల్ సుంకర లేకపోతే ఈ సినిమా జరిగేది కాదు. ఇందులో మరో హైలెట్ మమ్ముటి. డినో కూడా చాలా కొత్తగా ఉంటారు. సాక్షి చాలా చక్కగా చేసింది. తనకి మంచి ఫ్యూచర్ ఉంది. ఈ సినిమా లుక్ ఇంత బాగా వచ్చిందంటే అది రసూల్ వల్లే జరిగింది. ఈనెల 28 న సినిమా వస్తోంది. 'ఏజెంట్' ప్రేక్షకులు, అభిమానుల అంచనాలకు తగ్గట్టు ఉంటుంది. అఖిల్ ఇప్పటివరకూ చేసింది ఒక ఎత్తు 'ఏజెంట్' మరో ఎత్తు. అఖిల్ అన్ని చేయగలుగుతాడు. నేను ఒక యాభై శాతం మాత్రమే తీసుకోగాలిగాను' అని దర్శకుడు సురేందర్ రెడ్డి చెప్పారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ,'ఇది చాలా ఇష్టపడి చేసిన ప్రాజెక్ట్. మీ అంచనాలని ఏజెంట్ అందుకుంటాడు. స్పై చిత్రాలు వరల్డ్ వైడ్ ఉండే చిత్రాలు. ఏజెంట్ అందరికీ

సాక్షి వైద్య, అఖిల్, సురేందర్‌రెడ్డి



మోహన్‌లాల్ విశ్వరూపం

మోహన్ లాల్ కొత్త చిత్రం 'మలైకొట్టై వలిబన్' (మాలైకొట్టైకి చెందిన యువకుడు). లీజో జోస్ పెల్లిసరీ దర్శకుడు. విషు పర్వదినాన చిత్ర బృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. యాక్షన్ సీక్వెన్స్‌లో ఉన్న మోహన్ లాల్ ఇంటెన్స్ లుక్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది. అంతేకాదు ఆయన విశ్వరూపాన్ని ఇందులో చూడబోతున్నామని చెప్పకనే చెప్పింది. జాన్ మేరీ క్రియేటివ్, సెంచరీ ఫిల్మ్స్, మాక్స్ ల్యాబ్ బ్యానర్ల పై షిబు బేబీ జాన్, కొచుమెన్, అనూప్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. జనవరి 18న రాజస్థాన్‌లోని జై సల్మేర్‌లో ప్రారంభమైన షూటింగ్ ప్రస్తుతం కూడా అక్కడే కొనసాగుతోంది. మలయాళంతో పాటు ఇతర ప్రముఖ భాషలన్నిటిలో విడుదల కానున్న ఈచిత్రానికి రచయిత : పి ఎస్ రఫీక్, సంగీతం : ప్రశాంత్ పిళ్ళై.



మోహన్‌లాల్

పిల్లలపై చదువు ఒత్తిడి పెరిగితే..?



శ్రియా

'మ్యూజిక్ స్కూల్' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫుట్ ట్యాపింగ్ ఫస్ట్ సాంగ్ 'చదువే చదువంటారు'కి చాలా మంచి స్పందన వచ్చింది. ఆ జోష్‌తోనే జబర్దస్త్ మెలోడీ, రొమాంటిక్ సాంగ్ 'ఏవో సరాగాలు'ను మేకర్స్ విడుదల చేయగా, దీనికి మంచి స్పందన లభించింది. ఇళయరాజా స్వరపరిచిన 'ఏవో సరాగాలు..' పాటకు రెహమాన్ సాహిత్యాన్ని అందించగా, శ్రేయా ఘోషల్, జావేద్ అలీ ఆలపించారు. ఆడమ్ ముర్రే కొరియోగ్రఫీ చేశారు.

ఐఏయస్ ఆఫీసర్‌గా పనిచేసి, ఫిల్మ్ మేకర్‌గా మారిన పాపారావు బియ్యాల మాట్లాడుతూ, 'సున్నితమైన కథాంశంతో మ్యూజిక్ స్కూల్ తెరకెక్కిస్తున్నాం. మన విద్యావిధానంలో విద్యార్థుల మీద సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఒత్తిడి ఎక్కువగా ఉంటోంది. కానీ ఎలా ఉండాలనే విషయాన్ని చెబుతూ సినిమా చేశాం. ఇందులో మొత్తం పదకొండు పాటలున్నాయి. వాటిలో మూడు పాటలు మరింత హృద్యంగా, మన భారతీయ సంగీతాన్ని ప్రతిధ్వనించేలా ఉంటాయి' అని చెప్పారు. యామని ఫిల్మ్స్ సమర్పిస్తున్న సినిమా ఇది. హిందీ, తెలుగులో ఏకసమయంలో చిత్రీకరించారు. తమిళ్‌లో అనువాదం చేశారు. మే 12న హిందీలో పీవీఆర్ సంస్థ, తెలుగులో దిల్‌రాజు విడుదల చేస్తున్నారు.

ఊహలో తేలాల..

అభయ్ ప్రొడక్షన్స్‌లో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో రూపొందిన 'ఊహలో తేలాల' ఆల్బమ్ సాంగ్ ఆవిష్కరణ శుక్రవారం ప్రసాద్ ల్యాబ్‌లో జరిగింది. ధనుంజయ్ ఆధ్వర్యంలో రూపొందిన ఈ ఆల్బమ్ సాంగ్‌ను సంగీత దర్శకులు కోటి, ఆర్పీ పట్నాయక్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌కు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సిఈఓ రవణం స్వామి నాయుడు, రచయిత లక్ష్మీ భూపాల, సీనియర్ జర్నలిస్ట్ ప్రభు, సుబ్బారావు తదితరులు హాజరై, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



ధనుంజయ్, అర్పిత లోహి

ఈ సందర్భంగా అభయ్ ప్రొడక్షన్స్ అధినేత ధనుంజయ్ మాట్లాడుతూ.. 'ఊహలో తేలాల' ఆల్బమ్‌లోని పాటలు మనసుకు హత్తుకునేలా చిత్రీకరించాం. మా డైరెక్టర్ ఫణి గణేష్ అద్భుతంగా ఈ పాటని తెరకెక్కించారు. ప్రముఖ నేపథ్య గాయకులు కారుణ్య, చిన్మయి, యాసిన్ నజీర్ వంటి ప్లే బ్యాక్ సింగర్స్ ఆలపించిన ఆల్బమ్ ఇది. అలాగే ఇందులో నటించిన వారు కూడా ప్రాణం పెట్టేశారు. ఓ మంచి కాన్సెప్ట్‌తో దీన్ని మీ ముందుకు తీసుకొస్తున్నాం. ప్రేక్షకులందరూ తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉంది. మీరు ఇచ్చే ఉత్సాహం, ప్రోత్సాహంతో మరిన్ని ఆల్బమ్స్ చేసేందుకు రెడీగా ఉన్నాం' అని చెప్పారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.